టెక్స్‌మో మోటార్లు అండ్ పంపులు
ఒకసంవత్సరము గ్యారంటీతో ఫోన్ నం. 5347 గ్రామ్స్: TEXMOTOR
నకిలీలకు మోసపోకండి
టెక్స్‌మో ఇండస్ట్రీస్ కోయంబటూరు

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. H. No. 506 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 56. సంచిక 68

శారదా ఆభరణములు దరించండి
శారదా గాజులు కనిపించినవెంటనే కొనండి

విజయవాడ, ఆదివారం 8-6-1969 THE ANDHRA PATRIKA ఉదయం * 10 పుటలు : 15 పైసలు

ఆందోళనవిరమిస్తే ప్రత్యేకతెలంగాణా సహా అన్ని విషయాలపై చర్చ

హైదరాబాద్‌లో దౌర్జన్యకాండ. చేగుబజారులో ఒక రోడ్డుపైన ఆందోళనకారులు రాళ్లతో అడ్డుకట్టవేసిన దృశ్యం.

పజాసమితి నాయకులకు దేశీయాంగమంత్రి స్పష్టీకరణ

రాష్ట్రపతి పాలన వచ్చేవరకు ఉద్యమం విరమించేది లేదని చెన్నారెడ్డి ప్రకటన

వివిధవర్గాల నాయకులతో చర్చలు: అప్పుడు లోపాతగాతుల పరామర్శ: రేపుకూడా మంతనాలు కొనసాగింపు

హైదరాబాద్, జూన్ 7:

ప్రత్యేక తెలంగాణా రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం పరిశీలించవచ్చునని దేశీయాంగ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు అంగీకరించారు.

మేము చర్చించడానికి కలుసుకున్నప్పుడు ప్రత్యేక తెలంగాణా రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన సహా, ఈ సమస్యకు సంబంధించిన అన్ని అంశాలు పరిశీలనకు వస్తాయి. అని శ్రీ చవాన్, తెలంగాణా ప్రజాసమితి అధ్యక్షుడు డా. ఎం. చెన్నారెడ్డితో ఒక గంటసేపు చర్చలు జరిపిన అనంతరం అన్నారు.

తక్షణం రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టినట్లయితే ఇలాంటి చర్చలకు విలు కలుగుతుందని డా. చెన్నారెడ్డి హెచ్చరించారని కూడా శ్రీ చవాన్ అన్నారు. అయితే నాయకులతో ఇంకా చర్చలు కొనసాగవలసుందువల్ల ఆ ప్రస్తావనలో దిగడానికి ఆయన నిరాకరించారు.

శ్రీ చవాన్ డా. చెన్నారెడ్డితో ఒక గంట సేపు చర్చలు జరిపారు. వివిధ వర్గాల నాయకులతో నాలుగు గంటలకు పైగా శ్రీ చవాన్ నేడు వరసవరగా జరిపిన సమావేశాలలో ఇదే ముఖ్యమైనది.

ప్రత్యేక తెలంగాణారాష్ట్రాన్ని ఏర్పాటు చేయడం విషయం తమకు పూర్తిగా సంతృప్తి కలిగించదని ప్రజాసమితి నాయకులు తెల్పగా, ఈ సమస్యను కేంద్ర ప్రభుత్వం పరిశీలించినప్పుడు, అన్ని విషయాలు చర్చకు రాగలవని శ్రీ చవాన్ పేర్కొన్నారు.

ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ప్రసక్తే లేదని కేంద్ర ప్రభుత్వం ఇదివరలో స్పష్టం చేసిన దోరణికంటే ఇది మెరుగైనదని డా. చెన్నారెడ్డి శ్రీ చవాన్ వైఖరిపై వ్యాఖ్యానించారు.

తెలంగాణా సమస్య కేంద్రమంత్రివర్గ సమావేశంలో గాని, పార్లమెంటులో గాని, పార్లమెంటులోని వివిధ పార్టీల సమావేశంలో గాని చర్చకు వచ్చినప్పుడు ఇందుకు సంబంధించిన అన్ని విషయాలు పరిశీలనకు రాగలవని శ్రీ చవాన్ పేర్కొన్నట్లుగా తెలిసింది.

ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం విషయం ప్రజలకు పరిపూర్ణ సంతృప్తి కలిగించదని అంతకు మునుపు డా. చెన్నారెడ్డి చెప్పారు. హామీలు పరిస్థితులను పునరుద్ధరించాలని సమితి కోరుతున్నదని. అయితే రాష్ట్రపతి పాలన విధించినప్పుడే అది సాధ్యం కాగలదని ఆయన అన్నారు.

ప్రత్యేక రాష్ట్రం ప్రతిపాదనను ఏ విధంగా కేంద్రం పరిశీలించగలుగుతుందని అడుగగా, ఈ సమస్యను చర్చించడానికి జాతీయస్థాయిలో పూర్తి కొంతరిని కేంద్రప్రభుత్వం ఆహ్వానించవచ్చు అని డా. చెన్నారెడ్డి అభిప్రాయపడ్డారు.

రాష్ట్రపతిపాలన ఎప్పుడు రావాలని మీరు కోరుతున్నారు అని ప్రశ్నించగా డా. చెన్నారెడ్డి, తమ గడియారంవంకచూచి ఇప్పుడు 7 గంటలకు పది నిముషాలు తక్కువగా ఉంది. 7 గంటలకు రాష్ట్రపతి పాలన వస్తే నేను ఆనందిస్తాను అని ప్రత్యుత్తరమిచ్చారు. అయితే ఇందుకు భవుతివెపైన పరిమితులు ఉన్నవి గనుక, కొన్ని వారాలలో రాష్ట్రపతి పాలన రావాలని మేము కోరుతున్నాం. ఈ విషయంలో శ్రీ చవాన్ ఢిల్లీనుంచి ఆదేశాలు పొంది ఉంటే మేము ఆనందించే వారం అని కూడా ఆయన అన్నారు.

ఈ సందర్భంలో డా. చెన్నారెడ్డి బుధవారం రాత్రి ప్రధానమంత్రి హటాహటిన హైదరాబాదు వచ్చి వెళ్లిన సంఘటనను ప్రస్తావించి ఆమె ఏదో ఒక పథకంలో వచ్చిఉంటే బాగా ఉండేది. ఏమైనా ఈ సమస్య నాలుగైదు నెలలుగా ఆమె పరిశీలనలో ఉన్నది కదా అని అన్నారు.

ఇంతవరకు 10 వేల మందికి పైగా సత్యాగ్రహులు ఆందోళనలో పాల్గొన్నారనీ, వారు శాంతియుతంగా వ్యవహరించారనీ డా. చెన్నారెడ్డి అన్నారు.

దవుర్జన్య చర్యల మూలంగా ప్రజలకెదురైన జీవితానికి కట్టుబడి కలుగకుండా ఉండే నిమిత్తం ప్రజాసమితి ఆందోళనను నిరవిస్తుందా అని ప్రశ్నించగా, దవుర్జన్య కాండకు ముఖ్యమంత్రియే బాధ్యులని డా.

(మిగతా 2 వ పేజీలో)

కర్ఫ్యూ ఎత్తివేత

హైదరాబాద్, జూన్ 7: హైదరాబాద్, సికింద్రాబాద్‌లలో రాత్రిపూట అమలు జరుపుతున్న కర్ఫ్యూను తొలగించారు.

బుధవారం నుంచి రాత్రి 10 మొదలు ఉదయం 6 గంటల వరకు ఇంతవరకు రాత్రిపూట కర్ఫ్యూ అమలు జరిపారు. సోమవారంవరకు అది అమలు జరిగేది.

దేశీయాంగమంత్రి శ్రీ చవాన్ రాజధానిలో వుండటం, శనివారం ఎక్కడా ఎలాంటి సంఘటనలు జరుగకపోవడంతో రాత్రిపూట కర్ఫ్యూ సడలించాలన్నదిర్ణయానికిఅధికారులు వచ్చారు.

హైదరాబాద్, జూన్ 7: ఇక్కడ నవత్ నగర్ ప్రాంతంలో దుండగుల రాళ్ల ప్రయోగం వల్ల 8 బస్సులు దెబ్బతిన్నాయి.

రామానగర్ ప్రాంతంలో 14 గుడిసెలకు నిప్పు పెట్టారు. ఒక కంప అదీ కూడా తగులబడింది.

శాంతి స్థాపనకు ముందుగా కృషి

తెలంగాణా ప్రజా ప్రతినిధులతో సమాలోచనలలో శ్రీ చవాన్ విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 7: రాజధానిలోను, తెలంగాణాలోను ముందుగా వెంటనే దౌర్జన్య శక్తులను అరికట్టి ప్రశాంత పరిస్థితులు నెలకొనేట్లు చేయడానికి, సామాన్యప్రజలు నిర్భయంగా తమ నిత్యజీవితాన్ని గడుపుకొనడానికి బాధ్యత కలవారంతా తోడ్పడాలని దేశీయాంగమంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు తమను కలుసుకున్న వివిధ రాయబార వర్గాలకు హితోపదేశం చేసినట్లు అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తున్నది.

శ్రీ చవాన్ ఇక్కడికి రావడంతోనే ముందు కలుసుకున్న ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి రాష్ట్రంలో నున్నందున్న పరిస్థితిని, దవుర్జన్య శక్తులను అరికట్టడానికి తీసుకున్న చర్యలను, ప్రధానమంత్రి అష్టసూత్ర ప్రణాళికను అమలు చేయడానికి చేసిన ఏర్పాట్లను వివరించినట్లు తెలుస్తున్నది.

తరువాత మధ్యాహ్నం మూడు గంటలకు శ్రీ చవాన్‌ను కలుసుకున్న రాష్ట్రమంత్రులు తెలంగాణా రక్షణల ఉద్యమంతో ఆందోళన ఎత్తారంభంలో ప్రత్యేకతెలంగాణా రాష్ట్ర కోరికగా పరిణమించి విద్యార్థులనుంచి, ఉద్యోగులు, అసంతృప్తులైన, నిరాశపరులైన నాయకుల చేతుల్లోపడి చివరకు అరాచకానికి ఎలా దారి తీసిందో తెలిసినట్లు తెలుస్తున్నది.

మంత్రులు శ్రీ వి. బి. రాజు ప్రభృతులు తెలంగాణా రక్షణలు అమలు కావాలని, తెలంగాణా నిధులు ఆంధ్రకు మళ్లింపరాదని, ఆంధ్రప్రదేశ్ అఖండత వుండాలని కోరినట్లు తెలుస్తున్నది. శాంతి భద్రతలు

(మిగతా 3 వ పేజీలో)

పటంచెరులో అగ్నిప్రమాదం

హైదరాబాద్, జూన్ 7: నగరానికి 21 మైళ్ల దూరంలోగల పటంచెరులో సుమారు 40 గుడిసెలు నేడు అగ్నిప్రమాదంలో ఆహుతి అయినవి. ఇది ప్రమాద వశాత్తు జరిగినట్లు తెలుస్తున్నది. మంటలను ఆర్పటానికి అగ్నిమాపకదళంవారు హుటాహుటిగా వెళ్ళారు. ఇంకా వివరాలు అందలేదు.

రాజధానిలో మామూలుస్థితి

కార్యాలయాలు, హోటళ్ళు, వ్యాపారసంస్థల పని ప్రారంభం: పోలీసు గస్తీ కొనసాగింపు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 7:

20 గంటలపాటు అమలులో వున్న కర్ఫ్యూ నేటి ఉదయం ఆరు గంటలకు ముగియడంతో జంటనగరాలలో సాధారణ జీవితం మామూలు స్థితికి వచ్చింది. సూర్యోదయం అయిన తరువాతనే ఒక్కొక్కటిగా రోడ్లమీద జనసంచారం, వాహనాల రాకపోకలు గణనీయంగా ప్రారంభమైనాయి.

కర్ఫ్యూ మూలంగా పూర్తిగా మూసివేయబడిన హోటళ్ళు, టిఫిన్ సెంటర్లు, అన్ని కార్యాలయాలు, వాణిజ్య సంస్థలు నేడు తెరవబడినాయి. ఇన్నిరోజులుగా స్తంభించిపోయిన వ్యాపారం బక్కచిక్కి వుంటుకున్నది.

జంటనగరాలలో నేడు పరిస్థితి ప్రశాంతంగా ఉన్నది. ఎక్కడ చూసినా యథాప్రకారం కార్యకలాపాలు గోచరిస్తున్నాయి.

నేడు ఏ ప్రదేశాన ప్రదర్శనలు ఉండలేదని ప్రజానీకం ప్రకటించినప్పటికీ దేశీయాంగమంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు రాష్ట్ర రాజధాని నగరానికి వచ్చినందువల్ల జంటనగరాలలో పోలీసుబందోబస్తు విస్తృతంగా ఏర్పాటు చేశారు.

కర్ఫ్యూ సడలించిన తరువాత ఇక్కడ ఎలాంటి సంఘటనలు జరుగకపోవడంతో రాత్రిపూట కర్ఫ్యూ సడలించాలన్నదిర్ణయానికి అధికారులు వచ్చారు.

నేడు ఆయన సహచరులు ఆయన ఉన్నన్న జాతీయ విధానాల వలన చైనా పాటించిన సోషలిస్టు విజయాలకు దెబ్బతగిలిందని శ్రీ బ్రెజ్నేవ్ అన్నారు.

ప్రపంచ కమ్యూనిస్టు పార్టీల సమావేశంలో పాల్గొన వలసిందిగా తాము పంపిన ఆహ్వానాన్ని చైనా తూర్పుభావంతో తిరస్కరించిందని ఆయన నిరసిస్తూ పెకింగ్ ప్రభుత్వం యుద్ధానికే సన్నద్ధమవుతున్నదని, వారు కోరే ఉద్యమం ఎటువంటిదో తెలుస్తూనే ఉన్నదని శ్రీ బ్రెజ్నేవ్ వ్యాఖ్యానించారు.

టుర్కాకమణుకు తూర్పు తీరాన సమాధానం వస్తుందని చైనాకు రష్యా సలహాదారులు హెచ్చరించింది. అయినప్పటికీ సోవియట్ సరిహద్దులో చైనా కవ్వింపు చర్యలు మానలేదు. ఇటువంటి పరిస్థితి రష్యా యుద్ధానికి దారితీయవచ్చు.

చైనా దళాలు వెనక్కి వెళ్ళకపోతే సోవియట్ యూనియన్ సహనం కోల్పోయి

(మిగతా 2 వ పేజీలో)

అవసరమైతే అణ్వస్త్రాలతోనే చైనా తుజవాబు: రష్యా హెచ్చరిక

ప్రపంచ కమ్యూనిస్టు మహాసభలో పెకింగ్ ప్రభుత్వంపై బ్రెజ్నేవ్ తీవ్ర విమర్శ

మాస్కో, జూన్ 7: రుమేనియా చేసిన విజ్ఞప్తిని పెడచెవిని పెట్టి సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ప్రథమ కార్యదర్శి శ్రీ బ్రెజ్నేవ్ నేడు ప్రపంచ కమ్యూనిస్టు పార్టీ సమావేశంలో చైనాను అతినిశితంగా విమర్శించినట్లు అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తున్నది.

ఇటీవలి ప్రపంచ కమ్యూనిస్టు రంగంలో రెండు ప్రధాన సమస్యలు, చైనా, జెకోస్లోవేకియాలపై సమావేశంలో చర్చ జరిగిన అనంతరం శ్రీ బ్రెజ్నేవ్ నేటి ఉదయం సమావేశంలో చైనా నిశితంగా విమర్శించారు.

రెండున్నర గంటల సేపు శ్రీ బ్రెజ్నేవ్ 78 పుటల ప్రసంగాన్ని చదివారు. దానిలో 10 పుటలు పూర్తిగా ప్రస్తుత పెకింగ్ ప్రభుత్వాన్ని విమర్శించటంలో నిండివున్నాయి.

రెండు రోజుల క్రితం మాస్కో విమర్శ చేస్తు సేనలు అణ్వస్త్రాలతోనే సిద్ధమవుతున్నట్లు పెకింగ్ ఆరోపించింది. పెకింగ్ కొనసాగించిన సమాధానంగా చీనా అణ్వస్త్రాలతోనే సిద్ధమే అని శ్రీ బ్రెజ్నేవ్ స్పష్టం చేశారు.

రాజధానిలో కార్మికుల సమ్మె

హైదరాబాద్, జూన్ 7: హైదరాబాద్ మిక కార్మికుల కార్యనిరతి సంఘం ఆధ్వర్యంలో సికింద్రాబాద్ జంటనగరాలలోని పెక్కు పారిశ్రామిక సంస్థలు నాల్గవ రోజున కార్మికులు నేడు సమ్మె ప్రారంభించారు.

పెక్కు చోట్ల గనూర్లు, అధికారులు మొదలయినవారినికూడా పనిలోకి దిగకుండా కార్మికులు అడ్డుకున్నారు.

(యు.)

ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పాటును కోరుతూ నేటినుంచి నిరవధికంగా సమ్మె [illegible]



హైదరాబాద్‌లో గోషామహల్ స్టేడియం రోడ్డులో ఒక పాలు రేను తగలబెడుతూ నిప్పు అంటించారు.

మరణం



జనన 30-5-1912, అనకాపల్లి

శ్రీ కొణతాల అప్పలస్వామిగారు

పర్యవసంఘపదవీధ్యక్షులు, ప్రముఖులు, ప్రేమసమాజము, శ్రీ గౌరీ సేవాసంఘము కమిటీల అధ్యక్షులు, పురపాలక సంఘ మాజీ అధ్యక్షులు, పమ్ము, తదితర సంఘముల ప్రముఖ, దుగ్ధ సముద్ర మున ముంచి తే 3-6-69 దీన స్వర్గస్థులైరి. పెద్దకర్మ తే 18-6-69 దీన బుధవారం సుగ్రహణమున జరుగును. భగవంతుడు వారి ఆత్మకు శాంతి కలిగించి వుంచుటకు ప్రార్థించుచున్నాము. ఇట్లు

కొణతాల కిషోర్ కుమార్ (భార్య) దాడి పద్మావతమ్మ, బుచ్చి వెంకటరమణ లక్ష్మి, చేరి మంగమ్మ, తెల్లరమ్మ, కుమారులు, కొణతాల పద్మావతమ్మ (తల్లి) దాడి పద్మావతమ్మ (సోదరి) కొణతాల రామలింగస్వామి M.C., యూ రామచారయుడు బి. బి. యూ అప్పారావు (సోదరులు).

న్యూఢిల్లీ, జూన్ 7: హిందీయేతర రాష్ట్రాల కార్యకర్తలు ముప్పైవ ఉపకార వేతనాల పథకం [illegible] కేంద్రప్రభుత్వం నిర్ణయించింది. కేంద్రం నిధులు చేసిన 1000 ఉపకార వేతనాలలో ఆంధ్రప్రదేశ్ విద్యార్థులకు 205 అభించాయి.





వైద్యము

నత్తియుందా ? డా. సారథ్‌కర్ "ఆంటీ స్టామర్ పౌడర్" వాడి నిక్కచ్చగా మాట్లాడండి అనదులలోఖమ్మద్వారా. Ramakant Bros 480, Shanwarpeth. Poona-2. ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాయవలెను.

జ్యోతిషము

"ఆగస్త్యవాణి జ్యోతిషము" 12 భాగములు, భాగము 1కి రు. 5/— ధనప్రాప్తి, జీవన వృద్ధి, కుటుంబము, రోగం, వ్యాజ్యం, వ్యాపారము మొదలగునవి స్పష్టముగా వాడినంటి చదువబడును. పండిట్ K. M. లింగం, 7, సుబ్బరాయపెట్టి తోటసందు. (పోలీస్‌స్టేషన్ ఎదురుగా) తండియార్ పేట, మద్రాసు—21.

ట్రాక్టర్ కావలెను

పెట్రోడిజిల్ సక్రమముగా పనిజరుగు 37 ఎహెచ్ 35 H.P. కాని 27 ఎహెచ్ 25 H.P. కాని ట్రాక్టరు 4 చక్రములు ట్రాలీగలది కావలయును. వివరములకు దిగువ అడ్రస్సుకు వ్రాయకోరుచున్నాము. వానుదేవ పామిల్స్, గుత్తి రోడ్డు, అనంతపురం.

హోమియోపతి

హోమియోపతి కోర్సు పోస్టుద్వారా చదివి, M.D.H. Diploma పొందండి ఉచిత ప్రస్పెక్టసులు వ్రాయండి. వివరములకు : Hind Homeopathic College. (A.P.T.), Sonepat (Haryana.)

EDUCATIONAL

Radio పనిచేయు కొరకు Wireless Operator. Telegraph, Tele—Phone Operator కోర్సులకు బాలబాలికలు కావలెను. కనీసము అర్హత 9వ క్లాసు. ట్రెయినింగు పొందినవారికి ఉద్యోగములకు గాను గవర్నమెంటు సర్టిఫికేట్లు ఇవ్వబడును. Royal Telegraph Institute, (Government Recognised 10 Sunkuvar Agraharam Street, Madras—2, ప్రాస్పెక్టసుకు 60 పైసలు M. O. చేయండి.

ఏజెంట్లు కావలెను

విరామకాలంలో పనిచేస్తూ, వెలకు రు. 180 మొదలు రు. 300 వరియు కమిషన్‌పొందు పద తిమిర మిక్కిలి ప్రఖ్యాతిగలమాతాస్ టైన్ కలములు మరియు బాల్ పాయింట్‌పెన్లకు ఏజంట్లు కావలెను. ఉచిత షరతులకు మరియు శాంపిల్ పెట్టుడు వ్రాయండి. Anglo American Stores (Regd.) P.B. 1129, (APT) Delhi-6.

WANTED

(1) రవాణాసులలో రేడియోలు, ట్రాన్సిస్టర్లు & టేపు రికార్డులు తయారుచేయుట, రిపేరు చేయుటల్లో పూర్తి శిక్షణ పొందుటకు S. S. L. C. వరకు చదివిన వారి నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. ట్రయినింగ్ అయినవారికి ఇండియన్ టెక్నికల్ ఎడ్యుకేషన్ సొసైటీవారిచే సర్టిఫికేట్లు ఇవ్వబడును. ఉత్సాహవంతులైనవారికి మా కంపెనీలో ఉద్యోగము గ్యారంటీగా ఇవ్వబడును. స్త్రీ అభ్యర్థులను రేడియో అసెంబ్లర్పుగా తీసుకొందుము. దరఖాస్తు ఫారములు కొరకు స్వంత అడ్రసువ్రాసిన పోస్టులు కవరుపంపవలెను.(2)మాకంపెనీలోపనిచేయుటకుఅనుభవజ్ఞులైన రేడియో మెకానిక్‌లు కావలెను. అనుభవమును బట్టి జీతము నిర్ణయించబడును. దరఖాస్తులు చేరవలసిన అఖరు తేది 15—6—69. బ్రిటిష్ రేడియో ఇండస్ట్రీస్ & ట్రయినింగ్ సెంటరు, దుర్గా అగ్రహారం, ఏలూరురోడ్డు, విజయవాడ—2.

రంగరాయ వైద్య కళాశాల

(ఆంధ్రా విశ్వవిద్యాలయమునకు అనుబంధమైనది)

కాకినాడ-3

1969—70 విద్యా సంవత్సరమునకు కాకినాడ, రంగరాయ వైద్య కళాశాలలో మొదటి ఏడాది ఎం. బి. బి. ఎస్. ఇంటెగ్రేటెడ్ కోర్సులో ప్రవేశనిమిత్తము దరఖాస్తులు కోరబడుచున్నవి. అభ్యర్థులు ఆంధ్రా యూనివర్సిటీయొక్క ప్రీయూనివర్సిటీ పరీక్షను ఫిజికల్ సైన్సులు, బయోలాజికల్ సైన్సులు అప్షనల్ సబ్జక్టులుగా ఉత్తీర్ణులై యుండవలెను. లేదా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ హయ్యర్ సెకండరీ సర్టిఫికేట్ పరీక్షను బయోలాజికల్ సైన్సుగ ఒక సబ్జక్టుగా చదివి ఉత్తీర్ణులై యుండవలెను. లేదా ఆంధ్రా యూనివర్సిటీచే పిటికి సమానముగా గుర్తింపబడిన పరీక్షను ఉత్తీర్ణులై యుండవలెను. సదరు అర్హతనిచ్చు పరీక్షలో అభ్యర్థులు అన్ని సబ్జక్టులందు మొత్తం మార్కులలో 45 శాతంకంటే ఎక్కువ మార్కులు వచ్చినవారు మాత్రమే పరిగణింపబడుదురు. నిర్ణీత ఫారములలో సక్రమముగా పూర్తి చేసిన దరఖాస్తు ఫారములు ఈ కార్యాలయమునకు 1—7—1969 లేదుకంటే లోగా చేరవలెను.

ప్రాస్పెక్టసులు, దరఖాస్తు ఫారం కావలసినవారు రు. 5—00 అను పనిఆర్డరుద్వారా ప్రిన్సిపల్, రంగరాయ వైద్యకళాశాల, కాకినాడ—3, ఆంధ్రప్రదేశ్ వారికి చెల్లించవలెను. పనిఆర్డరు కూపనుమీద పూర్తి వివరములను, అభ్యర్థి చిరునామాను స్పష్టంగా వ్రాయవలెను. పోస్టులు ఆర్డర్లు చెక్కులు అంగీకరించరు.

ప్రిన్సిపాల్ ఇన్‌ఛార్జి

హైదరాబాద్‌కు చవాన్ రాక: తెలంగాణా సమస్యపై చర్చలు

అరమరికలులేని మనస్సుతో తాను ఇక్కడకు వచ్చినట్లు దేశీయాంగ మంత్రి ప్రకటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 7:

తెలంగాణా ఆందోళన గురించి వివిధ వర్గాల నాయకులతో చర్చలు జరిపేందుకు కేంద్ర దేశీయాంగ శాఖామంత్రి శ్రీ వై. బి. చవాన్ నేటి ఉదయం ఇక్కడకు వచ్చారు.

వచ్చీ రాగానే రాజభవన్ అతిథి గృహంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డితో 20 నిముషాలపాటు సమాలోచనలు జరిపారు.

అరమరికలు లేని మనస్సుతో చర్చలు జరపడానికి తాను యిక్కడకు వచ్చానని, యిక్కడ వివిధ వర్గాల నాయకులలో వీలయినంత ఎక్కువ మందిని కలుసుకొని మాట్లాడడానికి ప్రయత్నిస్తానని శ్రీ చవాన్ చెప్పారు. ఇక్కడ జరుగుతున్న ఆందోళన కేవలం సంఘ విద్రోహక శక్తుల వల్ల నేర్పన్న వాదన ఆయన అంగీకరించలేదు. తెలంగాణా సమస్య ఒక రాజకీయ సమస్య అని చెప్పారు

తాను ఒక సుస్థిరమైన కార్యాన్ని సాధించడానికి హింసాకాండతో సంక్షుభితమైన రాజధానిలో శాంతి పునరుద్ధరణకు తోడ్పడడానికి కూడా తాను ఇక్కడకు వచ్చానన్నారు.

రాజభవన్ అతిథి గృహంలో శ్రీ చవాన్ ముఖ్యమంత్రితో సమాలోచనలు జరిపిన అనంతరం, కేంద్రమంత్రి శ్రీ తమ్మారెడ్డి యయ్యతో కొంతసేపు చర్చించారు.

తాను మిత్రులను కలుసుకొని, వారుచెప్పే విషయాలను సావధానంగానే, పరిస్థితులను అర్థం చేసుకోగలనని శ్రీ చవాన్ విలేకరులతో అన్నారు. ప్రజాసమితి నాయకులను, వివిధ వర్గాల ప్రతినిధులను ఆయన కలుసుకోదలిచారు.

భోజనం అయిన తర్వాత ఆయన ఎక్కడికక్కడితో చర్చలు సాగిస్తారు. ప్రజాసమితి అధ్యక్షుడు డాక్టర్ మర్రి చెన్నారెడ్డితో ఈవేళ సాయంకాలం సమావేశం జరుపుతారు.

తెలంగాణా సమస్యకు ఒక పరిష్కారాన్ని కనుగొనే ప్రయత్నంలో ఆ సమస్యకు సంబంధించిన అన్ని అంశాల గురించి ముఖ్యమంత్రితోను, వివిధ రాజకీయపక్షాల నాయకులతోను సమగ్రమైన, కీలకమైన చర్చలు జరిపేందుకు శ్రీ చవాన్ ఐ. ఏ. ఎస్. విమానంలో నేటి ఉదయం 11—18 గంటలకు బేగంపేట విమానాశ్రయం చేరుకొన్నారు. దేశీయాంగశాఖ కార్యదర్శి శ్రీ ఎల్. పి. సింగ్ కూడా ఆయనవెంట వచ్చారు.

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, ఆయన మంత్రివర్గ సహచరులు, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కాకాని వెంకటరత్నం, తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం అధ్యక్షుడు శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ, నగర మేయర్ శ్రీమతి కుముద్ నాయక్, పలువురు పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, కాంగ్రెస్‌వాదులు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం.టి. రాజు, పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరలు శ్రీ ఆత్మారజదురాయ్, పోలీసు కమిషనర్ శ్రీ కళ్యాణరావు, హైదరాబాద్ జిల్లా కలెక్టరు శ్రీ నరసింగరావు ప్రభృతి అధికార అనధికార ప్రముఖులు శ్రీ చవాన్‌కు స్వాగతం చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి మంత్రులను, తదితర ప్రముఖులను శ్రీ చవాన్‌కు పరిచయం చేశారు.

కేంద్ర పార్లమెంటరీ వ్యవహారశాఖలో మంత్రి శ్రీ కె. రఘురామయ్య, కేంద్ర స్వారాష్ట్ర శాఖ ఉపమంత్రి శ్రీ జె. వి. మిత్యాలరావు కూడా శ్రీ చవాన్‌కు స్వాగతం యిచ్చినవారిలో వున్నారు.

శ్రీ చవాన్ ఇక్కడున్న రెండు రోజులూ రాజభవన్‌లో బసచేస్తారు.

ఈ వేళ విద్యార్థులు గవర్నర్ శ్రీ బందు

(మిగతా 4 వ పేజీలో

మలక్‌పేట. ఇసామియా లో దహనాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 7: నగరంలోని మలక్‌పేటలోని ఆంధ్రకాలనీలో నేడు కలుపు అడితిని తగుల బెట్టారు. వెంటనే అగ్ని మాపక దళాలు అక్కడకు వెళ్ళి మంటలను ఆర్పివేశారు. నష్టం వంద రూపాయలు వుంటుందని అంచనా.

ఇసామియా బజారులోని విద్యుత్ శాఖ రెవెన్యూ కార్యాలయానికి దుండగులు నిప్పు పెట్టారు. దానిని అగ్నిమాపక దళాలు ఆర్పివేశాయి. ఇక్కడ సుమారు 500 రూపాయలు నష్టం సంభవించవచ్చునని అంచనా.

నిన్నరాత్రి తాండూరు రైల్వేస్టేషన్ సమీపంలో రైలు పట్టాలపై దుండగులు పెద్దబండలు పెట్టారు. అప్రమత్తమైన డ్రైవర్ తీగలు తెంపి వేశారు.

నేటి తెల్లవారుజామున రైలుపట్టాలపై అడ్డంగా ఇనుప పట్టాలను దుండగులు పెట్టినందున బిసుగుర్ షరీఫ్ పాట్నాపట్లి, స్టేషన్ మధ్య హైదరాబాద్ వారాంగల్ పాసింజరు 53 నిముషాలు ఆలస్యమైనది పోయింది.

మజ్దూర్ సంఘ్ నాయకుడు శ్రీ ఎస్. బి. గిరి పుత్రుడు శ్రీ బి. దయానంద్, నగర కార్పొరేషన్ సభ్యుడు శ్రీ ఎం. బి. కుమార్‌సు మరో నలుగురిని నేడు రాష్ట్రపతి రోడ్డు వద్ద సత్యాగ్రహం చేసినందుకు పోలీసులు అరెస్టుచేశారు. అప్పుడు సుమారు 5 వేల మంది సత్యాగ్రహులు పాల్గొన్నారు.

—:o:—

కోస్తాజిల్లాలో సూనె గనులకోసం పరిశీలన

ఒంగోలు, జూన్7: గూడూరు గోదావరి,సబ్బినేరు గోదావరి, కృష్ణా, గుంటూరు, కోస్తా ప్రాంతాలలో సూనె గనులు కలవేమో పరిశీలించడానికి గత నాలుగేళ్లుగా కేంద్ర ఇంధనాలశాఖ విభాగం వారు భూగర్భ సర్వే చేస్తున్నారు. ఈ బృందం నాయకుడు శ్రీ పి. ఎస్. చెట్టి నేడీ విషయాన్ని వెల్లడించారు. ఆయన ప్రస్తుతం ఒంగోలు 25 మైళ్ల దూరంలో పుప్పు అనేగడ్డలో (దివి తాలూకా) మకాం వేసి వున్నారు. తమ పరిశీలనలు జయప్రదమైనప్పుడు నిక్షేత్రప్రాంతాలలో డ్రిల్లింగ్ (త్రవ్వకాలు) కూడా జరుగగలదన్నారు. (పి. టి. ఐ.)

వివాహం

ఖమ్మం, జూన్ 7: ఖమ్మం పురపాలక సంఘ కార్యదర్శి శ్రీ ఎస్. జె. సుందరరావు కుమారుడు వి. జానకిరామ్‌కు వి. సా. సూర్య కుమారిని యిచ్చి ఏలూరులో వివాహం జరిపించారు.అధికార, అనధికార ప్రముఖులు వివాహానికివచ్చిన వధూవరులను ఆశీర్వదించారు.

పశుగ్రాసం బ్యాంకులు

వరద ప్రాంతాలలో ఏర్పాటుచేయాలని విజ్ఞప్తి

విజయవాడ, జూన్ 7 : అల్పవర్షపాతంలో సహాయపడేందుకు ప్రభుత్వం నేడు ఎక్కువగా దాణా బ్యాంకులు స్థాపించాలని భర్కుడ సమావేశమైన ఆంధ్రప్రదేశ్ పశుపోషకుల సంఘం కార్యదర్శి యం. వీరయ్య తమ్మారెడ్డి విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రం, రాష్ట్రేతర ప్రాంతాలలోని పశువులు దాణా ఎత్తివేయటం వలన మేలాంగా పశువులు నష్టపోయాయి. రైతులకు ఉపకరంగా ఉండే విధంగా మేలాంగా పశువుల ప్రత్యేక బ్యాంకులు ఏర్పాటు చేయవలసిందిగా వారు లక్ష్మీకోరారు.

ఆంధ్రప్రదేశ్ ఎంపోషణదారుల సంఘం కార్యదర్శి సమావేశం ఇక్కడ శ్రీ వై.వి. కృష్ణారావు ఆధ్యక్షతన జరిగింది. దివిసీమలో పశువులు చనిపోగా మేతకు ప్రత్యామ్నాయ పశువులకైనా సరైన సౌకర్యం కలగించేందుకు రాష్ట్రం, కేంద్రప్రభుత్వాలు, ప్రయత్నించాలని సంస్థలు సహకారం చేయాలని వాటిలో జబ్బు వ్యాపించకుండా వైద్య సహకారం చేయాలని మరో విజ్ఞప్తి చేశారు.

లంకపు వరదలు లగిపోయిన తరువాత పశుగ్రాసం, పశువుల దాణా, తవుడు కొరత సమస్య ప్రధానంగా ఎదుర్కొంటోంది, అని ఈ వరదలలో అనేక చిన్న రైతులుసేలలు పడి గేదెలు పోయి తమ జీవనం ఆధారం చేసుకొన్నవారి అటువంటివారికి ఆదుకోవటం కలిగించవి పేర్కొన్నారు.

పశువుల ప్రాంతాలకు వెంటనే నిపుణులు పరిశీలించి రైతులకు సహాయ కార్యక్రమం రూపొందించిన స్వయంపాలనమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి, పశుపోషణశాఖ డైరెక్టరు శ్రీ పి. సూర్యప్రకాశరావుకు తమ కృతజ్ఞత ప్రకటించారు.

తుఫాన్ బాధితులకు తోడ్పడండి

శ్రీ తిమ్మారెడ్డి విజ్ఞప్తి

తిరుపతి, జూన్ 7 : అల్పవర్షపాతంలో నష్టపోయిన ప్రాంతాలలో రైతులకు సరఫరా బుణాలు అందచేయడానికి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అధికారులకు ఉత్తర్వులు చేశారు. అయిదుకోట్ల రూపాయల వరకు బుణాలు మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. తుఫాన్‌పీడిత ప్రాంతాలలో ఎకరాకు రూ. 150 బుణం ఇవ్వబడుతున్నారు అని మంత్రి శ్రీ తిమ్మారెడ్డి తెలియజేశారు.

వేలాది కుటుంబాలవారు తమ సర్వస్వాన్ని కోల్పోయారని. వారికి ధనరూపంలోను వస్తు రూపంగాను లోపభూయిష్ఠంగా శ్రీ తిమ్మారెడ్డి విజ్ఞప్తి చేశారు. (స్వ.వి.)

విశాఖ టౌన్ ప్లానింగ్ ట్రస్టు

ఇద్దరు ట్రస్టీల ఎన్నిక

అవుచేస్తుఇంటిరెమ్‌ఇంజక్షన్

విశాఖపట్టణం, జూన్ 7 : విశాఖపట్టణం మ్యునిసిపల్ డిస్ట్రిక్ట్ మ్యునిసిపల్ విశాఖపట్టణం టౌన్ ప్లానింగ్ ట్రస్టుకు పురపాలక సంఘము తరఫున పురపాలక సంఘము సమావేశములో ఇద్దరు ట్రస్టీలఎన్నికను అవుచేస్తూ ఇంటరిమ్ ఇంజంక్షను జారీచేశారు. డిసెంబరు 21 న జరిగిన ఎన్నికలో యస్. సూర్యారావు, భూపారుపండా వ్యవహారాలకు పురపాలక సంఘము సమావేశములో ఎన్నిక అయినారు.

ఈ ఎన్నిక చెల్లదని పురపాలక సంఘము సభ్యులు శ్రీ పైడిపల్లి నాయుడు,శ్రీ బి.జనార్దనరాజులు కోర్టులో దావాలేశారు. ఈ దావా తేలే వరకూ ఈ సభ్యుల ఎన్నికను అధికారులు కోర్టువారు ఇంజంక్షను ఇచ్చారు. దావా అక్టోబరు 2కు వాయిదా వేశారు. (స్వ. వి.)

సరిహద్దు జిలాల సమస్య :

రష్యాతో చర్చలు: చైనా సంసిద్ధత

హాంకాంగ్, జూన్ 7 : సోవియట్ చైనా హద్దుసరిహద్దులలో రవాణా నిషేధమైన జూన్ 18వ తేదీనుండి చైనా అంగీకరించినట్లు న్యూ చైనా వార్తాసంస్థ నేడు ప్రకటించింది.

సోవియట్—చైనా వౌకాయాన సంఘంలోని చైనావర్గ నాయకుడు యీ విషయాన్ని సోవియట్‌వర్గ నాయకుడికి తెలిపారని వార్తా సంస్థ కథనం.

ఈ సంఘంలో సోవియట్‌వర్గ నాయకుడు మే 23వ తేదిన పెకింగ్‌కు సహకారంగా యిప్పుడు చైనావర్గ నాయకుడు పై అంశాన్ని తెలిపారు.

చైనాపై సోవియట్ యూనియన్ అణ్వస్త్రం నిందలు వేస్తున్నట్లు చైనావర్గ నాయకుడు తమ సమావేశంలో నిందించారు.

అమెరికాతో రష్యా కుట్ర: పెకింగ్ ఆరోపణ

చైనాపై సమైక్యంగా ప్రతికూల చర్యలు నిర్వహించాలన్న లక్ష్యంతో అమెరికాతో చేతులుకలిపి సోవియట్‌యూనియన్ తమ సరిహద్దులపై కవ్వింపు చర్యలు జరుపుతున్నట్లు "పెకింగ్ రేడియో" నేడు ఆరోపించింది.

మార్చి 15వ తేదీ నుండి చైనా సరిహద్దులో సోవియట్ యూనియన్ తీవ్ర వైరి చర్యలు గైకొంటున్నదని చైనా నిరసనలు నిన్న చేసిన ఆరోపణ అనంతరం పెకింగ్ రేడియో వదేవదే పై ప్రకటన ప్రసారం చేసింది.

చైనా చుట్టుపట్ల ఒక విరోధివాతావరణాన్ని ఏర్పాటు చేయాలని రష్యా, అమెరికాలు సంయుక్తంగా ప్రయత్నిస్తున్నట్లు కూడా పెకింగ్ రేడియో ఆరోపించింది. రాయ్‌టర్సు, భారత్, సింగపూర్‌లలో యిటువంటి చైనా ప్రతికూల కుట్రలను ఏర్పాటు చేయాలని నీరు ప్రయత్నిస్తున్నట్లు ఆ ఆరోపణలో వున్నది.

మాస్కోలో లుటీపల ప్రతినిధి, సింగపూర్‌లో రష్యా అధ్యక్షుడు శ్రీ పొడ్గార్నీ, బాంకాక్‌లో సోవియట్ విదేశాంగ అధికారి శ్రీ కపిసా నిరసన వ్యక్తంచేసినట్లు చైనా వ్యతిరేకంగా, రష్యా అవలంబిస్తున్న ప్రతికూలవాతావరణాన్నే పెకింగ్ రేడియో పేర్కొంటోంది.

—:o:—

మద్రాసు,జూన్ 7:మద్రాసు లో నేటి ఇంటి పోయినది. రోజంతా [illegible] కొడుతున్నది. పొడుగాలు [illegible] సూదా సమయపు నాటి [illegible] 103.6 డి. గ్రా వుంది.

పాకిస్తానుతో, రష్యా చైనాలనుండియాంక్‌లు

15 తెలంగాణా కేంద్రాల్లో ఉద్యమం

నిరాహారదీక్షలు,ప్రదర్శనలకు రాష్ట్రకమ్యూనిస్టుపార్టీ నిర్ణయం

హైదరాబాద్, జూన్ 7: ప్రస్తుతరాష్ట్ర మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేయాలని, తెలంగాణా సమస్యపై రాజీలు పరిష్కారాన్ని వెంటనే కనుగొనాలని కోరుతు తెలంగాణాలోని 15 కేంద్రాలలో పరుసవారీ నిరాహార దీక్షను, ప్రదర్శనలను సోమవారంనుండి జరుపాలని ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు పార్టి నిర్ణయించింది.

ప్రస్తుత క్లిష్టపరిస్థితి తొలగాలంటే రాష్ట్ర మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేయాలని, రెవెన్యూ బోర్డు సమావేశం జరుగాలని ఆంధ్రప్రదేశ్ డిసెన్సభ, ఆంధ్రప్రదేశ్ క్రిస్టియన్ యూనియన్ కాంగ్రెస్ కూడ విజ్ఞప్తి చేశారు.

ప్రత్యేక తెలంగాణా తప్ప యింకే పరిష్కారమూ ప్రజలను సంతృప్తి పరచలేదు కాబట్టి, ప్రత్యేక తెలంగాణాను ఏర్పాటు చేయాలిలని ఆత్మకూరు నియోజకవర్గం శాసన సభ్యుడు శ్రీ రామ్‌భూపాల్ ప్రకటించారు.

నేడు సమ్మెచేస్తున్న భారత జాతీయ ట్రేడ్ యూనియన్‌కాంగ్రెస్ అనుబంధ కార్మికులు ప్రస్తుత మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేయాలని కోరుతూ దేశీయాంగమంత్రి శ్రీ చవాన్‌కు ఒక విజ్ఞప్తిపత్రం సమర్పించగలరు.

వైద్యాంయాంపైనా, వైద్యులపైనా, వైద్య శక్తులాపైనా జరిగిన దాడులను ఆంధ్రప్రదేశ్ వైద్య ఉద్యోగుల సంఘం నిరసించింది. ప్రస్తుత మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేయాలని వారు కోరుతూ, అణచివేత విధానానికి నిరసనగా మూడు రోజులపాటు సెల్లబాడ్జీలు తగిలించుకొవాలని యీ సంఘం సభ్యులు నిర్ణయించారు.

—:o:—

మరణశిక్ష విధించబడిన 18 మంది పెడుదల

బయాఫ్రా చర్య

లిస్బన్, జూన్ 7 : ఫెడరల్ నైజీరియా సైనిక దళాలతో కుమ్మక్కు అయిన నేరారోపణ జరిగి మరణ శిక్ష విధించబడిన 18 మంది చమురు కంపెనీ ఉద్యోగులను బయాఫ్రా విడిచిపెట్టుటకు నిర్ణయించింది అని పోర్చుగీస్ విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రకటించింది. లిస్బన్‌లో ఉండే బయాఫ్రా ప్రతినిధి పై 18 మంది వ్యక్తులు విడుదల చేయబడగలరని తెలియచేసినట్లు ఈ మంత్రిత్వ శాఖ పేర్కొన్నది.

బయాఫ్రా నేరలు ఈ 18 మందినీ కిందటి నెలలో అరెస్టు చేసింది. వీరిలో 14 మంది ఇటాలియనులు, ముగ్గురు పశ్చిమ జర్మనులు, ఒక లెబనాన్ దేశస్థులు ఉన్నారు.

వీరు బ్రిటిష్ చెందిన బి.పి.సి. చమురు కంపెనీలో ఉద్యోగులు.

మిల్లుపై దాడిచేసి రు 2 లక్షలు దోపిడి

హైదరాబాద్‌జిల్లాలో అఘాత్యం

కీసర, జూన్ 7 : తుపాకి [illegible] ఇరవైమంది దుండగులు ఈ సాయంత్రం హైదరాబాద్ జిల్లాలోని ఒక జాలిమిల్లుపై దాడిచేసి, దర్వాన్‌పై కాల్పు జరిపి, రూ. 2 లక్షల వెంట సుంచి రు 2 లక్షలు పైగా దొంగిలించి అపహరించారని మధ్యరాత్రి చక్కడకు అందినసమాచారం తెల్పుతోంది.

కారులో వచ్చిన ఈ దుండగులు, తుపాకులతో జరుపుతూ పారిపోయారని పోలీసులు తెలియ చేశారు. అయితే ఈ కాల్పుల మూలంగా ఎవరూ గాయపడలేదు.

మిల్లులో ఈ వేళ వేలాది చెలి ఉంటాయి ఉన్నది.

దుండగులను పట్టుకునేందుకు పోలీసులు ఆ ప్రాంతంలోని అని పోలీసు వేసినట్లు వెల్లడించారు.

మద్రాసు రేవు కార్మికుల సమ్మె విరమణ

మద్రాసు, జూన్ 7: మద్రాసు కార్మికులు [illegible] ఆధ్వర్యం క్రింద [illegible] చేస్తున్న సమ్మె నేడు విరమించింది.

నేడు రోజంతా [illegible] రోసు, కార్మికులందు చర్చలు జరిపిన ఫలితంగా అన్ని ముఖ్య సమస్యలు పైన ఒప్పందం కుదిరినందని నేడు అధికార యంత్రాంగం ప్రకటించారు.

ఫిబుపరం ప్రవేశకళాశాలలో పంపిణీ

కీసరపల్లి, జూన్ 7: ఫుట్బాల్ కోచ్ కాలంలో కళాశాలలో ఉన్నతవిద్యార్థులైన కళాశాలలో ఆరోగ్యం కొరకు ప్రదర్శనలు [illegible] ఆధ్వర్యంలో రు. 1000 [illegible] పంపిణీ చేశారు. [illegible] 14 [illegible] ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ [illegible] పాలయినట్లు [illegible] పాలయినట్లు.

ఎలాటి సాధన చెయ్యాలి?

(II వ పేజీ తరువాయి)

దానికి వారినికొకసారి విశ్రాంతి ఇయ్యి అని చెప్పేడూ, నాకేమిచ్చేవూ ? అని అడ్డువ్వాను అంటాడింకొక సన్యాసిగారు ! కుర్రవిత్తే తనకులిచ్చి, లేకుండా దత్తాత్రేయులు చెప్పు ! ఈయన నడిపే యోగాభ్యాసం క్లాసు విద్యార్థులందరూ ఈయనతో సహా—జేసేరావైపే తిరిగి పాటో దిగేరు ! మధ్యాంత్రలో నిండా ముప్పయి ఏళ్లుండవు. ఒక యువక సన్యాసి, వాటి రాముడును, వాటి కృష్ణుడును నేనే అని శ్లోకాలు రాసేస్తున్నాడు తన పత్రికలో. ఒక రాజకీయపార్టీ పెద్ద ఢిల్లీ తరిగి ఇరవైనేలు చందాలు దండి గూటికి చేరింది. ఇంకొక మాత యాభయివేలకు ఇల్లూతోటా సంపాదించుకుని ఇట్టబాలంలో స్థిరపడింది. వీరంతా గురువులుకారు, మరి భగవాన్‌లా అమ్మలూనా! ఆధ్యాత్మిక వికాసము కోసముకాదు భక్తులు వీరి వెంట పడడము, లౌకిక దాసనం కోసము.

ఎవరికి తోచిన సాధన వారు చెయ్యడమంత ఉత్తమము మరిలేదు. అసమ చేస్తున్నానన్న సంగతి మరచి పోయేవరకూ చెయ్యువారు రమణీమపార్టి. అంటే సాధన అన్నది తెలియకుండా జరిగేటిదే అని కాదా ? అందరికీ వినబడేటట్టు లౌడ్‌స్పీకర్లు పెట్టి నామభజన చేస్తే భగవంతుడు త్వరగా అనుగ్రహిస్తాడా ?

సాధనవల్ల సమకూడేది జీవితము ఉండగానే ముక్తి, ముక్తి అంటే ? సమదుఃఖము. సిద్ధి అనిచెప్పుట సమంకావడం. తృప్తి. మనలోపాత్మకాంచనత్వము. సర్వభూతములకూ ఏఆత్మ రీతిపలె తెలియునిదో తాను అదినానే మేలుకొని వుండడం. విద్వాంసా బ్రాహ్మణేన హస్తిని శుని చైవశ్వపాకేచ సమదర్శిత్వము. బ్రాహ్మీస్థితి. ఇది ఏ సాధనవల్ల వస్తుందని అందామూ ? నీవు సత్యమూ ఆ దృష్టిలో చేయగల సాధనవల్ల. అనగా జగన్మాత నీ చేత చేయించే సాధనవల్ల మాతృశ్రీ గురువే మమ

—:o:—

హుబ్లీ-పూనా సెక్షన్‌లో రైళ్లరాకపోకలుపునరుద్ధరణ

హుబ్లీ, జూన్ 7: హుబ్లీ—పూనాసెక్షన్‌లో సరకుల రైలు బండ్లరాకపోకలు ఈ సాయంత్రం 6 గంటలకు—గతరాత్రి పనపూర్ సమీపంలో గూడ్సుబండి ఒకటి పట్టాలు తప్పిన 20గంటలకు—పునరుద్ధరించబడినట్లు రైల్వేవర్గాల ద్వారా తెలిసింది.

మురుగు నివారణ పథకాలు చేపటకపోతే అపార నష్టం

ఆంధ్ర దక్షిణ కోస్తా పల్లపు ప్రాంతం ప్రజాప్రతినిధుల సభ ఆందోళన

బాపట్ల, జూన్6:

తుఫాను బాధితులకు ప్రభుత్వం ఇచ్చిన సహాయం తగినంత అందడం లేదనీ, పునరావాసం కలుగజేయడానికి ప్రభుత్వం ఇచ్చే గ్రాంటు ఏ మాత్రం తోడ్పడేదిగా లేదని ఈవేళ ఇక్కడ జరిగిన ఆంధ్ర దక్షిణ కోస్తాపల్లపు ప్రాంతం ప్రజాప్రతినిధుల సభలో ఆందోళన వ్యక్తం చేశారు.

చేబ్రోలు, సింగరాయకొండ మధ్యగల ఈ ప్రాంతం ఏటా మురుగు ప్రమాదమునకు గురి అవుతోందనీ, కోట్లాది రూపాయల విలువగల ఆహారధాన్యాలకు నష్టం వాటిల్లుతోందని, కావున వెంటనే మురుగు కాలువలు వెడల్పు చేయాలని లోగుగా త్రవ్వాలనీ, గట్లు కట్టాలనీ ఈ సమావేశంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తూ తీర్మానించారు.

ఉదయం ఎస్. జి.ఇ. హాలులో జరిగిన సభకు బాపట్ల పురపాలక సంఘం అధ్యక్షులు శ్రీ యడవల్లి, సూర్యనారాయణ అధ్యక్షత వహించారు. శాసన సభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య సభను ప్రారంభించారు.

సమావేశకర్త శ్రీ ఎం. వి. రామమూర్తి స్వాగతం చెబుతూ, ప్రభుత్వంచేసే అర్థిక సహాయం తుఫాను బాధితులకు సక్రమంగా అందడంలేదనీ, పునరావాస కార్యక్రమం ప్రభుత్వం వెంటనే చేపట్టాలనీ కోరారు. అంతర్జాతీయ సహాయాన్ని పొందడానికి కృషి జరుగాలని సూచించారు.

సభాధ్యక్షుడు శ్రీ సూర్యనారాయణ మాట్లాడుతూ, ఇటీవల సంభవించిన తుఫాను కనీ, వరదనీ ఎదుర్కొనడానికి వేలాదిమంది నిరాశ్రయులు నిరుద్యోగులు అయ్యారనీ, బాధితులకు సక్రమ పద్ధతిలో తోడ్పడాలనీ ఆయన అన్నారు.

శ్రీ వావిలాల సభను ప్రారంభిస్తూ, జలప్రళయం వస్తుందని పూర్వం చదువుకున్నామనీ, ఇప్పుడు నూరుదారిగామనీ అన్నారు. తుఫానువల్ల పాలను పిల్లలు దెబ్బతిన్నారనీ, దీని ప్రభావం రాష్ట్రం మొత్తం మీద ఉన్నదనీ ఆయన అన్నారు. మురుగు నివారణ పథకాలు చేపట్టకపోతే కొమ్మమూరు కాలువకు తూర్పు, పడమర నివాసుల గ్రామాలకు పరద ప్రమాదం శాశ్వతంగా ఉండిపోతుందనీ, కృష్ణా, గోదావరి డెల్టాలలోని దిగువ భాగాలకు కొరదంతాన్ని ఇక్కడ మురుగు కాలువలవల్ల ఎంతకు వాటిల్లే నష్టం గురించి కేంద్రప్రభుత్వం ఇచ్చిందుకోలేదనీ శ్రీ వావిలాల పేర్కొన్నారు. వచ్చే సంవత్సరం నాటి సమయం ఆలోచన కలిగిస్తుందనీ, గుర్తు వెంటనే పూర్తికావలే పాట్టు వెయడం అవసరమనీ అన్నారు.

శ్రీ [illegible] కోటయ్య [illegible] మాట్లాడుతూ [illegible] లోపాలు [illegible] ఉన్న

చైనా చైనావిమర్శలను రుమేనియా నిరసన

మాస్కో సభలో కలకలం: పెకింగ్‌పై పెరుగ్వే, పోలెండ్, ఫ్రాన్స్‌ల దాడి

మాస్కో, జూన్ 7:

అంతర్జాతీయ వేదికపై చైనాను గురించి దాడిచేయడంపట్ల రుమేనియా ప్రతినిధి నికోలయ్ కాసన్కు నిరసన తెలుపడం నిన్న ప్రపంచ కమ్యూనిస్టు మహాసభలో కలవరపాటు కలిగించింది.

చైనా అనుసరిస్తున్న వేర్పాటు విధానాలు, సోవియట్ వ్యతిరేక విధానాలపై పెరుగ్వే, పోలెండ్‌లు చేసిన విమర్శ పట్ల రుమేనియా ప్రతినిధి అభ్యంతరం తెలిపారు.

అలాంటి విమర్శలు కొనసాగితే ఈ మహాసభ విజయం దెబ్బతింటుందని, ప్రతినిధులు ఆ పంథాను అనుసరించవలదని కామ్రేడ్ విజ్ఞప్తి చేసినట్టు అనధికార వార్తలవల్ల తెలుస్తున్నది.

కామ్రేడ్ అనంతరం ఫ్రెంచి ప్రతినిధి వాల్టర్‌రోబెట్ మాట్లాడుతూ మావో జంట్రక్ భాష్యాలను గురించి, ఫ్రాన్స్‌లో కలిగిన ఇబ్బందులను గురించి ప్రస్తావించారు.

మహాసభకు హాజరైన నేడు హాజరు కాని వ్యక్తిగత పార్టీలను గురించి చర్చించడంకాని వాటిపై విమర్శించడంకాని తగదు తన విధానానికి అనుగుణంగా రుమేనియా పై నిరసన తెలిపింది.

పోలెండ్ ప్రతినిధి గోముల్కార్ మాట్లాడుతూ మావోను పేరుపెట్టి విమర్శిస్తూ, మావో సెటుంగ్ అనుసరిస్తున్న సోవియట్ వ్యతిరేకతవ్ల పునాదుంపై సామ్రాజ్య వ్యతిరేక పోరాటం నిర్మాణం సాధ్యంకాదని అన్నారు.

శ్రీ గోముల్కా ప్రసంగాన్ని కాని, ఫ్రెంచి ప్రతినిధి ప్రసంగాన్ని కాని నిన్న మధ్యాహ్నం దాకా అధికార పూర్వకంగాని దురదలేయలేదు. మొన్న ప్రారంభ సమావేశంలో శ్రీ బ్రెజ్నెవ్ ప్రసంగంలో కాని, ఆయన తర్వాత మాట్లాడిన ఆరుప్రధాన్ పార్టీల ప్రతినిధులు ప్రసంగాలలోగాని చైనాను గురించిన ప్రస్తావన రాలేదు.

మహాసభ కార్యక్రమ విశేషాలను గురించి పత్రికా ప్రకటన చేసేందుకు మహాసభకు చెంది ఒక బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, అమెరికా నాయకత్వం వహించే బృందంలో భారత్, రష్యా, సిరియా, సూడాన్, లెబనాన్, ఉరుగ్వే, రుమేనియా, వాంగలీలు కలవని అధికార ప్రతినిధి ఒకరు నిన్న ఉదయం చెప్పారు.

శాంతి సాధన

(1 వ పేజీ తరువాయి)

లను అరికట్టాలని శ్రీ చవాన్ వారికి తెలుతూ వారి నివేదికను, ఫిర్యాదును కాంగ్రెసు కార్యవర్గం పరిశీలించవలసి వుంటుందని తెలియజేశారట.

తరువాత శాసన సభను తాత్కాలికంగా రద్దు చేయాలని ముఖ్యమంత్రిని తప్పించాలని వారు చేసే విజ్ఞప్తికి అదంతా మాకు వదలండి, ముందు మీరు ప్రశాంత పరిస్థితులు నెలకొనేట్లు సహకరించండి అని ఆయన వారికి విన్నవించినట్టు తెలుస్తున్నది.

తరువాత నగర పాలక సంఘం అధ్యక్షులు శ్రీమతి కుమిదినీ నాయక్ అధ్యక్షతనుపదిహేను మంది శ్రీ చవాన్‌ను కలుసుకొని రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన [illegible] ఇందులో తెలుగు మాట్లాడేవారు ఇద్దరు ముగ్గురే మాత్రం వున్నారు. వారి ఆరోపణ తెలంగాణా వారిని రెండవ తరగతి పౌరులుగా ఆంధ్రపాలకులు చూశారని, గత పన్నెండేళ్లలో ఎన్నోచెప్పారని, తెలంగాణా వారికి అన్యాయాలు జరిగాయని ఇక అధికారులకు జరిగిన అన్యాయాలకు అంతేలేదని, శ్రీకాకాని వెంకటరత్నం ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆంధ్రత్వాన్ని ప్రబోధిస్తూ తెలంగాణాకు అన్యాయం చేస్తున్నారని, పోలీసు జులుం పెచ్చిందని విన్నవించారు.

ఈ రాయబారవర్గంలో కోట్యేశ్వరులు, ఉద్యోగంనుంచి తప్పుకున్న, తప్పుకోవలసి వచ్చిన డాక్టర్లు, కాయస్థులు, కొందరు ముస్లింలు గుజరాతీలు, యు. పి.వారు రిటైర్ అయిన ఉద్యోగులు వున్నారు. ముందు ప్రశాంత పరిస్థితులు నెలకొనడానికి తోడ్పడాలని, వీరి ఆరోపణలు కేంద్రం చూడగలదని శ్రీ చవాన్ చెప్పినట్లు తెలుస్తున్నది.

తరువాత తెలంగాణా ప్రజా సమితి అధ్యక్షులు డాక్టర్ మర్రి చెన్నారెడ్డి తమ కార్యవర్గం అంతటితోను, ఒక్కరూ విడిగాను శ్రీ చవాన్‌తో మాట్లాడారు. తెలంగాణాకు అన్యాయాలు జరిగాయి కనుక రాష్ట్రంలో రాష్ట్రపతిపాలన పెట్టాలని, బ్రహ్మానంద రెడ్డి మంత్రివర్గాన్ని రద్దు చేయాలని ప్రత్యేక తెలంగాణా ఇవ్వాలని కోరారు. ఈ రాయబారవర్గంలో సర్వశ్రీ ప్రభాకర్, రఘువీరరావు, పి. ఎస్. స్వామి, ఇ. వి. పద్మనాభన్, వంగేమాతరం వీరభద్రరావు, ఎం. నరసయ్య, శ్రీ ఎం. శ్రీనివాసరావు, ఎం. నరేంద్ర, పి. బి. వీరారెడ్డి, ఆర్. వెంకటరెడ్డి, కె. నరసింగరావు, జి. ఎం. అంజయ్య కె స్టీన్ అన్వారీ వున్నారు.

చెన్నారెడ్డి ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

[illegible]నుకుంటున్నాడు. ప్రత్యేక తెలంగాణా ఏర్పాటు చేయాలని కోరుకోకుండా, వెంటనే రాష్ట్రపతి పాలన పెట్టాలని [illegible] కోరారు.

అయితే ప్రస్తుత ముఖ్యమంత్రి వెంటనే తప్పుకుంటే పరిష్కార మార్గం వస్తుందా అని అడుగగా, డా. చెన్నారెడ్డి ఇలా అన్నారు: "అది మాకు సంబంధించిన విషయం కాదు. తెలంగాణా వారైనా, ఇతర ప్రాంతం వారైనా క్రొత్త ముఖ్యమంత్రి వచ్చినంత మాత్రాన ప్రజలలో విశ్వాసం కలుగదు. రాష్ట్రపతి పాలన రావాలి. ప్రత్యేక తెలంగాణా ఏర్పడాలి. అప్పుడే తృప్తి. ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యతిరేకంగా నడుస్తోంది. రాష్ట్రపతి పాలన పెట్టాక ఒక బల్ల గుట్టూ కూర్చుని మేము అన్ని సమస్యలు చర్చించడానికి మాకు అభ్యంతరం లేదు. ప్రత్యేక తెలంగాణా విషయం కూడా చర్చించవచ్చు అని మాకు శ్రీ చవాన్ సూచించారు".

జనసమితి మీటింగ్‌పై దాడికి బందిపోట్ల విఫలయత్నం

కలకత్తా, జూన్ 7: నిన్న జీతాలు చెల్లించే రోజున హావురాలోని ఒకజనసమితి మీటింగ్‌లోనగదు చెల్లింపు విభాగంపై దాడికి ముగ్గురు సాయుధ బందిపోట్లు జరిపిన ప్రయత్నం విఫలమైనది. స్పాక్టరీ దర్వాన్ తుపాకీతో కాల్పులు జరపడంతో వారు పారిపోయారు.

దుండగులు ఒకకారులో వచ్చారని, తుపాకీ కాల్పులు జరగడంతోవారు పారిపోయారని పోలీసులు చెప్పారు. ఎవరూ గాయపడలేదు ఈ దుండగులకోసం పోలీసులు వెతుకుతున్నారు.

వరంగల్‌లో 46 మంది సత్యాగ్రహుల అరెస్టు

పోలీసుల కాల్పులను నిరసిస్తూ ప్రజాసమితి నాయకుల ప్రకటన

వరంగల్, జూన్ 7: ప్రజాసమితి కార్యాలయంనుంచి జిల్లా లేబర్ కార్యాలయానికి ఊరేగింపుగా వెళ్లిన 46 మంది సత్యాగ్రహులను పోలీసులు నేడు అరెస్టు చేశారు. సత్యాగ్రహుల వెంట సాయుధ పోలీసులు ఉన్నారు.

జిల్లా ప్రజాసమితి అధ్యక్షుడు శ్రీ పురుషోత్తమరావు (ఎం.ఎల్.ఎ.), కేంద్ర ప్రజాసమితి సభ్యుడు శ్రీ జనార్దనరెడ్డి, శ్రీ ఆడవుల సత్యనారాయణరావు ఊరేగింపుకు నాయకత్వం వహించారు. ఊరేగింపు శాంతియుతంగా జరిగింది.

అమ్మకం ఎన్ను కార్యాలయం వద్ద పోలీసులు నిన్న ఆరుగురు సత్యాగ్రహులను అరెస్టు చేశారు. ఉద్యమ సందర్భంగా బాధితులకు తోడ్పడడానికి శ్రీ ఆర్. మృత్యుంజయలింగంతో ఒక సహాయ సంఘం ఏర్పాటయింది.

ప్రజాసమితిసంయుక్త కార్యదర్శి శ్రీ వెనిగండ్ల వైకుంఠంతోసహా రెండవ తేదీ పోలీసు కాల్పులలో గాయపడి ఆసుపత్రిలో చేరిన ఏడుగురు కోలుకుంటున్నారు. 13 సంవత్సరాల బాలుడు మినహా మిగతావారు కోలుకుంటున్నారు.

పోలీసు కాల్పులను ప్రజా సమితి వారు ఒక సభలో ఖండించారు. కోర్కెను ఆమోదించే వరకు బంద్‌ను కొనసాగిస్తామన్నారు.

డాక్టర్ టి. ఎస్. మూర్తి, శ్రీ టి. లక్ష్మారెడ్డి, శ్రీ జె. ముత్యాలరెడ్డి, శ్రీ వి. రాజేశ్వరరావు, శ్రీ వి. సాంబశివరావులు పోలీసు కాల్పులను, గృహదహనాలను దోపిడీలను ఖండిస్తూ ఒక సంయుక్త ప్రకటన చేశారు.

వరంగల్‌లో ఎట్టి అవాంఛనీయ సంఘటన జరుగలేదు. వాణిజ్యసంస్థలన్నీ మూసివేసి ఉన్నాయి. పరిస్థితి ప్రశాంతంగా ఉన్నట్లు గోచరిస్తున్నది.

తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెసు సంఘం కార్యదర్శి శ్రీ హయగ్రీవాచారి, ప్రజాసమితి కేంద్ర నాయకులు ఎన్.బి. గిరి, ప్రజాసమితి నాయకులు, శ్రీపురుషోత్తమరావు, శ్రీ టి.లక్ష్మారెడ్డి పి. జనార్దనరెడ్డి పురపాలక సంఘం అధ్యక్షులు శ్రీ పి. ఉమారెడ్డిలు గృహదహనం లూటీలు జరిగిన ప్రాంతాలను సందర్శించారు. బాధితులను పరామర్శించారు. గాయపడిన వారిని పరామర్శించారు. డాక్టర్ వెంకట్రాపుతోసహా అనేక ఆంధ్ర కుటుంబాలు వరంగల్‌ను వదలి వెళ్ళిపోయాయి. వరంగల్ తపాలా కార్యాలయానికి చెందిన పెక్కు మంది సిబ్బంది సెలవు పెట్టి వరంగల్‌నుంచి వెళ్లిపోయారు. (స్వ.సం.)

—:o:—

న్యూఢిల్లీ, జూన్ 7: పశ్చిమ బెంగాల్ [illegible] లో ఏర్పడిన 9 భాషీ సంస్థానాలు ప్రస్తావిక ఎన్నికలు జరుపబడని ఎన్నికల [illegible] నిర్ణయించింది.

తెలంగాణా నాయకులతో రఘురామయ్య చర్చ

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాద్, జూన్ 7: కేంద్రమంత్రి శ్రీ కొత్త రఘురామయ్య నిన్న హైదరాబాద్ వచ్చినప్పటినుండి తెలంగాణా నాయకులు డా. చెన్నారెడ్డి, శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ శ్రీ చొక్కారావు, శ్రీ మూకల రామచంద్రారెడ్డి లను కలుసుకుని సంప్రతింపులు జరుపుతున్నారు.

ఆయన ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డిని, రెవిన్యూమంత్రి శ్రీ వి. బి. రాజును కలుసుకుని చర్చలు జరిపారు. ఆయన దేశీయాంగమంత్రి శ్రీ చవాన్‌ను కూడా కలుసుకున్నారు.

తెలంగాణా సమస్యకు సత్వర పరిష్కారం కనుగొనవలసిన ఆవశ్యకతను గూర్చి ఆయన వివిధ నాయకులకు నచ్చచెప్పారు. పరిష్కారం కనుగొనడంలో ఆలస్యం అయితే ఆంధ్రులకు హాని కష్టం కలుగుతుందని ఆయన వారికి స్పష్టం చేశారు.

గత అయిదు రోజులుగా జరుగుతున్న సంఘటనపట్ల శ్రీ రఘురామయ్య తమ ఆందోళనను ప్రకటించి సంతాపాన్ని వ్యక్తం చేశారు.

శ్రీ చవాన్ రాజధానిలో జరుపనున్నచర్చల దృష్ట్యా ఆందోళన విరమించి వేయాలని కూడా ఆయన తెలంగాణా నాయకులకు నచ్చచెప్పారు.

సమిష్టిగా సమితి ప్రతినిధివర్గం

హైదరాబాద్, జూన్ 7: దేశీయాంగ మంత్రి శ్రీ వై. బి. చవాన్‌ను తెలంగాణా ప్రజాసమితి నాయకులంతా వ్యక్తిగతంగా కాక సమిష్టిగా నేటి సాయంత్రం కలుసుకుంటారు. తమేరకు సమితి కార్యవర్గం నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తున్నది. డాక్టర్ ఎం. చెన్నారెడ్డి ప్రతినిధివర్గానికి అధ్యక్షత వహిస్తారు. కార్యవర్గంవారు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారి యీ ప్రతినిధి వర్గంలో ఉంటారు.

ఇక్కడకు చేరిన వెంటనే డాక్టర్ చెన్నారెడ్డిని కలుసుకోవాలని శ్రీ చవాన్ వాంఛించినట్లు తెలుస్తున్నది.

సమితి ప్రతినిధివర్గం కలుసుకున్న తరువాత కలుసుకొంటామని చెన్నారెడ్డి చెప్పారట.

ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రపతి పాలన

వదంతుల ఖండన

హైదరాబాదు, జూన్ 7: తెలంగాణా ఆందోళనను కేంద్రం కేవలం శాంతి భద్రతల సమస్యగా పరిగణించడం లేదని, రాజకీయ స్థాయిలో పరిష్కారాలు సాధించవలసిన సమస్యగా పరిగణిస్తున్నదని ఇక్కడి అభిజ్ఞ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

తెలంగాణా ఆందోళనకు సంబంధించి—ఆ ప్రాంతంలో ఉద్యోగులనుంచి వినవచ్చే నిజమైన ఫిర్యాదులు, అభివృద్ధి కార్యక్రమాలలో నిర్లక్ష్యం చేశారన్న భావాలు వున్నాయి. అయితే రాజకీయమైన తగాదాలు పరిస్థితిని క్లిష్టం చేశాయని వీరు భావిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రపతి పాలనను విధించడానికి, శాసనసభను తాత్కాలికంగా రద్దుచేయడానికి కేంద్రం యోచిస్తున్నదన్న వదంతులు ఇక్కడ వచ్చిన వార్తలను అభిజ్ఞ వర్గాలు ఖండించాయి.

వెనుకబడినతనం నిర్మూలన తప్పని

భారత్ విషయమై ఇందిరాగాంధి వివరణ

కాబూల్, జూన్ 7: వెనుకబడినతనాన్ని పారద్రోలడానికి భారతదేశం కృషిచేస్తున్నదని భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి పేర్కొన్నారు.

శిబిరాన్ని సందర్శిస్తున్నప్పుడు వేసే ప్రతి అడుగుకూడా కష్టసాధ్యంగా ఉంటుంది. లక్ష్యాన్ని చేరే సందర్భంలో కూడా అంతే. విజయాన్ని పొందే పోరాటాన్ని భారత్ సాగిస్తున్నది.

వివిధ ప్రాంతాలవారి ఆశయాల సిద్ధికోసం చతుర్థ ప్రణాళికకు కొత్త రూపం యివ్వడానికి నిర్ణయం జరిగిందన్నారు.

ఎన్నికల తరువాత పరిస్థితిని ప్రస్తావిస్తూ, వివిధపార్టీలకు ప్రజలకు సేవచేసే అవకాశం లభించిందన్నారు. తమ వాగ్దానాలను చెల్లించుకునే సావకాశం కలిగిందన్నారు. ఈ పరిణామం పార్టీలను మరింత బాధ్యతాయుతమైనవిగా చేస్తున్నదని శ్రీమతి ఇందిరాగాంధి అన్నారు.

విదేశాలలో నివసించే ప్రతిభారతీయుడు తనదేశ రాయబారివంటివారని ఆమె అన్నారు. అతని ప్రవర్తన చాల ముఖ్యమైనదిగా ఆమె పేర్కొన్నారు.

భారత—అఫ్ఘాన్ సంబంధాల పటిష్టం కావించడానికి అఫ్ఘనిస్థాన్‌లో నివసించే భారతీయులు కృషిచేయాలన్నారు.

రెండు లక్షల 22 వేల అఫ్ఘనీలను ప్రధాని జాతీయనిధికి కాబూలులోని భారతీయులు బహూకరించారు.

ఇక్కడి భారతీయుల సమావేశంలో నిన్న ప్రధాని ప్రసంగించారు.

—:o:—

సలాంపూర్‌లో నక్సలైటుల దాడి

హైదరాబాద్, జూన్ 7: వరంగల్ జిల్లా సల్వాయ్ గ్రామంలో లీడీ కంట్రాక్టరు ఇంటిపై 20 మంది నక్సలైటులు బుధవారం దాడి చేశారు. వారు తుపాకులు ధరించారు. రెండు తుపాకులు, ట్రాన్సిస్టర్లు, వస్త్రాలు మొదలయినవి ఎత్తుకు పోయారు అని తెలుస్తున్నది.

నక్సలైటుల వీరవేటకు పోలీసులు గాలింపు జరుపుతున్నారు.

—:o:—

సనత్‌నగర్ కార్మికులచే మంత్రుల కార్లపై రాళ్లు

హైదరాబాదు, జూన్ 7: సనత్‌నగర్ పారిశ్రామిక ఎస్టేటులో నిరవధికంగా సమ్మె చేస్తున్న సుమారు 2000 మంది కార్మికులు, బేగంపేట విమానాశ్రయానికి పురోగింపుగా వచ్చి దేశీయాంగమంత్రి శ్రీ చవాన్ ముందు ప్రదర్శన చేయడానికి ప్రయత్నించారు. కాని పోలీసులు ఆ ప్రాంతంనుంచి బేగంపేట విమానాశ్రయానికి వున్న మార్గాలన్నింటిని బంద్ చేయడంతో వీరి ప్రయత్నం విఫలమైంది. పోలీసులు "బలం" చూపడంతో వారి గుంపు చెల్లా చెదురై పోయింది.

అయితే సుమారు ఒక వందమంది విమానాశ్రయ మార్గం వెంట చేరగలిగారు. ఇద్దరు రాష్ట్ర మంత్రులతో సహా కొందరు ప్రముఖుల కార్లపై రాళ్లు రువ్వినట్లు తెలుస్తున్నది. యు. ఎన్. ఐ.

దేశీయ సాంకేతికపరిజ్ఞానంతో ఎరువుల కర్మాగారాల స్థాపన

స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో పూర్తి ఎరువుల కర్మాగారం నిర్మించే శక్తిని ఇప్పుడు భారత్ సంపాదించింది.

న్యూఢిల్లీ, జూన్ 7:

భారత ఎరువుల సంస్థకు చెందిన ప్రణాళిక, అభివృద్ధి విభాగం ఎరువుల కర్మాగారం స్థాపనకు స్వంత నమూనాను, ఇంజనీరింగ్ పరిజ్ఞానాన్ని రూపొందించడమేకాక, ఎరువుల కర్మాగారానికి అవసరమైన పెక్కు విభాగాలను కూడా రూపొందించింది.

భారత్ ఎరువులసంస్థ నిర్మిస్తున్న దుర్గాపూర్, బరౌని, నామరూప్ ఎరువుల కర్మాగారాల నమూనాలను ఆ సంస్థ అభివృద్ధి విభాగమే రూపొందించి. ఆ సిబ్బంది నిర్మిస్తున్నది. దేశీయ వనరులను గరిష్ఠ స్థాయికి వినియోగించి ఉత్పత్తి నమూనాను రూపొందించారు.

రూర్కేలా ఎరువుల కర్మాగారానికి కావలసిన సత్రజని, కార్బనియం అమోనియం, నైట్రేట్ కర్మాగారాల నమూనాను ఎన్. సి. ఐ. రూపొందించింది. ఆతర్వాత అమోనియా, యూరియా కర్మాగారాల నిర్మాణానికి సాంకేతిక సిబ్బంది కోసం విదేశ సంస్థతో సహకారం కుదుర్చుకొన్నది.

తన స్వంత నమూనావల్ల 1.26 కోట్ల రూపాయల విదేశీమారక ద్రవ్యం ఆదా అయిందని ఎఫ్.సి.ఐ. పేర్కొన్నది. యు.ఎన్.ఐ

ఇండోర్‌లో తిరిగి మతి కలహాలు, గృహదహనాలు

ఇండోర్, జూన్ 7: ఇండోర్‌లో కర్ఫ్యూ అమలులో వున్న పెక్కు ప్రాంతాలలో గతరాత్రి ప్రద్దుపోయిన తర్వాత తిరిగి మత కలహాలు, గృహ దహనాలు చెలరేగినట్లువార్తలు వచ్చాయి.

కరాంఘాట్‌లో ఒక వ్యక్తిని వలుగుతో తీవ్రంగా గాయ పరిచారు కడ్డిపూరాలో ఒక బాలుని పొడిచారు.

మ్యాడివాన్ రోడ్‌లో ఒక సైకిల్ షాపును తగుల బెట్టారు. పెక్కు సైకిళ్లతో సహా షాపు భస్మీపటలమైంది.

తిలక్ విగ్రహం వద్ద రెండు దుకాణాలకు రాడి మూకలు తగుల బెట్టారు. మంటలు మైలు దూరం వరకు కన్పించాయి.

కర్ఫ్యూ నేటి ఉదయం 7 గంటల వరకు ఉన్నది.

సుందరమ్ ఫైనాన్స్‌వారు వాయిదాల పద్ధతిని కొనుగోలుకు ఇంకా అధికంగా పెట్టుబడిని యిస్తున్నారు మీకు

ఇప్పుడు ఫార్గో లేక అశోక్ లేల్యాండ్ కామెట్ ఛాసిస్ కొనడానికి ఆరంభంలో చాలా తక్కువ సొమ్ము కట్టవచ్చు!

ఫార్గో

165" WB 109P6 లారీ ఛాసిస్. ధనసహాయం ఎక్కువ చేయబడింది. రూ. 35000 లు

165" WB 109T (6354 యింజను) లారీ ఛాసిస్ ధనసహాయం ఎక్కువ చేయబడింది రూ. 37000లు

165" WB బస్ ఛాసిస్ (టివియస్ బాడీతో) ధనసహాయం ఎక్కువ చేయబడింది. రూ. 45000 లు

173" PFT ఫుల్ ఫార్వర్డ్ కంట్రోల్ లారీ ఛాసిస్ రూ. 40000 లు



లేల్యాండ్ క్యామెట్

163"WB & 176" WB లారీ ఛాసిస్ ధనసహాయం ఎక్కువ చేయబడింది. రూ. 48000

163" WB & 176" బస్ ఛాసిస్ (టివియస్ బాడీతో) ధనసహాయం ఎక్కువ చేయబడింది. రూ. 52000లు



ఆకర్షణీయమైన షరతులతో పెట్టుబడిని అతి శీఘ్రంగా ఏర్పాటు చేస్తారు. 36 మాసాలలో సొమ్ము తిరిగి చెల్లించవచ్చు

ఆరంభంలో కొద్దిపాటి సొమ్ము చెల్లింపుతోను, సులభ పద్ధతిని తిరిగి చెల్లింపు షరతులతోను మరియు సదరు చెల్లింపులకు దీర్ఘకాలవ్యవధిని సుందరమ్ ఫైనాన్స్‌వారు కల్గిస్తున్నారు. లాభదాయకంగా నిర్వహించుకోడానికి అనుకూలము.

ఫార్గో లేక అశోక్ లేల్యాండ్ కామెట్‌నుగాని కొంటే మీకు సమ్మతమైన పొదుపు కల్గించే బండి వేగాక టివియస్‌వారి విస్తృతమైన సేవా సౌకర్యాలుకూడా అందిస్తాయి.

టివియస్‌ను మీరు నమ్మవచ్చు

TVS

మమ్ము సంప్రదించండి లేక పూర్తి వివరములకు మాకు వ్రాయండి:

సుందరమ్ ఫైనాన్స్ లిమిటెడ్, మద్రాసు

(టివియస్ కంపెనీలకు తెంతిన సంస్థ)

బెల్‌గ్రేడ్, జూన్ 7:

శ్రీ సంజీవరెడ్డి నాయకత్వంలో వచ్చిన భారత పార్లమెంటరీ ప్రతినిధివర్గానికి స్వాగతం చెబుతూ, "బోర్బా దినపత్రిక నిన్న సంపాదకీయం వ్రాసింది.

గంటల పంచాంగం

శ్రీ సౌమ్యనామ సం క్షేత్ర బ. వసంత:

1969 సం. జూన్ 8 ఆదివారం. అది: నవమి: రా. 8.29, ఉ. భా: తె. 4.49, వర్జ్యం: మ. 2.2 మొదలు 3.40 వరకు.

1969 సం. జూన్ 9 సోమవార. సోమ: దశమి: రా. 8.49, రేవతి పూర్తి. వర్జ్యం: సా. 5 24 మొదల 7.5 వరకు.

ఆంధ్రపత్రిక

ఉరుకేయువి యువరించిన
పరమపర యత్రియము తన మనంబునుకుగ దా
పొరులకు నవి పేయుకునికి
పరోపకారము పరమధర్మ పథముల కెల్లన్
(మహాభారతము)

శ్రీ సౌమ్యనామసం. క్షేత్ర. బ. వసంత
ఆదివారం

రాష్ట్రంలో పరిస్థితి

—:o:—

రాష్ట్రంలో పరిస్థితిని సరిదిద్దడానికి అన్ని వర్గాలతో మంతనాలు జరిపి, తెలంగాణా పరిస్థితిని మదింపు చేయడానికి, దేశీయాంగమంత్రి శ్రీ చవాన్ హైదరాబాదుకు వచ్చారు అయితే ఇప్పుడు శ్రీ చవాన్ ఏ యే విషయాలను తిరామదింపుకు పరిశీలనకు విషయాలుగా చేసుకుంటున్నదీ తెలియదు కాని, రాష్ట్రంలో ఇంతకాలం సాగిన పరిస్థితి చూచినవారికి, కొన్ని ముఖ్య విషయాలు గోచరిస్తాయి.

రాష్ట్రంలో అధికప్రాంతం ప్రశాంతంగా ఉంది. తెలంగాణాలో కూడా అధిక ప్రాంతంలో గోల ఏమీ ఇప్పుడు జరుగుతున్నట్లు కన్పించదు వికటమైన పరిస్థితి అంతా జంట నగరాలలోను, వరంగల్లులోను కేంద్రీకృతం అయిఉంది. అక్కడి జరుపబడిన దౌర్జన్యకాండ కనీవినీ ఎరుగనిదిగా ఉంది. పోలీసు కాల్పులను, కర్ఫ్యూ విధింపును, విమర్శిస్తూ ఉన్నవారు ఈజరిగిన దౌర్జన్యకాండను గురించి ఎందుకు మాట్లాడరో, ఎందుకు ఆ దౌర్జన్యాలను ఖండించరో అర్థం కాకుండా ఉంది.

రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్నవారు గాని బయటనున్న నాయకులు గాని, ఏ పార్టీ వారు అయినా సరే, ఈ దౌర్జన్యాలను, మనస్సు విప్పి ఖండించినా జాడ; ఖండిస్తూన్న జాడ కన్పించదు. ఇక్కడ ఎవరి ప్రయోజనాలను వారు చూచుకొని ఈ ఖండనలకు దిగడంలేదు అనుకుందాము; కేంద్రంలోని నాయకులు కూడా శాంతి నెలకొనవలసిన అవసరం వరకూ మాట్లాడి, ఆ శాంతి భంగకారులైన చేతులను ఎందుకు విమర్శించడంలేదో, విమర్శించలేదో అవగతం కావడంలేదు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాంక్షించేవారు ఎవరైనా సరే దౌర్జన్యదర్యలు అంటూ, జరుగుతున్నప్పుడు వానికి కారకులు ఎవరైనా, ఆ దౌర్జన్యాలు ఎందుకుజరిగినా వానిని ఖండించవలసేఉంది. ఈప్రాథమిక ప్రజాస్వామ్య, మర్యాదలు పట్టించుకుని పాటించినవారు ఎవ్వరూ ఈ పరిస్థితి సందర్భంలో కన్పించకపోవడం దేశంయొక్క రాష్ట్రంయొక్క దురదృష్టం అనే చెప్పవలసిఉంది. విచిత్రం ఏమంటే తెలంగాణాకు సంబంధించి అనేకలు తగాదాలుగా పెర్కొనబడుతూ వచ్చిన మిగులు బడులు ముల్కీ నిబంధనలు గురించి ఏమో చేస్తామని కేంద్రం నాయకులు ఇచ్చిన అంతిమ తీరం, ఈ దౌర్జన్యకాండ హైదరాబాదులో అధికం చేయబడింది. కోందరు నాయకులు పరిపాలనా యంత్రాంగాన్ని స్తంభింపచేస్తామని అతి వాతావరణే హెచ్చరికలు ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఉన్నదీ ఉన్న పరిస్థితిలో ఆ పరిస్థితిని తిప్పుకోలేక పోతోంది ఆంధ్ర ఎడిక్ రాజధానిలో ప్రజలకు బ్రతికిడమే కష్టం అయిపోయిన పరిస్థితి ఏర్పడింది. రాష్ట్ర ప్రభుత్వ నాయకులు ఒక్కరుగా ని బయటకు వచ్చి ప్రజలకు ధైర్యం చెప్పినది కన్పించదు. జనంతో ఈ ప్రభుత్వ నాయకులకు సంబంధం తెగిపోయిందా అనిపించే అంతిగా జంటనగరాల పరిస్థితి ప్రవరించింది. ప్రజలకు ప్రభుత్వం ఇంతదూరం అయిపోయిన సందర్భం ఎప్పుడూ లేదు. సామాన్యజనంవిషయం ఏ నాయకుడు పట్టించుకోడం లేదు వారి అవస్థలు వారిని వదలివేశారు. ఈ రకమైన స్థితి ప్రధానమంత్రి అష్టసూత్రి ప్రకటన అనంతరం ఏర్పడింది. అంటే మిగులు బడులు, ముల్కీ నిబంధనలు ఇచ్చట ప్రధానమైన విషయాలు కాదని, తదితీత విషయాలుఏవో కొన్ని ఇచ్చట ఉన్నాయని నిశిదం అవుతూ ఉంది. సామాన్యజనంవిషయం ఏ నాయకుడు పట్టించుకోడం లేదు వారి అవస్థలు వారిని వదలివేశారు. ఈ రకమైన స్థితి ప్రధానమంత్రి అష్టసూత్రి ప్రకటన అనంతరం ఏర్పడింది. అంటే మిగులు బడులు, ముల్కీ నిబంధనలు ఇచ్చట ప్రధానమైన విషయాలు కాదని, తదితీత విషయాలుఏవో కొన్ని ఇచ్చట ఉన్నాయని నిశిదం అవుతూ ఉంది. ఆ విషయాలు గురించి వేరే చెప్పవలసిన అవసరం లేదు. రాష్ట్రంలోని ఉభయవర్గాలు ఈ విషయాని గురించి మాట్లాడటం లేదు; మౌనం దాల్చాయి. వానిని గురించి శ్రీ చవాన్ ఏమి చేస్తారు? చేయగలరు? అన్నదే ఇప్పుడు ప్రశ్న. అంతకంటే ముఖ్యమైన ప్రశ్న ఒకటి ఉంది. ముందు హైదరాబాదులో శాంతిని నెలకొల్పడం, శాంతి భద్రతలను కాపాడటం పట్లా అన్నదే ఆ ప్రశ్న. ఈ శాంతి భద్రతలకు, రాష్ట్రంలో మొత్తం పరిస్థితికి సంబంధం ఉంది.

ఇప్పుడు ఉన్న పద్ధతిలో రాష్ట్ర ప్రభుత్వం అందుకు చాలిందని అనేదేమ కాబట్టి ఈ ప్రభుత్వాన్ని పట్లా రూపు పొందిస్తే అన్ని వర్గాల ప్రజలకు ధైర్యంకలిగి, చయంపోయి, నెమ్మదిగా ఉండగల స్థితి ఏర్పడుతుందో కూడా శ్రీ చవాన్ ఆలోచన చేయవలసిఉంది. శ్రీ చవాన్ 7వ తేదీన జరిపిన, 8, 9 తేదీలలో జరుపనున్న మంతనాలు, శాంతి భద్రతలకు, దౌర్జన్యదర్యలఅంతానికి; ప్రజలు అరచేతుల్లో ప్రాణాలు పెట్టుకుని ఉండవలసినలవసరం లేని నిర్భయ స్థితికి దారితీసి, అటువంటి స్థితిని కాపాడగలిగిన విధంగా రాష్ట్ర ప్రభుత్వం రూపొందగల సితిని ఇప్పుడు శ్రీ చవాన్ సమకూర్చి పెట్టగలిగితే, అప్పుడు ఆయన ఈ యాత్రి సార్థకం అవుతుంది

చచ్చి బ్రతికిన స్త్రీ

హెచ్చార్లు, జూన్ 7: చనిపోయిందని నిర్ధారించిన 18 గంటల తరువాత జీవించిన సంఘటన ఒకటి తెలియచ్చింది. మూడేండ్ల వీధిలో స్పృహ లేకుండా 70 సంవత్సరాలవయస్సుగల స్త్రీ పడిఉంది. పోలీసులు చనిపోయిందని నిర్ధారించారు. పంచాయితి జరిపారు. శవాన్ని లేపివేయడానికి మునిసిపాలిటీకి తెలియజేశారు. పురపాలక సంఘం శానిటరీ సిబ్బంది శవాన్ని శవాల శకటంలో ఉంచింది.

అందులో బతికి కదలిక కూడా ఉంది. శవపరీక్ష గది సమీపంలో ఉంచారు. ఈ సంఘటన ఈ నెల నాలుగవ తేదీన జరిగింది. అయితే తేదీన వారు ఖననం చేయదలచారు. మరు రోజు ఉదయం అక్కడ రోదన వినవచ్చింది. చచ్చింది అనుకున్న వ్యక్తి బతికి ఉంది. డాక్టర్ ఆసుపత్రిలో చేర్చారు. కోలుకుంటున్నది. (స్వ.)

హైదరాబాద్‌లో చవాన్ పర్యటన

(మన విలేకరి తరువాయి)

తెలంగాణా ప్రజాసమితి అధ్యక్షుడు డాక్టర్ చెన్నారెడ్డి, కార్యదర్శి శ్రీ పి. నరసింగరావులో ఎవరి నాయకుడ్వేయగా మీ వాత్రాయానికి రాలేదు.

శ్రీ చవాన్ హైదరాబాద్ పర్యటన మన యుస్తు తమకు ఏరాంటి ఆప్యాయమూ రాలేదని, అధికారయుతంగా తమకు ఎవరూ శుభాకాంక్షలు గురించి చెప్పలేదని, అందుచేత తాము శ్రీ చవాన్‌కు స్వాగతం చెప్పడానికి విమానాశ్రయానికి వచ్చే ప్రశ్నే లేదని సమితి ప్రతినిధి ఒకరు అన్నారు.

ముఖ్యమంత్రి విమానాశ్రయంలో చవాన్‌కు పుష్పమాలాలంకృతుని చేశారు. శ్రీ చవాన్ నేరుగా రాజభవన్‌కు కారులో వెళ్ళారు.

శ్రీ చవాన్ రాకపందర్భంగా ఎలాంటి ప్రమత్తలు వుండబోవని ప్రజాసమితి నిన్న సాయంకాలం ప్రకటించింది.

విమానాశ్రయం నుంచి రాజభవన్‌వరకూ దారిపొడవునా జనం గుంపులు గుంపులుగా నిలబడ్డారు. కొన్నిచోట్ల ప్రత్యేక తెలంగాణా అనుకూల నినాదాలు చేశారు.

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడడం కోసం పోలీసులు విస్తృతమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

శ్రీ చవాన్ నేటి సాయంత్రం 3 గంటలకు మంత్రులందరి తోటి చర్చలు జరపనున్నారు. 5 గంటలకు ప్రజాసమితి అధ్యక్షుడు శ్రీ చెన్నారెడ్డితో మాట్లాడతారు.

తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కొండా లక్ష్మణ్ ఈ మధ్యనూ ఢిల్లీ విమానాశ్రయంలో శ్రీ చవాన్‌తో మాట్లాడినట్లారు. తదితర సాయంత్రం చవాన్‌ను కలుసుకున్నారు. ఇతర నాయకులను కలుసుకునే కార్యక్రమాలు జరిపారు.

దేశీయాంగమంత్రి రాజభవన్‌లో పత్రికా విలేకరులను చూడగానే మీరు చాలా మారినవారని అన్నారు.

మీ రాయబారం విశేషాలను గురించి తెలుపమని చెబుతారా అని అడుగగా "ఇప్పుడు నేను మిత్రులను కలవడానికి, వారితో చర్చించి అభిప్రాయాలు తెలుసుకుని అవగాహన చేసుకోవడానికి వచ్చాను" అని ఆయన సమాధానం చెప్పారు. ఇంకొక వాక్యం చెప్పండి అని మిత్రులను, తెలంగాణా ప్రజాసమితి నాయకులను, అన్ని వర్గాల ప్రజా ప్రతినిధులను కలుసుకుని వారి అభిప్రాయాలు తెలుసుకోడం నా ఉద్దేశం అని చెప్పారు.

అయితే ప్రధాన మంత్రి ఫలానా విధంగా చేయమని మిమ్మల్ని నిర్దేశించి ఇక్కడకు పంపారా అన్న ప్రశ్నకు మీకేమైనా పరిష్కారాన్ని తెచ్చారా అన్న ప్రశ్నకు ఆయన సమాధానం చెప్పడానికి ఇచ్చగించక "నేను నిర్మలమైన మనస్సుతో వచ్చాను" అని చెప్పారు.

శ్రీ చవాన్ వెంట కొంత మంది పత్రికా విలేకరులు కూడా ఢిల్లీనుంచి ఇక్కడకు వచ్చారు.

తెలంగాణా రాజకీయసమస్య

దేశీయాంగ మంత్రి శ్రీ చవాన్ ఈ వేళ బేగంపేట విమానాశ్రయంలో దిగేముందు విమానంలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ హింసాకాండతో సంక్షుభితమైపోయిన ఆంధ్రరాజధానిలో శాంతిని, పునరుద్ధరించడానికి తోడ్పడేందుకు ఒక సున్నితమైన కార్యభారాన్ని నిర్వహించేందుకు తాను ఇక్కడకు వస్తున్నానని చెప్పారు.

ప్రత్యేక తెలంగాణా ఆందోళన సంఘ విద్రోహ శక్తుల ప్రేరేపణతో సాగుతోందన్న వాదనకు శ్రీ చవాన్ అంగీకరించక ఈఅల్లర్లలో ఎవరో కొందరు సంఘ విద్రోహ శక్తులు వుండివుండవచ్చు కాని ఇది రాజకీయమైన సమస్య అన్నారు.

శ్రీ చవాన్‌ను ఇక్కడ కలుసుకోవడానికి ఆహ్వానించబడేవారి పేర్ల జాబితాను తయారు చేస్తున్నారు. వీలయినంత ఎక్కువమంది ప్రతినిధులతో తాను చర్చలు జరపగలనని శ్రీ చవాన్ స్పష్టం చేశారు.

మీరు ఏ విధమైన రాజకీయ పరిష్కారం గురించి ఆలోచిస్తున్నారని విమానంలో విలేఖరులు అడుగగా శ్రీ చవాన్ జవాబు చెప్పలేదు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి పదవి నుంచి వైదొలగడంవల్ల శాంతి పునరుద్ధరణ జరుగుతుందా అని అడుగ్గా అది ఊహా జనితమేనని ఆయన అన్నారు. సమస్యకు సంబంధించిన అందరితోను చర్చలు జరపదలిచానని ఆయన చెప్పారు.

ఆర్థికమైన అవసరాల విషయంలోను, ఉద్యోగాలలో తగినంత ప్రాతినిధ్యం లేని విషయంలోను ప్రజలలో అసంతృప్తి వున్నదని, దీనిని స్వయంగా అవగాహన చేసుకోడానికి తాను ప్రయత్నించగలనని ఆయన తెలిపారు.

దేశీయాంగ మంత్రికి తాము స్వాగతం చెప్పనని, అలా అని ప్రదర్శనలు జరపనని తెలంగాణా ప్రజాసమితి నాయకుడు శ్రీ చెన్నారెడ్డి చేసిన ప్రకటన గురించి అడుగగా తాను డాక్టర్ చెన్నారెడ్డిని కలుసుకోగలనని అభిప్రాయపడ్డారు.

శ్రీశైలం జంటనగరాలలో స్వయంగా పర్యటించి ఇటీవలి అల్లర్లతో గాయపడి ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శిస్తారు.

ఇండోర్, జూన్ 7: శుక్రవారం రాత్రి కర్ఫ్యూ అమలులోవున్న పట్నీపురి, మూడేరి పుర ప్రాంతాలలో కొత్తగా రాళ్ళు రువ్విన సంఘటనలు జరిగినవని, అయితే పోలీసులు వచ్చేటప్పటికి దుండగులు పారిపోయారని తెలుస్తున్నది.

మలేసియా అల్లర్లకు కారణాలు

పట్టిను మలేసియా ఎన్నికల ఫలితాలు వచ్చినవెంటనే మలేసియా రాజధాని కౌలాలంపూర్‌లో జాతిసంబంధమైన అల్లర్లు జరిగాయి. దీనితో పరిస్థితి అనుకోకుండా లేవదీతతో అతి క్లిష్టమైన మలుపు తీసుకున్నది. దీర్ఘకాలంపాటు మలేసియాలో వివిధ జాతులమధ్య సామరస్యం ఉన్నదని నమ్ముతూ వచ్చారు. కాని ఆ సామరస్యం వాటా సున్నితంగా ఉన్నదని, ప్రధాని శ్రీ తుంకు అబ్దుల్ రెహ్మాన్ నాయకత్వంలో దేశాన్ని పరిపాలిస్తున్న అలయన్స్ పార్టీ మిత్రులు ప్రభుత్వం వివిధ జాతులను ఒకటిగా నిలిపి ఉంచలేకపోయిందని అర్థమవుతున్నదని స్పష్టమైంది.

మొదట, ప్రభుత్వం ధైర్యాన్ని కోల్పోవడం వింతగా కనిపిస్తుంది. ప్రభుత్వపార్టీ కొన్ని స్థానాలు పోగొట్టుకున్నప్పటికీ, ఇంత వరకు ప్రజలు దేనిన పోట్లలో ఇంచుమించు నూనానిశీనం సంపాదించుకున్నది (పార్లమెంటులో ప్రభుత్వ పార్టీ మెజారిటీ సంపాదించినప్పటికీ ఇదివరకే కన్నా మెజారిటీ తగ్గింది.) ప్రభుత్వంలోని చైనీస్ పక్షం— మలేసియన్ చైనీస్ సంఘం చిత్తుగా పోడిపోయింది. సహజానికి అదే ప్రభుత్వానికి ఆత్మవిశ్వాసాన్ని పోగొట్టింది. దేశాన్ని పాలిస్తున్న మలేపక్షం (యు. ఎం. ఎన్. ఒ.) కూడా అతిదారుణ పాస్తాలో పోడిపోయింది. పోటర్లు మతాభిమానం చూపించడానికి నిశ్చయించుకున్నట్టు కనబడింది. ఇది నిజానికి ప్రాథమిక సమస్యలవల్ల వారిలో కలిగిన అసలైన అసంతృప్తిని సూచిస్తున్నది. జాతి సమస్యలు వాటంతట అవే పరిష్కారమై పోతాయని తుంకు అనుకున్నట్టు కనబడుతున్నది. ఆ సమస్యలు క్రమేణ ఘోరమైన రూపంలో, వికృతరూపంలో సాక్షాత్కరించాయి.

అలయన్స్ పార్టీ పట్ల ప్రజలకు చాలా కాలంగా అసంతృప్తి పెరుగుతూ వస్తున్నది. ఈ అసంతృప్తి ప్రత్యేకమైన కారణాలు, జాతిసంబంధమైనవని కాని ఆర్థిక సంబంధమైనవని కాని ఉన్నవారికి మాత్రమే పరిమితమయి లేదు. పైపెచ్చు, అలయన్స్ పార్టీ పరిపాలన నిర్వహిస్తున్న ఈ పన్నెండేళ్ళలో పట్టి గతమైన, రాజకీయమైన ప్రశాంతతకు యివ్వబడిన రక్షణలు తొలగిపోతూ రావడం చూసి దేశంలో ఆత్యంత నిస్పృహగా, పక్షపాత బుద్ధి లేకుండా ఆలోచించేవారు విస్తుపోయారు. ప్రభుత్వం నానాజాతుల సమస్యలు, ఆత్మవిశ్వాసం కనబడుతున్నాయి. నిర్లక్ష్యం చేయబడిన రెండు వర్గాలు తూర్పుకోస్తాన వెంబడి నివసిస్తున్న రైతులు, పట్టణాలలోని చైనా క్రూడు ప్రజలు. ప్రభుత్వం ఏళ్ళతరబడి తమను గుర్తించిపోయినందుకు వారు ప్రతీకారం తీర్చుకున్నారు. వీటిని మలేసియా రాష్ట్రాలలో అధిక సంఖ్యాకులైన మలయ్ ప్రజలు ఎన్నికలలో అలయన్స్ పార్టీ అభ్యర్థులను ఓడించారు. వీటిలో కెలాంటన్, పెనాంగ్‌లో అలయన్స్ పార్టీ మిగతా పోట్లలో కన్నా బాగా దెబ్బతిన్నది. కెలాంటన్‌లో మలే జాతివారు, పెనాంగ్‌లో చైనీయులు ఉన్నారు.

మలేసియాలో తన అడుగుజాడల్లో నడుచుకొని రాష్ట్రాలకు ఫెడరల్ పోయం లభిస్తవని అలయన్స్ హెచ్చరించడం పోటర్లకు క్రోధాన్ని ఎక్కువ చేసింది. రాష్ట్రస్థాయిలో అధికారాన్ని సంపాదించుకున్న ప్రతిపక్షాలకు, కౌలాలంపూర్ నుంచి ఎటువంటి అధికారాన్ని పోయం రాదని ఇచ్చితంగా చెప్పుకోవచ్చును.

పెనాంగ్ విషయానికి వస్తే, అలయన్స్ పార్టీ ఆ రాష్ట్రంపై ఆధిపత్యం వహించినా ఎప్పుడూ కూడా ఆ రాష్ట్రానికి అదనపు స్థితిని తొలగించే ఆర్థిక చర్యలను తీసుకోలేదు. వ్యవసాయ రేవు ప్రతిపత్తిపోవడంతో నిరుద్యోగుల సంఖ్య పెరిగిపోయింది. ఉద్యోగాలు దొరుకుతున్నవి జనాభాలో నూటికి ఇరవై వంతుల మంది చొప్పున నిరుద్యోగులని మనమూగా ఉంటుంది. ప్రజల స్థితిని బాగుపరచడానికి అనేక పథకాలను చేసుకున్నారు. ప్రభుత్వానికి ఇది అభిమానపథకాలు. వీటిలో దేశంలోని ప్రధాన ప్రాంతంతో కలిపే వంతెనను నిర్మించడం, ఒక కొత్త ఓడరేవు ప్రదేశాన్ని ఇతర ప్రదేశాలతో కలిపే తూర్పు—పడమర రోడ్డును నిర్మించడం, కొత్త విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించడం, విశ్వవిద్యాలయం విస్తారంగా ఆర్థికంగా ఒక కొండ రోడ్డును నిర్మించడం వంటివి ఉన్నాయి. ఈ పథకాలన్నీ చిత్రంగా ఒకమూల పడటమో లేక మొగపడటమో జరిగింది.

ఇదివరలో పోయం కావాలని పెనాంగ్ ఎన్నికల్లో అభ్యర్థన చేసినప్పటికీ కౌలాలంపూర్ అధికారులు పోయం యిస్తామనగా ప్రభుత్వం వారి మార్గాన్ని అనుసరించి, ఇతర పార్టీలను త్రోసిరాజంటే తప్ప తాము పోయభూతి చూపించడం కల్ల అని హెచ్చరించారు. పెనాంగ్ పురపాలక సంఘంలో పిటీ కౌన్సిలర్‌ను నన్నిందు: చేయడం ఈ అభిప్రాయాన్ని బలపరిచింది.

పెనాంగ్ జనాభాలో చైనీయులు విస్తారంగా ఉన్నారు. దేశంలోకెల్లా ధనవంతులైన చైనీయులలో అనేకులు ఈ ఓటర్లే ఉంటారు. అయినప్పటికీ వారు, ప్రభుత్వ అలయన్స్ పార్టీలో చైనా వ్యాపారుల శ్రేయస్సుకు పాటుపడే మలేసియన్ చైనీస్ సంఘం వారు తాము చెప్పే మాటలు వినిపించుకునేటట్లు చేయలేకపోయారు.

[illegible] కెలాంటన్‌లోని మలేరైతులు, [illegible] ఉన్నారు. మలేలు పడిపోయినప్పటికీ [illegible] కౌలాలంపూర్‌లోని ప్రభుత్వంయొక్క [illegible] వారు శంకిస్తున్నారు. కొద్దిమంది ప్రయోజనం కొరకు ప్రభుత్వం చైనా వ్యాపారులతో ఒక ఒప్పందం చేసుకున్నట్టు వారికి అనిపిస్తున్నది. జాతివాదంతో కూడిన పాన్ మలేసియన్ ఇస్లామిక్‌పార్టీ (పి. ఎం. ఐ. పి.) ఇదివరలో విభక్త ఓటర్లనుకు ప్రదర్శించింది. ఈ పార్టీ రాష్ట్ర ప్రభుత్వంపై ఆధిపత్యాన్ని సంపాదిస్తున్నది. అందువల్ల ఈ పార్టీకి ఇప్పుడు కౌలాలంపూర్‌లో జరుగుతున్న విషయాలతో తనకు ఎప్పటి మాదిరిగానే విశేష సంబంధం లేదని అనిపిస్తూ ఉండవచ్చును.

నకలజాతుల వోటర్లతో సంబంధాలు లేకపోవడం వల్ల అలయన్స్‌పార్టీ, ధైర్యంలోకోల్పడం వల్ల ఎంత తక్కువ తిన్నదో అంత తెల్పుతున్నది. ప్రభుత్వం ఓటాసాంతంతో చర్యలు తీసుకున్నది. దేశంలో ఇప్పుడెవరూ పెద్ద పెట్టున తమకు సుద్దతా ఇవ్వడంలేదని ప్రభుత్వం తెలుసుకున్నది. తుంకు రవుర్భాగ్యం ఏమిటంటే ఆయనను సుప్రభుత్వానికల వ్యక్తిగా అంతా గుర్తించినప్పటికీ, మలేసియా సమస్యలు ఏర్పాటు చేయబడినవాటినుంచి ఆయన విధానాలు ఆయన అంటే అయిష్టాన్ని కలిగించడమే తప్పించి ఆయనకు ఎటువంటి మేలు చేయకపోయాయి. పెద్ద సమస్యలు ఏర్పడిన నాటినుండి తలెత్తిన సమస్యను గుర్తించడానికి కౌలాలంపూర్‌లోని పాలనా దక్షతస్థాయి సదా తక్కువగా ఉంటున్నది.

ఎన్నికల తరువాత వ్యవధిలో కౌలాలంపూర్‌లో అల్లర్లు ప్రారంభం అయినాయి. ఇవి కుతంత్రం మలేసియా ప్రతిపక్షాలవనరాలను మరుగుపరిచాయి. ఈ అవకాశాలలో అన్నిటి కన్నా అత్యవసరమైనది నాయకత్వానికి సంబంధించినది. తాతలనాటి పాతపద్ధతి, సింగపూర్‌లో తలెత్తుతున్న మరుకైన పద్ధతులతో పోలిస్తే ఎంతో బలహీనంగా ఉన్నది. తనపద్ధతి త్వరగా చెయ్యదాటిపోతున్న పరిస్థితిని ఎంత మాత్రం తట్టుకోలేదు. అంతేకాదు ప్రధానంగా యువకులు, అక్షరాస్యులు అన్ని విషయాలు తెలిసిన వోటర్ల ఆశయాలను అది తీర్చలేదు.

వీధుల్లో అల్లర్లు చేయడంద్వారానో, అలయన్స్‌పార్టీకి వోట్ల ద్వారా సరైన తెల్పడంద్వారానో మలేసియా ప్రజలు చాలాకాలం మూలపడేసి ఉంచిన సమస్యలను దృష్టికి తెస్తున్నారు. అదలాఉండగా కౌలాలంపూర్‌లో ప్రభుత్వపు నాయకులు చేసిన ప్రకటనలు, వారికి వాస్తవ విషయాలు బాగా తెలియవని తైట పెట్టాయి.

(పోరం వరల్డ్ ఫీచర్స్)

లేఖలు

గమనకు భూములు

అన్న,

యర్లగడ్డం తాలూకాలో 110 గ్రామాలు సెటిల్‌మెంటు అయిన గ్రామాలు కలవు. ఆర్. వోబురం తాలూకాలో మిగతా అర్హ లభించిన ఉన్న గ్రామాలు కలవు 1. దేవీపట్టణం, 2. పూడిపల్లి, 3. దండగి వోట్టుమంచి గుర్తించబడిన స్వేచ్ఛగా కలవు కొన్ని కొన్ని గ్రామాలలో ఉండి ఉన్నవి.

పదుగు గ్రామాలలో కొన్ని తరగట్టిన, కల్పనిర్మాణాలు చాలా ఎక్కువగా ఉండి ఉన్నవి. దాదాపు కట్టిన గడాలు కూలుతూ ఉన్నవి. ఇప్పటి కొండజాతుల వారికి 5 ఎకరములు చొప్పున గ్రామ పరిధి క్రమములో పట్టాలు ఇచ్చుచున్నారు. కొన్ని గ్రామాలలో గడాలు పరిధిలో ఎక్కువగా ఉండటం వల్ల 5 ఎకరములు ఇచ్చుటకు కూడా కుదిరి ఉన్నది. అలాంటి గ్రామాలలో పది ఎకరముల చొప్పున కొండజాతివారికి పట్టాలు ఇచ్చుచూ మిగిలిన గడాలు, పదరు గ్రామములో స్థిరనివాసానికు వోటుగాను, ఉన్నటువంటి మెట్టదాన ప్రాంతాల సమస్యల కు రేకి 10 సం. కు ప్రభుత్వమువారు కౌలుకు ఇచ్చిన లతికాపరోత్పత్తి లేక కూడా అభివృద్ధియున్నూ, ప్రభుత్వమువారు రెవెన్యూను పెరుగును. అందుచేత వీరిస్థితి ప్రాంతములో స్థిరనివాసమగా ఉన్న వైదిక ప్రాంతాలవారికిన్నీ ఉపాధి కల్పించిన వారగుదురు. ప్రభుత్వమువారు నెలకొనే [illegible] తీసుకోగలందులకు కోరుచున్నాము.

జగ్గంపేట కారం బాపన్నదొర
మాజీ శాసనసభ్యుడు.

కంభంలో నీజీ ఎద్దడి

అయ్య,

కంభము (కర్నూలుజిల్లా) గ్రామ ప్రజలు నుమారు పదిహేనుంటి గంటల సేపు లోతుగా తీవ్రమగు నీటి ఎద్దడితో బక్కిరి బాధపడుచున్నారు. "పదరంజ్యు చెరువు నకర పర్వమునకు లేక. పూర్తిగా ఎండిపోయినది. భావులలో ఊటలు కూడా సన్నగిల్లినవి. చెరువులోని ఈ గ్రామ బావులకు ఊట ఆధారము. ప్రస్తుతము ప్రభుత్వము నీటి కొరకు నివారించుటకు, భావులలోని పూడికలు తీయించుట భావులను లోతు చేయించుట బోరుబావులు వేయించుట చేపట్టినది. కాని గ్రామ చెరువు నీరు లేకుండ పంపిణీకు ప్రయోజనకరమగుచు ఉన్నవి. గ్రామ ప్రజలు నీటికొరకు రాత్రిపగళ్లు తాలా ఇబ్బందిపడుచున్నారు.

కావున ప్రభుత్వమువారు నీటి ఎద్దడిని నివారించుటకు, సర్వరోగ నిర్మూలన కాని లేదా తారీద్వారాలకాని నీటిని సప్లయి చేయడానికి దిగ కోరుచున్నాను.

కంభము సంగిశెట్టి లక్ష్మీనారాయణ,
లాయర్.

ఇంటిగ్రేటెడ్ సిలబస్

అయ్య,

1968—69 సం. లో తెలంగాణా ఉద్యమం రాష్ట్రమంతటా విద్యా సంస్థలు నుమారు ఒక రోజులు లేదా రెండు రోజులు మూసివేయబడి ఉండటంచే, విద్యార్థులకు భారమైన ఇంటిగ్రేటెడ్ సిలబస్సును, ఉపాధ్యాయులు పనులు మరుగా బోధించు అవకాశములు లేకపోవుట చేతనూ, 8, 9 తరగతుల విద్యార్థులకు పరీక్షా విధానము కూడా మారుట చేతనూ పెక్కు పాఠశాలలో నూటికి 50 మంది ప్రస్తుత ప్రమోషను నిబంధనల ప్రకారము కృతార్థులు కానట్లు ప్రకటించబడిన పరీక్షా ఫలితములను బట్టి తెలియుచున్నది. విద్యార్థుల తల్లిదండ్రులు నిస్పృహ చెందుచున్నారు. పాఠశాలలోని విద్యార్థుల సంఖ్య అందోళన చెందుచున్నారు. తప్పిపోయిన పేద విద్యార్థులు తిరిగి చదువుటకు అనేక న్యాయప్రయాసలకు లోనగుదురు. అల్ప సంఖ్యలో నున్న అక్షరాస్యులు అనేక సంఖ్యలోనిరక్షరాస్యులై, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఆదరణ కృషి చేయుచున్న ఈ తరుణంలో, భావి పౌరుల అభివృద్ధిని గమనించి ప్రభుత్వము విద్యార్థులమీద్దగ్గరకు ప్రతి అంశంలోను కనీసము రీ మార్కులు లేదా (ఆపలులోనున్న నిబంధనను సడలించి తగ్గించి, పెద్ద సంఖ్యలో విద్యార్థులమీద్దగ్గరకు లగునట్లుగా పాఠశాలాధికారులకు ఉత్తర్వులు జారీచేయు ప్రార్థన.

కూచిపూడి, లకమవల్లి వెంకటేశ్వరరావు
కూచిపూడి (ఆంధ్రదేశ విద్యార్థుల సంఘ
ఆంధ్రులు సంఘాధ్యక్షుడు.

బర్మాలో ప్రజాస్వామ్యప్రభుత్వం ఏర్పాటుకు నెవిన్ తిరస్కృతి

మాజీ ప్రధాని ఊను ప్రతిపాదన త్రోసివేత

రంగూన్, జూన్ 7:

బర్మాలో తిరిగి పార్లమెంటరీ ప్రజాస్వామ్యం నెలకొల్పాలని మాజీ ప్రధాని ఊను చేసిన ప్రతిపాదనను జనరల్ నెవిన్ తిరస్కరించారు

జనరల్ నెవిన్‌ను బర్మా అధ్యక్షులుగా కొనసాగాలని ఊను తమ ప్రతిపాదనలో కోరారు. ఈ ప్రతిపాదన ఫిబ్రవరి 2 తేదీన జనరల్ నెవిన్‌కు అందజేయబడి ఆ సోమవారం తిరస్కరించబడింది కాని నిన్న మాత్రమే ఈ విషయం అధికారంగా వెల్లడి చేయబడింది.

దేశపు పాలనాధికారాలు తమకు అప్పగించవలసిందని, అలా చేస్తే జనరల్ నెవిన్‌ను కార్యనిర్వాహకాధికారాలుగల అధ్యక్షునిగా ఎన్నుకోవడానికి అవసరమైన చట్టాలు చేయడానికి పార్లమెంటును సమావేశపర్చడం తమకు సాధ్యమవుతుందని ఊను తమ ప్రతిపాదనలో వివరించారు.

ఆ తర్వాత సైనికాధికారులు, రాజకీయ పక్షాలు, జాతీయ వర్గాల ప్రతినిధులతో ఆయన జాతీయ ప్రభుత్వాన్ని ఏర్పరచవచ్చునని ఊను సూచించారు.

దేశం పతనోన్ముఖమవుతున్నదని, అందువల్ల జాతీయ ప్రభుత్వం అత్యవసరమని ఊను తమ ప్రతిపాదనలో పేర్కొన్నారు.

విజయవాడ రోటరీ క్లబ్ ఆధ్వర్యాన 9వ తేదీ సాయంత్రం 6—30 గంటలకు రోటరీ ఆడిటోరియంలో ప్రొఫెసర్ హెన్రీ కిల్మర్ ప్రసంగిస్తారు.

దినఫలం

మాతంగ వ్యవహారాలకు: జూన్ 8 ఆదివారం—రాత్రి గం 8.29 వరకు తిథి మంచిదికాదు. తరువాత మంచిది. నక్షత్రం మంచిది. 9 సోమవారం—మంచిది.

(ప్రయాణాలకు: జూన్ 8 ఆదివారం—రాత్రి గం 8.29 వరకు తిథి మంచిదికాదు. తరువాత మంచిది. నక్షత్రం సామాన్యం. స్థిరయోగం సామాన్యం.) 9 సోమవారం—తిథి మంచిది. నక్షత్రం మంచిది. (మాతంగయోగం మంచిది.)

(వర్జ్యమును, దుర్ముహూర్తమును గమనించవలెను.)

జన్మదినఫలం: జూన్8— ఈ సంవత్సరం వృత్తివ్యాపారాల్లో ప్రయాసమీది ప్రయోజనం మందగతిని కాగల పరిస్థితి తరచుగా యేర్పడు తుంది. కొంత మంది వ్

ఆంధ్ర సాంస్కృతిక సమితివారు చిట్టిగారి అధ్యక్షతన పురపాలక సంఘ అధ్యక్షులు, ఉపాధ్యక్షులకు సన్మానము చేసిన సందర్భపు చిత్రం. ఈ చిత్రంలో శ్రీ కోటేశ్వరరావు, పురపాలక సంఘ ఉపాధ్యక్షులు శ్రీ శ్రీ సుబ్బారాయుడు శ్రీ ఎన్. రామారావు, పురపాలక సంఘ అధ్యక్షులు శ్రీ పూర్ణచంద్రరావు, చిట్టి, నాయుడుగారలు ఉన్నారు.

సైగాన్‌లో మిశ్రమ ప్రభుత్వం

అమెరికా విముఖత : రోజర్స్ స్పష్టీకరణ

వాషింగ్టన్, జూన్ 7 : దక్షిణ వియత్నామ్‌లో సంకీర్ణ ప్రభుత్వాన్ని నిర్వాటు చేయాలని కమ్యూనిస్టులు చేస్తున్న ప్రతిపాదనను అమెరికా అంగీకరించబోదని అమెరికా విదేశాంగ మంత్రి విలియమ్ రోజర్స్ మొన్న శుక్రవార పత్రికల వారితో మాట్లాడుతూ చెప్పారు.

ఈ ప్రతిపాదనను అంగీకరిస్తే వ్రమత్త సైగాన్ ప్రభుత్వంపై దాడి చేయడంపై, గందరగోళాన్ని సృష్టించడం, కమ్యూనిస్టుల ప్రభుత్వం ఏర్పాటుకుమార్గం సుగమం చేయడమే కాగలదని ఆయన అన్నారు.

అలా కాక దేశంలోస్వేచ్ఛగా ఎన్నికలు జరిగి కొంతమంది కమ్యూనిస్టులు ఎన్నికైతే నిక్సన్‌కు, థీయుకు అభ్యంతరం లేదన్నారు.

లాటిన్ అమెరికా దేశాలలో అమెరికా పట్ల వ్యతిరేక భావం పెరగడం దురదృష్టకరమని గవర్నర్ నెల్సన్ రాక్‌ఫెల్లర్ ఈదేశాలలో పర్యటించినప్పుడు ప్రజలు అమెరికా వ్యతిరేక ప్రదర్శనలు జరిపారని రోజర్స్ పేర్కొన్నారు.

———:o:———

న్యూఢిల్లీ, జూన్ 7 : మహాత్మా గాంధి శత జయంతి సందర్భంగా నవైక్య ఆలిండియా బ్లిక్ ఒక తపాళ బిళ్లను విడుదల చేయనున్నది.

ఈ తపాలా బిళ్లపై హిందీ, ఇంగ్లీషు, అరబిక్ భాషలుంటాయి. రెండు వయిస్టర్ల విలువైన ఈ స్టాంపులు 25 లక్షలు అచ్చు చేస్తారు.

సహకార చట్టాలకు ప్రత్యేక సవరణలు

ఋణాల వసూలు విధానం సులభం చేయాలని శ్రీ గురుపాదస్వామి వివరణ

న్యూఢిల్లీ, జూన్ 7 : ఋణాలు తిరిగి రాబట్టుకొనటానికి సంబంధించిన విధానాన్ని సులభతరం చేయటానికి సహకార చట్టాలకు అవసరమయిన ప్రత్యేక సవరణలను తేవే విషయమై అత్యవసరంగా పరిశీలించాలని కేంద్ర సహకారఅభివృద్ధి, సహకారశాఖ సహాయ మంత్రి శ్రీ ఎస్. ఎస్. గురుపాదస్వామి నిన్న శుక్రవారం పేర్కొన్నారు.

సహకార సంఘాల రిజిస్ట్రార్ల రెండు రోజుల సమావేశాన్ని కేంద్రమంత్రి ప్రారంభించ్తూ, కావాలని ఋణాల చెల్లింపు ఎగ్గొట్టే వారిపై చట్టసంబంధమైన చర్యలు కఠినమైన చర్యలు తీసుకొనటం అవసరమని నొక్కిచెప్పారు.

ఋణాలు తిరిగి రాబట్టుకొనడంపై వసూళ్ల సహకార పరపతి వ్యవస్థ సక్రమంగా పని చేయడం ఆధారపడి వున్నదని అన్నారు. ప్రాథమిక పరపతి సంఘాస్థాయిలో ఎప్పుడో చెల్లించవలసిన ఋణాలను, అప్పటికి చెల్లించుటకు గడువు సరిగా పూర్తి అవడం జరిగిన ఋణాలకు నిష్పత్తి 1960—61 లో 20 శాతంనుంచి 1966—67 లో 34 శాతానికి పెరిగింది. దేశంలో అన్ని ప్రాంతాలనుంచి సహకార సంఘాల రిజిస్ట్రార్లు ఈ సమావేశానికి హాజరవుతున్నారు.

సహకార సంఘాలలో స్వార్థప్రయోజన వరుల సమస్య, స్వల్పకాలిక మధ్యకాలిక పరపతి, భూమిఅభివృద్ధి బ్యాంకులు సహకార మార్కెటింగ్, సహకార వస్త్రాలు సహకారవిద్య మున్నగు విషయాలను ఈ సమావేశంలో చర్చిస్తారు.

1960—61 లో సహకార సంఘాలు సంపాదించిన స్వల్ప, మధ్యకాలిక ఋణాలు రు. 202 కోట్లుకాగా 1967—68 లో ఇవి రు. 400 కోట్లకు పెరిగింది. 1973—74వాటి రు. 750 కోట్లకు పెరగగలదని శ్రీ గురుపాదస్వామి తెలియజేశారు.

భూమిపై యాజమాన్యం సమానంగా లేకపోవటం, కవులుదార్లకు తగుభద్రత లేకపోవడంమూలాన ఉత్పత్తికి దోహదం చేసే పరపతిని, ఎక్కువమంది సన్నకారు రైతులకు అందజేయుటకు అవకాశం లేకుండా వున్నదని శ్రీ గురుపాదస్వామి తెలియజేశారు.

———:o:———

రైల్వేల సరకుల రవాణా ఆదాయం పెరుగుదల

మంత్రి రామ్‌సుభాగ్‌సింగ్ వివరణ

న్యూఢిల్లీ, జూన్ 7 : 1968—69 లో రైల్వేల సరకుల రవాణా పెరుగుదలవల్ల కనవచ్చిన ఆదాయం పెరుగుదల వ్రమత్త సంవత్సరంలో కూడా కొనసాగుతున్నదని రైల్వేల మంత్రి డాక్టర్ రామ్‌సుభాగ్‌సింగ్ నిన్న శుక్రవార పత్రికా విలేకరుల గోష్ఠిలో తెలియజేశారు.

ఏప్రిల్‌లో అదనంగా 7 లక్షల 90 వేల టన్నుల సరకులు రైల్వేలు రవాణా చేసినవని, మేనెలలో దక్షిణాదిలో రైలుమార్గానికి గండ్లుపడి రాకపోకలకు అంతరాయం కలిగినా 10 లక్షల టన్నులదాకా అదనంగా వస్తువుల రవాణా జరిగినట్లు అంచనా వేయబడిందని ఆయన చెప్పారు.

విశేషంగా పండిన రాబీపంట రవాణాకు కేంద్ర ఆహారమంత్రిత్వశాఖతో సంప్రతించి పథకాలు రూపొందించడం జరిగిందని ఆయన అన్నారు. 1969 మేనెలలో పంజాబ్, హర్యానా స్టేషన్లనుంచి 18310 బ్రాడ్‌గేజి వ్యాగన్లు, 1451 మీటర్‌గేజి వ్యాగన్లతో ఆహారధాన్యాల రవాణా జరిగిందన్నారు. మే, జూన్, జూలై మాసాలకు ఆహారసంబంధ వేసిన ఆహారధాన్యాల రవాణా అంచనాలో 41 శాతం అప్పుడేపూర్తి అయిందన్నారు. మే 25 వ తేదీ ఒక్కరోజు 1451 బ్రాడ్‌గేజి, మీటర్‌గేజి వ్యాగన్లలో ఆహారధాన్యాల రవాణా జరిగిందని చెప్పారు. ఒక్కరోజులో ఇంతఎక్కువ స్థాయిలో 'లోడింగ్' జరగడం ఇదేనన్నారు.

కలకత్తా, మద్రాసు, కలకత్తా, బొంబాయిలమధ్య తక్కువ స్థాయిలో సరకులరవాణా చేసేవారికి నూతన పథకాన్ని ఈనెలనుంచి ప్రవేశపెట్టినట్లు రైల్వేమంత్రి వెల్లడించారు.

రైల్వేలకు కలుగుతున్న నష్టాన్ని గురించి అరుణ ప్రస్తావిస్తూ, రైల్వేల నిర్వహణలో సహకరించవలసిందిగా రాష్ట్రప్రభుత్వాలకు, రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేసినప్పటికీ, ప్రతిచోట రైళ్లపై రాళ్లరువ్వడం వంటి చర్యలు జరుగుతున్నవన్నారు.

మహారాష్ట్రలో జరిగిన ఆందోళనవల్ల రైళ్లకు 17—79 లక్షల రూపాయల మేరకు నష్టమయిందని, తెలంగాణా ఆందోళనవల్ల 1.54 లక్షల రూపాయల నష్టి వచ్చిందని మరియుండన్నారు. గత ఏప్రిల్‌లో బెంగాల్ బంద్‌వల్ల 26 వేల వాగన్లు తూర్పు, ఆగ్నేయ, ఈశాన్య రైల్వేలలో నిలిచిపోయినవని, 3 వేల వాగన్లు దెబ్బతిన్నవన్నారు. సరకుల రవాణాద్వారా లభించవలసిన 10 లక్షల రూపాయల ఆదాయం ఈ బంద్‌వల్ల నష్టమయిందన్నారు.

రైల్వే నష్టంలో పై స్థాయిలోగాని, క్రిందిస్థాయిలోగాని పర్సీను పెంపొందించరాదన్న నిర్ణయాన్ని రైల్వేశాఖ తీసుకున్నట్టు మంత్రి తెలిపారు. తాను కమ్యూనిజేషన్ మంత్రిగా వున్నప్పుడు ఆ విభాగంలో ఇదే విధానం రూపొందించానని, ఇప్పుడు ఇక్కడ కూడా ఇదేవిధానం అమలు జరుపుతున్నానని, దీనివల్ల యువకులకు ప్రమోషన్లకు అవకాశాలు అవకాశాలు కలుగుతాయని ఆయన చెప్పారు.

రైల్వేసిబ్బందికి రావలసిన నష్టపరిహారం, పెన్షన్ చెల్లింపు విషయాలు మూడుమాసాల వ్యవధిలో పరిష్కారం కావాలని కూడా తాను ఆదేశించానన్నారు.

———:o:———

తెలంగాణా ఆందోళన రాష్ట్ర సంబంధమైనది

డాక్టర్ వి.కె.ఆర్.వి.రావు వివరణ

కొట్టాయం జూన్ 7 : తెలంగాణా ఉద్యమాన్ని కేంద్రం శ్రద్ధగా పరిశీలిస్తున్నదని కేంద్ర విద్యామంత్రి డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు ఇక్కడ పేర్కొన్నారు. తెలంగాణా ఆందోళన ఆ రాష్ట్రానికి సంబంధించిన ఉద్రిక్తపరిస్థితి.

ఉద్యోగాల విషయమై ఏకాభిప్రాయం సాధించి చూడవలసిన అవసరం గలదని డాక్టర్ రావు చెప్పారు.

దేశంలో శాంతియుత వాతావరణం ఏర్పడాలని, ప్రజలు సర్వీసులు తమ కార్యకలాపాలు కొనసాగించుకోగలగాలని ఆయన పేర్కొన్నారు.

దేశంలో శాంతి నెలకొనే విధంగా చూడటం అందరి కర్తవ్యం.

ఇబ్బందులు లేనిదేమీ లేదు. ఎక్కువజనాభా గల దేశంలో అనంతప్రశ్న ఉంటుంది. అయితే తమ సమస్యల సాధన బాధకలను శాంతియుతంగా వ్యక్తపరచాలని ఆయన కోరారు. ఉత్పత్తి తెచ్చుతే విధంగా ఉండరాదన్నారు.

———:o:———

వివాహం

శ్రీ పర్వతనేని భూషయ్య కుమారుడు, యువ, పిక్చర్సు నిర్మాతలు శ్రీ పుల్లిభార్గవ రావుకు వేంగి గ్రామవాస్తవ్యులు శ్రీ యార్లగడ్డ వీరరాజా కుమార్తె వి. సి. ఇందిర ప్రథమ విజయవాడ రైల్వేస్టేషనులో వైభవంగా వివాహం జరిగింది. పలువురు పెద్దలు, సినీపరిశ్రమప్రముఖులు బంధువులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

ఆదాయం పన్ను పద్ధతి సవరణ

1969 పన్నుల చట్టాల సవరణ బిల్లులో కొన్ని ప్రతిపాదనలు గెజెట్‌లో ప్రచురణ

న్యూఢిల్లీ, జూన్ 7 : 1961 ఆదాయం పన్నుచట్టాన్ని, 1957 సంపద పన్నుచట్టాన్ని, 1958 బహుమతి పన్ను చట్టాన్ని సంపేల అధికారాలు [illegible] ముఖ్య ప్రతిపాదికి సవరించడానికి ఉద్దేశించిన ప్రతిపాదనలను 1969 పన్నుల చట్టాల సవరణ బిల్లులో పొందుపరచారు. ఈ ప్రతిపాదనలను భారత అధికారిక గెజెట్‌లో ప్రచురించారు.

కేంద్ర ప్రత్యక్ష పన్నులకు సంబంధించి పరిపాలనా సంస్కరణలు సంబంధించిన విషయములను, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ, భూతలింగం కమిటీల నివేదికలను పరిశీలించి, అవసరమగు, ఈ ప్రతిపాదనలను రూపొందించారు.

దీనిలో పేర్కొన్న అంశాల విషయంలో సవరణలు తలపెట్టారు. 1. ఆదాయం పన్ను చట్టం, దానికి సంబంధించిన చట్టాలలోని కొన్ని నిబంధనలను హేతుబద్ధం చేయడానికి పన్ను మదింపు, వసూలు పద్ధతిని సులభతరం చేయడానికి చర్యలు తీసుకుంటారు. సవరించబడిన పన్ను మదింపు పద్ధతి ప్రకారం పన్ను చెల్లింపుదారులు అదనపు లాభపన్నుల అంశాల విషయంలోనూ, బహుమతుల విషయంలోనూ, తగినంతగా వివరాలు లేని కేసులు పెక్కింటిలో గతంలో లేనే పన్ను చెల్లింపుదారుని పిలిచి, సాక్ష్యం తీసుకోవాల్సిన పని లేకుండా నిలువులేని చర్యలతో పన్ను మదింపు చేయడానికి వీలవుతుంది. ఆయా వ్యయాల లెక్కల ప్రాతిపదికగా పై విధంగా జరిపే మదింపు ఖరారు అవుతుంది. అయితే అసలు మదింపు అసంపూర్తిగా, అసమగ్రంగా, అసంబద్ధంగా ఉన్నట్లు కనుగొన్నట్లయితే, సమర్థనీయ పరిశీలన కారణపరిస్థితి అయిన రెండేళ్ల కాలంలో పన్ను చెల్లింపుదారుని వారం పన్ను సాక్ష్యం సేకరించి ఈ మదింపును మరి కొంత పరిశీలిస్తారు.

భారతదేశంలో వున్నత ప్రచురణను ప్రోత్సహించడం కోసం వున్నత ప్రచురణ పరిశ్రమవారు 1970—71 నుంచి 1974—75 వరకు గల అయిదు మదింపు సంవత్సరాల కాలంలో పన్ను చేయదగు ఈ ఆదాయాన్ని లెక్క వేసేటప్పుడు ఆ పరిశ్రమ లాభాలలో 20 శాతం మేరకు మినహాయింపు ఇస్తారు.

భూమిశిస్తు క్రిందకు స్థానిక పన్నుల క్రిందకురాని స్థానికుల సమస్యల భూముల మూలంగా వచ్చే ఆదాయంపై పన్ను విధించడానికి వీలుగా వ్యవసాయ సంపద పరిమితిని విస్తృతం చేశారు. కొండజరియలు, అడవుల కంటోన్మెంటు ఇతర ప్రాంతాలలోని భూములు దీని క్రిందకు వస్తాయి. శాశ్వతమైన భవనాలు రుగ్మత మూలంగా బాధపడే స్థానిక నివాస వ్యక్తుల విషయంలో పన్నువేయదగువారి ఆదాయాన్ని లెక్కించేటప్పుడు 2 వేల రూపాయలు మినహాయింపు ఇస్తారు.

వోలు ఇచ్చిన దరిమిలా ఆయా వ్యయాల లెక్కలను, ఇతర పత్రాలను అధికారులకు అందజేయడంలో విఫలమైనవారికి మదింపు ప్రక్రియలో శిక్షలు విధించడానికి వీలుగా చర్యలు ప్రతిపాదించారు.

ఇలా వైఫల్యం చెందినవారికిచ్చిపుట చట్టం క్రింద రోజుకు పది రూపాయల జుల్మానా విధిస్తున్నారు. కొత్త పద్ధతి ప్రకారం రోజుకు పది రూపాయల జుల్మానాతోపాటు ఆరు నెలల కఠిన జైలు శిక్షను విధిస్తారు.

2. ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి కోసం ఆదాయం పన్ను చట్టం క్రింద కొన్ని పొదుపులు ఇవ్వడానికి ప్రతిపాదించారు.

3. కొన్ని విధాలుగా పన్ను మినహాయింపులు ఇవ్వడానికి చర్యలు తీసుకున్నారు. 4. పన్ను

———:o:———

యూనిట్ ట్రస్టు కొత్త పథకాలు

జులై 1 నుంచి అమలు

బొంబాయి, జూన్ 7 : యూనిట్ ట్రస్టు ఆఫ్ ఇండియా జూలై 1వతేదీనుంచి ఆమలులోనికి రాగల రెండు కొత్త పథకాలను నేడు ప్రకటించింది.

ఇవి స్వచ్ఛందపొదుపు పథకం, బాలల ప్రయోజనానికి విరాళ పథకం.

స్వల్ప ఆదాయం వచ్చే వ్యక్తులు క్రమ పద్ధతిలో పొదుపుద్వారా పెట్టుబడి నిర్మించటానికి స్వచ్ఛంద పొదుపు పథకం ఉపయోగపడగలదని యూనిట్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ఎల్. ఎస్. భట్ తెలియజేశారు.

1964 యూనిట్ పథకం క్రింద కనీసం, 10 యూనిట్లు అయినా కొనవలసి రావటంతో, 100 రూపాయల లేక అంతకు ఎక్కువ మొత్తం సమకూర్చుకోనలేని వారికి చాలా ఇబ్బంది అవుతుంది.

స్వచ్ఛంద పొదుపు పథకం క్రింద వీలయిన దఫాలవారీగా యూనిట్లలో పెట్టుబడి పెట్టవచ్చును. వారు ఎంత మొత్తం పెట్టుబడి పెట్టగల్గితే అంతే మొత్తం పెట్టుబడి పెట్టుటకు ఈ పథకంలో వీలు కల్పించబడుతున్నది.

బాలల ప్రయోజనానికి ఉద్దేశించిన రెండవ పథకం క్రింద తలిదండ్రులు తల్లిదండ్రుల ఆడ, మగ తోబుట్టువులు, యుక్తవయస్సువారి పిల్లల(మైనర్లు) ప్రయోజనంకోసం, యూనిట్లలో పెట్టుబడికిగాను డబ్బును కానుక (గిఫ్ట్)గా ఇవ్వవచ్చును. పిల్లలకు 21 సంవత్సరాలు వచ్చేవరకు ఈ పథకం క్రింద ఈ డబ్బును యూనిట్లలో పెట్టుబడి పెట్టటం జరుగుతుంది. బాలలకు 21 సంవత్సరాలు వచ్చే వరకు యూనిట్లపై ఆదాయాన్ని ఇంకా హెచ్చు యూనిట్లలో పెట్టుబడి పెట్టడం జరుగుతుంది.

ఈ పథకం క్రింద గిఫ్ట్ మొత్తం ప్రారంభంలో కనీసం రు: 500 వుండాలి పై రెండు పథకాల క్రింద రు 1000 వరకు ఆదాయంపై ఆదాయపుపన్ను వుండదని శ్రీ భట్ తెలియ చేశారు.

తిరువూరు తాలూకాలో చెరువులకు గడ్లు

పేట బావయ్య ప్రకటన

విజయవాడ, జూన్ 7 : తిరుపతిరు తాలూకాలో ఈ సంవత్సరం ఉపయోగపడేట్టువెంటనే చెరువుల మరమ్మతు ప్రారంభించాలని. ప్రతి గ్రామంలోను కొత్త బియ్యం డిపోలు ప్రారంభించి ప్రజలకు సక్రమంగా ఆహార పదార్థాలు అంద చేయాలని, వ్యవసాయ కర్చులు గాను తక్కువ వడ్డీలు వెంటనే మంజూరు చేసి రైతులను ఆదుకోవాలని మాజీ శాసన సభ్యులు శ్రీ పేట బావయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

17, 18 తారీఖులలో కురిసిన వర్షం వెట్టి ప్రాంతాలకు ఎంతో ప్రసాదమని, చెరువులకు నీరు వచ్చిందని, నీటి సమస్య తీరిందని ప్రజలు సంతోషించారని, కాని 19, 20 తారీఖులలో పడిన వర్షం వల్ల 80 చెరువులు గండ్లుపడి ఒక్కచుక్క నీరు కూడా నిలుచుకుండా పట్టి పోయాయని ఆ విజ్ఞప్తిలో పేర్కొన్నారు.

కొన్ని పెద్ద చెరువుల ఎర్రంగు, రెండు ఎర్రంగుల వరకు గండ్లు పడ్డాయని పేర్కొన్నారు. తమచెరువు మరమ్మతు ఎలా సంవత్సరం పూర్తి చేయబడతాయో లేవో అని ఆయకట్టు దార్లు భయభ్రాంతులై వారన్నారు.

పేదానిది అక్కలు కర్చుపడే నిర్మించిన మొలి పంపింగ్ స్కీము రామపురం చైర్మన్ సొంతం కిలిమెన్ రూపేరుకు కూడా అవకాశం లేకుండా పోయారన్నారు. 3 లక్షల రూపాయల కర్చులో నిర్మించబడిన ఈ రుక్పోడు కొన్ని గండ్లు పడ్డాయని పేర్కొన్నారు.

రైతులు వద్ద అమ్మకుండా ఉన్న 75వుట్ల విత్తనాలు, ఇండ్ల వద్ద ఉన్న జొన్నల పైరులు తడిసి పోయి పనికి రాకుండా పోయాయన్నారు.

అమరుల్లంపి, రోలువడి, చింతలపాడు, కుప్పి, కుంట్ల, ఉమ్మడి దేవరపల్లి, భవానీపురం మొదలగు ప్రాంతాల గ్రామాలలో పారిజాత వాడలు బాగా నష్టపోయాయన్నారు.

రష్యా సరిహద్దులో చైనా సంఘర్షణకు దగే అవకాశం

ప్రపంచ కమ్యూనిస్టు మహాసభ దృష్టిని మరల్చడానికి పెకింగ్ యత్నం

మాస్కో, జూన్ 7 : సోవియట్ యూనియన్ సరిహద్దులను ఉల్లంఘిస్తోందంటూ చైనా చేసిన ఆరోపణలు. ఇక్కడ జరుగు అన్ని ప్రమాదకర వ్యాప్తులు మరియు భద్రతా సంబంధ చర్యలు ఉద్దేశించి వేసిన ఇక్కడి వర్గాలు [illegible] పేర్కొన్నారు.

[illegible] సరిహద్దులో ఎంపిక్కటం [illegible] పరిస్థితులు [illegible] సంప్రదింపులు [illegible] ఆశిస్తున్నారు.

[illegible] యుద్ధాలు, ఇద్దరు యుద్ధం [illegible] అట్టడుగు పుచ్చుకోవడం [illegible] ప్రయోగించి [illegible] తీరాలు. వారిద్దరు [illegible] అట్టడుగు [illegible] ప్రయోగించారు.

టార్పెడోలతో [illegible] పేలుడు గనులతో [illegible] చేయాలని కూడా ప్రదర్శకులు కోరారు.

తెలుపు ప్రమాదం యుద్ధంలో బర్మాలోలో [illegible] కరపత్రాన్ని ఆరోపణ [illegible] ప్రచారం [illegible] జలంతరంగా రష్యాలోకి [illegible] చేశారు.

అన్నారు.

మాస్కోలో టార్టార్ల ప్రదర్శన

సోవియట్ అధికారులు [illegible] తాలని పిలిపిస్తున్నారు [illegible] ఆర్డర్ [illegible] సెంట్రల్ స్క్వేర్‌లో ప్రదర్శనలు [illegible] పరిసరాలు [illegible] నిర్మాణంలోకి [illegible] పెట్టారు.

[illegible] యుద్ధాలు, ఇద్దరు యుద్ధం [illegible] అట్టడుగు పుచ్చుకోవడం [illegible] ప్రయోగించి [illegible] తీరాలు. వారిద్దరు [illegible] అట్టడుగు [illegible] ప్రయోగించారు.

టార్పెడోలతో [illegible] పేలుడు గనులతో [illegible] చేయాలని కూడా ప్రదర్శకులు కోరారు.

తెలుపు ప్రమాదం యుద్ధంలో బర్మాలోలో [illegible] కరపత్రాన్ని ఆరోపణ [illegible] ప్రచారం [illegible] జలంతరంగా రష్యాలోకి [illegible] చేశారు.



డి. బి. చారిటీస్ ఫండ్

(పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ గుర్తింపుతో [illegible] నెం 174 [illegible] తేది 11-4-69)

మొదటి బహుమతి
రు. 1,00,000
మరియు ఒక లాంబ్రెటా స్కూటర్

2 వ బహుమతి
రు. 20,000
మరియు ఒక ఫిలిప్స్ రేడియో ట్రాన్సిస్టర్ రేడియో

3 వ బహుమతి
రు. 10,000
మరియు ఒక సైకిల్

4 వ బహుమతి
రు. 5,000

టిక్కెట్ రు. 1

కలెక్టర్లకు లాభకరమైన సరకులు

ఇంకా అనేక క్యాష్ బహుమతులు

కలెక్టర్లకు బహుమతి రు. 10,000 వరకు

డ్రా : 30-8-69

కలెక్టర్ల డ్రా మొదటి బహుమతి రు. 2,000

మీ సమీపమునున్న కలెక్టరునుండి మీ టిక్కెట్లు కొనుక్కోండి లేదా అనరరీ సెక్రటరీకి వ్రాయండి

డి. బి. చారిటీస్ ఫండ్ 15, పోర్చుగీస్ చర్చి వీధి, కలకత్తా 1.

IMPALA DB 691



నల్లులు ! నల్లులు ! వేడినీళ్ళు పోసినా, ఎండకువేసినా, వెల్లవేయించినా నల్లులు మాత్రం చావడంలేదు. టిక్-20 వాటిని నిర్మూలిస్తుంది

నల్లులకు ప్రత్యేక నల్లిమందేకావాలి. అదే టిక్-20. టిక్-20 నల్లులను త్వరగా, తిరుగులేకుండా నిర్మూలిస్తుంది. అది ఎంతో పాడిమిగలది. ఇప్పుడు ఉపయోగిస్తేదైన, ఈగలను, దోమలనుచంపే స్ప్రేలకయ్యే ఖర్చులో సగము లేక ఇంకా తక్కువే అవుతుంది

టిక్-20
టిక్-20 వల్లంటి — నల్లులన్ని చంపండి !

ASPIT-1-69

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Radhakrishna at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada (editor : S. Somnath Prasad), Phone : Vijayawada 5667 & 5296.

4 కోట్ల డాలర్ల ఋణం

ప్రపంచ బ్యాంకుకు భారత్ రైల్వేల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూన్ 7 : ప్రస్తుత సంవత్సరంలో 4 కోట్ల డాలర్ల ఋణం సమకూరేలా చేయాలని అంతర్జాతీయ అభివృద్ధి సంఘం, ప్రపంచ బ్యాంకులను భారత రైల్వే కోరింది.

ఈ కొత్త ఋణం ఒప్పందాన్ని గురించి సంప్రతింపులు జరిపేందుకు రైల్వే బోర్డు అధ్యక్షుడు శ్రీ జి.డి. ఖాండేకర్, రైల్వే ఆర్థిక కమిషనర్ శ్రీ కె.ఎస్. సుందరరాజన్ నేతృత్వంలో వాషింగ్టన్ వెడతారు.

భారత రైల్వేలకు ఇంతవరకు ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్య నిధి సంఘం నుంచి 60 కోట్ల డాలర్ల ఋణం సమకూరు లభించింది.

భారత రైల్వేల విద్యుదీకరణను గురించి పరిశీలించడానికి, ఇటీవల భారత్ వచ్చిన అంతర్జాతీయ అభివృద్ధి సంఘం బృందం రైల్వేలకు అదనంగా 4 కోట్ల డాలర్లు ఇవ్వవలసిన్నదని సిఫారసు చేసినవి.

——:o:——

మైామి, జూన్ 7 : నిన్న మైామి రాజధాని పోర్ట్‌యుస్రిస్ నగరంపై ఒక గుర్తు తెలియని విమానం బాంబులు విసిరిన సంఘటనలో ఒక వ్యక్తి మరణించాడని మైామి రేడియో తెలిపింది.

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సాతో
చికిత్సను పొందండి
-శస్త్రచికిత్స
అవసరములేదు!
DOL-327 TEL

ఆంధ్రపత్రిక

తుఫాన్ బాధితులకు సహాయ నిధి

మే నెల 16వ తేదీనుంచి 4 రోజులపాటు నెల్లూరు, గుంటూరు, కృష్ణా, ఉభయ గోదావరులు, ఖమ్మం జిల్లాలు, బ్రహ్మాండమైన తుఫాను దెబ్బకు గురియైనవి. పర్వాలు పరదలు నుంచివచ్చిన అపారమైన నష్టం వాటిల్లినది. చేలమీది పంటలు చేలమీదనే దెబ్బ తినిపోయాయి. ప్రత్యేక జననష్టం, పశునష్టం సంభవించింది. ఇళ్లు కూలిపోయినవి. అనేకమంది నిరాశ్రయులైనారు. ఈ విధంగా తుఫాను వలన బాధ రాష్ట్రాన్ని ఆవరించింది. ఈ బాధకు లోనైనవారికి ఎవరి శాయశక్తి వారు సహాయం చేయడం మానవీయమైన ధర్మం. అందుకుగాను ఆంధ్రపత్రిక తుఫాను బాధితుల సహాయార్థం నిధిని ప్రారంభం చేసినది. బాధలో ఉన్న తోటి మానవులకు తోచిన రీతిని సహాయం చేయడం పుణ్యకార్యం. సకల ఆంధ్ర ప్రజలేకాక, యావద్భారత ప్రజలుకూడా ఈ పుణ్యకార్యంలో పాలు పంచుకుని తమ ధర్మాన్ని నిర్వహించగలరని మావిశ్వాసం. ప్రతి విరాళము పంపినవారి పేరుతోసహా ప్రకటించబడుతుంది. విరాళాల మొత్తాలను ఆంధ్రపత్రిక 7, తంబుచెట్టి వీధి, మద్రాసు 1కిగాని, గాంధినగరం, విజయవాడ—3కి గాని పంపించవచ్చును.

చెక్కులు, డ్రాఫ్టులు పంపేవారు వాటిపై "ఆంధ్ర సైక్లోన్ రిలీఫ్ ఫండ్" అని వ్రాసి, కేరాఫ్, మేనేజరు, ఆంధ్రపత్రిక అని వ్రాయాలని అభ్యర్థన.

ది బెజవాడ రిక్రియేషన్ క్లబ్ మర్చంట్స్ అసోసియేషన్, విజయవాడ—1 వారి విరాళములు:—	
తాటికొండ నాగేశ్వరరావు అండ్ సన్స్.	25—00
శ్రీ కనకదుర్గా వస్త్రాలయం.	25—00
గమిని సుబ్బారావు సుబ్రహ్మణ్యం అండ్ కో.	25—00
రమేష్ క్లాత్ ఎంపోరియం.	25—00
శ్రీ విద్యానాథ్ వస్త్రాలయం.	25—00
కృష్ణా సిల్క్ పేలస్.	25—00
అబ్బద్ర రామకృష్ణయ్య, మన్నా సత్యనారాయణ మూర్తి అండ్ కో.	25—00
శ్రీ హేమరాజ టెక్స్‌టైల్స్.	25—00
శ్రీ దోకుపర్తి వెంకటరత్నం.	20—00
తెర్ల రామనరసింహం అండ్ బ్రదర్స్.	15—00
నాళం వెంకటసుబ్బయ్య.	15—00
చలపతి వెంకటలక్ష్మి నరసింహారావు అండ్ బ్రదర్స్.	10—00
పెండెం నరసింహం అండ్ కో.	10—00
సుంకు వెంకటరామకృష్ణయ్య.	10—00
అడ్డేపల్లి శేషారావు.	10—00
శ్రీ తిరుమల సిల్క్ పేలస్.	10—00
ది న్యూ బాంబేహాల్.	10—00
యూరి వెంకటేశ్వరరావు.	10—00
పరిటిపెట్టి శ్రీరామమూర్తి.	5—00
రంగ సాంబశివరావు.	5—00
కోట సీతారామయ్య.	5—00
అన్నపూర్ణ సిల్క్ పేలస్.	5—00
ఎస్. రామచంద్.	5—00
మాజేటి అదినేను సన్స్ అండ్ కో.,	5—00
బురిసెట్టి వెంకటసుబ్బారావు.	5—00
పూక చినసుబ్బారావు సన్స్.	5—00
బోలిసెట్టి సూర్యప్రకాశరావు.	5—00
శ్రీ సత్యనారాయణ క్లాత్‌స్టోర్స్.	5—00
శ్రీ వెంకటపూరనాథ వస్త్రాలయం.	5—00
పిఠాపుర్లి వెంకటేశ్వరరావు అండ్ కో.	5—00
మాజేటి బాపారావు.	5—00
శ్రీ వెంకటకనకదుర్గా వస్త్రాలయం.	5—00
రాయల్ టెక్స్‌టోరియం.	5—00
లక్ష్మి టెక్స్‌టయిల్స్.	5—00
ఇచ్చు సిల్క్ పేలస్.	5—00
శ్రీ రత్న హేండ్‌లూమ్ అండ్ టెక్స్‌టైల్స్ సెంటర్.	5—00
శ్రీ వెంకట బాలకృష్ణ క్లాత్ స్టోర్స్.	5—00
ఎం. ఎ. ఆర్. శాస్త్రి హెడ్ క్లర్క్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కావలి.	5—00
శ్రీమతి అండ్ శ్రీ ఎస్. బంగారు సెట్టి, మోహన్ టెక్స్‌టయిల్స్, క్లాత్ మర్చంట్స్, శృంగవరపుకోట.	30—00
ది ఇండియన్ పోస్టల్స్ బ్యాంక్ స్టాఫ్ రిక్రియేషన్ క్లబ్, నల్లచెరువు, విజయవాడ.	[illegible]
డి. కృష్ణారావు, రిపోర్టర్ అండ్ ఎడిటర్, ఆంధ్రపత్రిక, తాడేపల్లిగూడెం.	5—00
శ్రీ పి. జి. కృష్ణమూర్తి, అరుణా ఏజన్సీస్, విజయవాడ.	10—00
శ్రీ కె. వి. సుబ్బారావు, శ్రీనివాస ఫ్యాన్సీ స్టోర్స్, విజయవాడ.	10—00
ప్రజా సేవాసమితి, గుంటూరు.	222—0
ది సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రాజమండ్రి బ్రాంచి ఉద్యోగులు.	59—00
నాళం బ్రహ్మరావు, కాకినాడ—2	4—00
పులవర్తి వెంకటేశ్వర్లు, అన్నపూర్ణమ్మ, లక్ష్మీకాంతం, సత్యాదేవి, అనకాపల్లి.	5—00
తమ్మిన సుజాత, అనకాపల్లి.	2—0
ఎమ్. ఎస్. నాగేశ్వరరావు, పాయకరావుపేట.	5—00
మద్దాల అప్పారావు, అనకాపల్లి.	5—00
వెంటకోట వెంకటరమణ, అనకాపల్లి.	5—00
మిర్తిపెట్టి రాములు, పార్వతీపురం.	5—00
శేగు లక్ష్మీనారాయణ, క్లాత్ మర్చంట్స్, మచిలీపట్నం.	10—00
జూపూడి వెంకటశేషగిరిరావు, పెడన.	5—00
అలమూరి కృష్ణమూర్తి, కనకవల్లి.	10—00
టి. వెంకటసుబ్బమ్మ, చిలుకూరు.	5—00
టి. సీతామహాలక్ష్మి, చిలుకూరు.	5—00
ఈ. వెంకటేశ్వరరావు, సూపరింటెండెంట్ ఆఫ్ సెంట్రల్ ఎక్సైజు, పెదనందిపాడు.	10—00
శ్రీ లక్ష్మీ సత్యనారాయణ, కేష్టర్ ఆయిల్ మిల్, పంతనూతలపాడు.	11—00
పోలిసెట్టి సోమసుందరం, ఎంప్లాయిస్ ఫైనాన్స్ కార్పొరేషన్, గుంటూరు.	199—11
(వర్క్స్ అండ్ సర్కర్స్), లక్ష్మీటాకీస్, కాకినాడ.	26—35
వంగలపూడి చిట్టిబాబు, భీమవరం.	1—00
పి. కృష్ణమోహనరావు, విజయవాడ.	1—00
ఉపాధ్యాయుల దుర్గాప్రసాద్ అండ్ బ్రదర్స్, చాటపర్రు.	1—16
గీతా బ్రేదర్స్, ప్రా. నేరెళ్ల గాంధి, ఏలూరు.	1—16
వానపల్లి మార్కండేయులు, రాజమండ్రి.	1—25
పక్కాలగడ్డ వెంకటరావు, బాపట్ల.	1—33
పి. హనుమంతరావు, లంకెలకూరపాడు.	2—00
కె. వెంకటేశ్వరరావు, విజయవాడ—2	2—00
మునగా నాగసుబ్బయ్య, దర్శి.	2—00
మునగా సీతారామయ్య, దర్శి.	2—00
మునగా వెంకటేశ్వర్లు, దర్శి.	2—00
మొత్తం :	41416—80



రాజధానిలో గవర్నర్ పేటలో వున్న ఒక కాలనీ వారిని కేంద్రంనుంచి తమ తమ బాలికలను జాగ్రత్తగా తిరిగి తెచ్చుకొని వెళ్ళడానికి ఆందోళనతో బయట ఎదురుచూస్తున్న జనం.

రైలు మార్గాల బాగుచేతకు యావచ్ఛక్తి వినియోగం

ఆంధ్రలో పరిస్థితిపై రైల్వే మంత్రి డాక్టర్ రామ్‌సుభాగ్‌సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 7 : ఇటీవల తుఫాను వరదల మూలంగా బాగా దెబ్బతిన్నదని, ఆ సెక్టర్‌లో రెక్కు వంతెనల వరదలో కొట్టుకుపోయాయని రైల్వేల మంత్రి డాక్టర్ రామ్‌సుభాగ్ సింగ్ విస్తు ఇక్కడ తెలియజేశారు. సాధ్యమైనంత త్వరలో ఈ మార్గాన్ని పునరుద్ధరించడానికి రైల్వే శాఖ తన యావచ్ఛక్తి వినియోగిస్తున్నదని ఆయన చెప్పారు.

రైలుమార్గాలకు గండ్లు పడిన మూలంగా రైళ్లను పుల్లింపు మార్గాల గుండా నడపడం మూలంగా ప్రయాణికులనుంచి అదనపు చార్జీలను వసూలు చేయడం బాధ్యమేనా అని విలేకరులు అడుగగా ఈ విషయంలో ఏమి చేయాలో తాను పరిశీలించగలనని ఆయన సమాధానమిచ్చారు.

ఇండోర్‌లో మరొకని మృతి

ఇండోర్, జూన్ 7 : బుల్లెట్ తగిలి ఆసుపత్రిలో చికిత్సపొందుతున్నవారిలో ఒక వ్యక్తి గత రాత్రి ఇక్కడ ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించాడు. దీనితో ఇటీవలి మత కలహాలలో మరణించినవారి సంఖ్య 13 కు పెరిగింది. నేడు ఆసుపత్రిలో మరణించిన వ్యక్తికి జూన్ 2న కాల్పులలో బుల్లెట్ గాయాలు తగిలాయి.

టాంకర్‌తో కారు ఢీ

నల్లురి మృతి

వేదురాంతకం, జూన్ 7 : ఇక్కడకు సమీపంలోని ఆరాంపాకంవద్ద ఒకకారు కిరసనాయిల్ టాంకర్‌తో ఢీకొనడంతో, ఆ కారులో ప్రయాణం చేస్తున్నవారిలో నలుగురు మరణించారు. ముగ్గురు గాయపడ్డారు.

——:o:——

గీకు ప్రధాని హత్యకు యత్నించిన వ్యక్తి పరారీ

ఏథెన్స్, జూన్ 7—గ్రీకు ప్రధాని కాన్స్టాంటైన్ మిత్సోటాకిస్‌ను గత ఆగస్టులో హత్య చేయదానికి ప్రయత్నించినందుకు శిక్ష అనుభవిస్తున్న అతెన్సాండ్రోస్ పలాంటిస్ పెరోల్ తప్పించుకుపోయాడు. అతని పట్టుకోగల్గినవారికి 7,000 స్టెర్లింగ్ బహుమతి యిస్తామని పోలీసులు ప్రకటించారు.

తప్పకచూడండి!
విజయవాడ శ్రీనివాస
రాజమండ్రి అప్సర
పిఠాపురం రామకృష్ణా
.....లో
శ్రీధర్ దర్శకత్వంలో
నూతన చిత్రం
సాధన
టెక్నికలర్ (లండన్)
సంగీతం
నౌషాద్

తుఫాన్ బాధితులకు రూ. 10 వేలు

రాజమండ్రి పురపాలక సంఘం వితరణ

రాజమండ్రి, జూన్ 7 : రాజమండ్రి అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే అపోసియేషన్ (రాట్నా) వారు విచిత్ర వేషధారణలతో—తుఫాన్ బాధితుల దీనావస్థను పుర ప్రజల పౌరయాలు (దినంచే భాషలో తెల్పుతూ—సర్వశ్రీ కోగంటి విశ్వేశ్వరరావు, రవణం శ్రీరాములు, ఎస్. వై. రెడ్డి నాయకత్వంలో వీధుల వెంట తిరిగి, రొళ్ళు, మూగ, బియ్యమూగ, పాత బట్టలూ వసూలు చేస్తున్నారు.

శ్రీ కోగంటి రు 156లూ, శ్రీ రవణం శ్రీరెడ్డిలు తెరి రు 116 —లు స్వయంగా విరాళమిచ్చారు.

ఇంత వరకూ రు 1900రొళ్ళమూగ వెండు బట్ల పాత బట్టలూ, బియ్యమూ వసూలు చేశారు.

మున్సిపల్ కౌన్సిల్ విరాళం

రాజమండ్రిమున్సిపల్ కౌన్సిలువారు వైస్ చైర్మన్ శ్రీ పోరుల వీరభద్రరావు అధ్యక్షతను జరిపిన, సాధారణ సమావేశంలో—తుఫాన్ బాధితుల సహాయం నిమిత్తం రు 10000లు విరాళ మివ్వటకు ఏకగ్రీవంగా తీర్మానించారు. (స్వ. వి)

—ప్రకటన—
శ్రీ వెంకటేశ్వర చిత్రవారి "మేమే మొనగాళ్లము"
తెలుగు చిత్రమునకు ఆంధ్రకు డిస్ట్రిబ్యూషన్ హక్కుల నిమిత్తం
ఈ క్రిందివారిని సంప్రదించండి
సైన్సాయిస్ & హక్కుదార్లు :
డాట్ల నీలాద్రిరాజు
బర్మామెల్ పెట్రోలు బంకు భీమవరం (ప: గో: జిల్లా)

"బర్క్‌లీ నాకు తగినట్టిది-
కమ్మని రుచి, ధారాళమైన
పొగ కలిగినట్టిది,"
ఒంటాడు రేలంగి



బర్క్‌లీ త్రాగడం నిజంగా మహదానంద దాయకం. మేలిరకం పట్టినియా పొగాకులను నైపుణ్యంతో సమ్మిశ్రితంచేసి తయారుచేయబడినందునే అవి సినిమా స్టార్‌ల ప్రేమపాత్రమైనవి. కాగా బర్క్‌లీ కమ్మని రుచి కలిగి, ధారాళమైన పొగ నిస్తుందనడంలో ఆశ్చర్యంలేదు.



చలనచిత్రరంగపు ఎన్నిక బర్క్‌లీ
BKC-4-69 TEL

"నటసామ్రాట్" శ్రీ అక్కినేని నాగేశ్వరరావు
చిత్రసీమలో ప్రవేశించి 25 సంవత్సరాలు పూర్తి
ఈ సందర్భంలో ఈ క్రింది వ్రాతపోటీలో పాల్గొని, విజేతకు ప్రియమైన "బర్క్‌లీ" కంపెనీవారు బహుమతులు పంపగలరు.
ప్రశ్న : సామాన్య స్థితినుంచి నటుడై 25 సంవత్సరాల పీఠంగా మీ ఆదరాభిమానాలు పొందడానికి శ్రీ అక్కినేని నాగేశ్వరరావుగారి నటనలోని ప్రత్యేకత ఏమిటి ? ప్రేక్షకులపై ఆయన పాత్రల ప్రభావం ఎలాంటిది ?"
మొదటి బహుమతి : బుష్ రేడియో (బొలెరో) రెండవ బహుమతి : H.M.V. రికార్డ్ ప్లేయర్ మూడవ బహుమతి : టేబుల్ ఫాన్
పై ప్రశ్నకు జవాబు రెండు అట్టలపై 30 ఎక్కువ కాకుండా వ్రాసి, మీ పూర్తి చిరునామాతో ప్రకటనలో పేర్కొనబడిన లింక్స్ అడ్వర్టైజర్స్, లిమిటెడ్, విజయవాడ—2"కు పోస్టు ద్వారా 1969 జూన్ 30 తేదీ సాయంత్రం 5 గంటలలోగా చేరేటట్లు పంపగలరు.

No. 240202 (1) Code No. 6
The Andhra Bank Limited.
ది ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్. (Incorporated in India, Liability of Members Limited) (Registered Office 41316 Cangayyam Road, Machilipatnam) రిజిస్టర్డ్ ఆఫీసు: కంగయ్యం రోడ్, మచిలీపట్నం
ది ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్
TYAGARAYANAGAR. (Madras-17)
Date 5.6.1969.
Pay Sri K. Brahmananda Reddy
Chief Minister Andhra Pradesh
Rupees Ten Thousand only
Rs 10,000/-
For GOPALAKRISHNA PRODUCTIONS
K. Gopala Krishna.
Managing Partner.

గోపాలకృష్ణ ప్రొడక్షన్స్ ఎం.బజుల్లారోడ్డు మద్రాసు-17

తుఫాను బాధితులకు సహాయం.

మా "కథానాయకుడు" చిత్రాన్ని ఆంధ్ర ప్రజలు విశేషంగా ఆదరించి, తొమ్మిది కేంద్రాలలో నూరు రోజులు నడిపించి ఘనవిజయాన్ని చేకూర్చి మా ఆనందంలో పాలుపంచుకున్నారు. అందుకు వారికి సర్వదా కృతజ్ఞులం. ఈ విజయాన్ని పురస్కరించుకొని శతదినోత్సవాన్ని ఘనంగా జరపడానికి సంకల్పించుకున్నాము, కాని ఈలోగా ఆంధ్రదేశం అనుకోని విధంగా తుఫాను బీభత్సానికి గురియై అంతులేని నష్టం సంభవించింది. మా చిత్ర విజయానికి తోడ్పడి మా ఆనందంలో పాలుపంచుకున్న సోదరాంధ్ర ప్రజలకు సంభవించిన ఈ కష్టంలో మేముకూడ పాలుపంచుకొని శక్తిమేరకు వారికి సహాయపడటం మా విధిగా భావించాము. అందుకే శతదినోత్సవం జరపటాన్ని విరమించుకొని, ఆ ఉత్సవానికయ్యే ఖర్చు 10,000 (పదివేలరూపాయలను) కష్టంలో ఉన్న సోదరులకు అందివ్వాలని నిశ్చయించుకున్నాము. అదే ప్రకారం తుఫాను బాధితుల సహాయార్థం ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి గౌ॥ శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి గారికి ఆ మొత్తాన్ని విరాళంగా పంపిస్తున్నాము. అశనిపాతంలా సంభవించిన ఈ తుఫాను బీభత్సంలో కష్టనష్టాల పాలైన కుటుంబాలకు మా చిత్రంలో పనిచేసిన నటీనటులు, సాంకేతికనిపుణులు హృదయపూర్వకమైన సానుభూతి తెలియజేస్తున్నారు.

కె. గోపాలకృష్ణ
కె. సోమాంబరధరరావు.

ఆంధ్రపత్రిక సారస్వతానుబంధం

ఆంధ్రపత్రిక - ఆదివారం జూన్ 8, 1969



రాయలసీమ చరిత్ర - అభివృద్ధికి తీసుకోవలసిన తక్షణ చర్యలు

చరిత్ర ప్రసిద్ధ గాంచిన విజయనగర సామ్రాజ్యములో లక్షల ధాన్యమై, సకల సంపదలతో తులతూగిన అనంతపురం, కడప, కర్నూలు, బళ్ళారి, చిత్తూరు జిల్లా (కొన్ని తాలూకాలు) ప్రాంతాలే అనంటే ఇలవాటి రాయలసీమ. (కడప, అనంతపురం, నంగల్‌పట్టు, ఉత్తర ఆర్కాటు జిల్లాలో కొన్ని ప్రాంతాలతో 1.4.1911లో చిత్తూరు జిల్లాగా ఏర్పడింది. బళ్ళారి జిల్లా మినహా మిగిలిన జిల్లాలన్నీ ఆంధ్రప్రదేశ్‌లో ఒక భాగం.)

చరిత్రకారులు మహబూబు ప్రాపిస్తు విజయనగర సామ్రాజ్య ప్రభువుల తెలివైన పరిపాలనలో, తెరువులు, ఆనకట్టలు నిర్మించి అడవి, వ్యవసాయానికి పొరుదల సౌకర్యము లతో వ్యవసాయాభివృద్ధి చేసి, అనేక ప్రజోపకార పరిశ్రమలతో, సకల సంపదలతో, రాయలసీమ రత్నాలసీమగా, విజయనగర సామ్రాజ్యములో తులతూగుచుండెను. 1565 సం. లో తళ్ళికోట యుద్ధమున విజయనగరము పోయి, క్షీణదశకు చేరిన విజయనగర సామ్రాజ్య ప్రభువులు, రాయలసీమలోని తెరువులు మొదలగు వీటి పొరుదల వనరులను మరమ్మత్తులు చేయలేక పోయిరి. రాయలసీమ ప్రాంతం, విజయనగర సామ్రాజ్యప్రాంతాల తర్వాత భామిని సుల్తానులు, నజాం ప్రభువులు, బ్రిటిష్ పాలకులు పాలనకు లోనై, అభివృద్ధి పొందలేక పోయినది. ఈ వారి ప్రజ ప్రభుత్వాల పరిపాలనలో కూడా తగినంత ప్రగతిని సాధించలేక రాయలసీమ ప్రాంతం నిరంతర కరువు కాటకాలకు గురియగుచున్నది.

కరువు కాటకములు :

2. 1920 సంవత్సరములలోని రాయలసీమ చరిత్ర కరువు చరిత్రగానే యున్నది. గత 25 సంవత్సరములకు పూర్వం వచ్చిన ఏడు సంవత్సరాలకు ఒకసారి యీ పరిస్థితి సంవత్సరములలో ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి రాయలసీమ ప్రాంతము కరువు కాటకాలకు గురి అగుచున్నది. రాయలసీమ చరిత్ర ఇన్ఫర్మేషన్ మాన్యుఅల్స్ పరిశీలిస్తే, 19 వ శతాబ్దములో 1904, 1817, 1824, 1827, 1835, 1849, 1855, 1856 1864, 1866, 1876, 1878 సంవత్సరాలలోను, ఈ శతాబ్దములోని ఆరు సంవత్సరాలలోను, రాయలసీమ ప్రాంతం కరువు కాటకాలకు గురైనదని తెలుస్తున్నది. 1876—78 సంవత్సరములలో వచ్చిన అతిదారుణ కరువు కాటకాలలో రాయలు చేంబడినవి. 1876—78 సంవత్సరములలో వచ్చిన కరువు తర్వాత, కరువు నివారణ కమిటీ (Famine Enquiry Committee) ఆధ్వర్యమున బ్రిటిష్ ప్రభుత్వం నియమించింది. ఆ కమిటీ, రాయలసీమ ప్రాంతాలు తిరిగి, విచారించి కరువుపాలసీని, కరువు కట్టడిని (Famine) తీసుకోవలసిన సిఫార్సులు చేసింది. 19 వ శతాబ్దములోని అంతిమ సంవత్సరములో వచ్చిన కరువు కాటకముల తరువాత బ్రిటిష్ ప్రభుత్వము, మరి రెండవ కరువు కమిషన్ (Famine Commission) ని నియమించినది. 1901 సంవత్సరములో సర్ కాలిన్ స్కాట్ అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వము ఒక ఇరిగేషన్ కమిషన్‌ను నియమించింది. ఆ కమిషన్, రాయలసీమ ప్రాంతములో కూడ తిరిగి పరిస్థితులను పరిశీలించి ఒక సమగ్రమైన మెకెంజీ స్కీమ్ అను దానిని ప్రభుత్వము ముందుంచినది. రాయలసీమ ప్రజలను అతి తీవ్రమైన కరువు కాటకముల నుండి కాపాడబడడానికి సదరు మెకెంజీ స్కీమ్‌ను ప్రభుత్వము ఆచరణలో పెట్టాలని, అట్లు పెట్టకపోతే రాయలసీమ ప్రజాక్షేమము శాశ్వతమగు కాటకములకు గురి అవుతారని ప్రభుత్వాన్ని హెచ్చరించింది.

సదరు మెకెంజీ స్కీము ప్రకారము కృష్ణానదిపై ఒక రిజర్వాయరును నిర్మించి కర్నూల్, కడప జిల్లాలకు తుంగభద్రనదిపై ఒక రిజర్వాయర్‌ను నిర్మించి తుంగభద్ర,

(II వ పేజీ చూడుడు)

శ్రీ గంధమనేని శివయ్య

—64, 1957—60, 1962—63, 1965—69 సం. లలో కరువు కాటకాలు వస్తున్నాయి. ఆర్థికవేత్త, ఆచార్య గంగోలి చెప్పినట్లు దక్కను ప్రాంతం భారతదేశ కరువు పటములో ఒక అంధకారమైన నల్లటి మచ్చ.

కమిటీలు—కమిషనులు :

3. రాయలసీమ ప్రాంతాభివృద్ధికి వేసిన అనేక కమిషన్లు, కమిటీలు— నిరంతరం కరువు కాటకాలకు గురవుతున్న రాయలసీమను గుర్తించి, దాని అభివృద్ధికై అనేక కమిషనులు, కమిటీలు బ్రిటిష్ పరిపాలనలోను, కాంగ్రెసు ప్రభుత్వ పరిపాలనలోను 1876—78 సంవత్సరములలో వచ్చిన అతిదారుణ కరువు కాటకాలలో రాయలు చేంబడినవి. 1876—78 సంవత్సరములలోని మూడవ వంతు జవాబు పని పోయినట్లు, ఇండియన్ ఇరిగేషన్ కమిషన్ ద్వారా తెలుస్తున్నది. ఈ 20 శతాబ్దములో కూడ రాయలసీమ జిల్లాలలోని యేడు ఒక ప్రాంతము 1907—09, 1921—24, 1931—32, 1934—35 1937—38, 1941—46, 1951—

విద్యుత్ మోటార్ కార్లు

కొన్ని రకాల సరంజామాను ఒకచోటి నుంచి మరొక చోటికి చేరవేయడానికి పెట్రోల్‌తో నడిచే వాహనాల కంటే విద్యుచ్ఛక్తితో నడిచే వాహనాలు బాగా ఉపయోగపడున్నది చాలాకాలంగా తెలిసిన సంగతే.

విద్యుచ్ఛక్తితో నడిచే వాహనాల నిర్వహణ ఖర్చు తక్కువగా ఉంటుంది. నడిపించడం సులభం. వాణిజ్య పనుల మీద తిరిగే వారికి ఈ వాహనాలు బాగా ఉపయోగపడుతవి. పెట్రోల్ కాలినప్పుడు వచ్చే పొగ వాతావరణాన్ని కలుషితం చేస్తుంది. విద్యుత్ వాహనాల వల్ల అట్టి చెరుపు జరగదు.

అంతేకాదు: మార్చవలసిన గేర్‌లుండవు ఈ వాహనాలలో. బొత్తాములు నొక్కగానే వాహనం బయలుదేరుతుంది. వేగాన్ని ఎక్కువ చేయవలసివచ్చినా స్విచ్‌ని నొక్కవలసి వుంటుంది.

రణగొణ ధ్వని ఉండదు

జనసమ్మర్దం ఎక్కువగా ఉండే నగరాలలో మోటారు - వాహనాల నుంచి వచ్చే పొగల వాతావరణాన్ని విపరీతంగా కలుషితం చేస్తున్నాయి రోజులలో యీ విద్యుత్ వాహనాల వల్ల చాలా ప్రయోజనాలుంటవి. వాహనాల రాకపోకల రద్దీని తగ్గించి, తద్వారా ఆర్థికానికి జరిగే హానిని తగ్గించవచ్చు. మరొక సంగతి ఈ వాహనాలు ప్రయాణం చేసేప్పుడు రణగొణధ్వని ఉండదు.

పాల సీసాలూ, తినుబండారాలూ, బంగీలు వంటి వాటిని ఇంటింటికీ చేరవేసే పనికి

శ్రీ కాలి రీడ్

చిన్న చిన్న టాక్సీల వలే యీ వాహనాలను ఉపయోగించవచ్చు. పెద్ద హోటళ్లలో చెత్త చెదారం వంటి వాటిని చేరవేయవచ్చు.

పెట్రోలు కోసం పెట్రోలు కేంద్రాలకు ఈ వాహనాలను తీసుకువెళ్ళవలసిన అవసరముండదు. వాటిలోని బ్యాటరీలను ఒక సారి రీచార్జ్ చేస్తే సరిపోతుంది.

విద్యుత్ బ్యాటరీ సహాయంతో నడిచే వాహనాలను నిర్మించాలనే ఆలోచన యీనాటిదేమీకాదు. మోటారుకార్లు వాడుకలోకి వచ్చినప్పటి నుంచీ యీ ఆలోచన ఉన్నది. ఈ నాడు లండన్ నగరంలో ప్రతి ఇంటికీ పాలసీసాలు విద్యుచ్ఛక్తితో నడిచే వ్యాన్‌లలో సప్లయ్ అవుతున్నవి. లండన్ నగరంలో ఒక సంస్థ ఆధీనంలో కొన్నివేల విద్యుత్ వాహనాలున్నవి.

బ్యాటరీ ప్రమాణం విద్యుత్ వాహనాల కొక పెద్ద సమస్యగా ఉంటూ వచ్చినది ఇంత వరకూ. మామూలుగా యీ బ్యాటరీ చాలా పెద్దదిగా ఉండేది. వాహనంలో చాలా చోటు ఆక్రమించుకునేది. ఆర్థికంగా అంత లాభకరంగా ఉండేది కాదు.

దాగిఉండే బ్యాటరీ

వాహనంలో ఎటో ఒకమూల దాగి ఉండే చిన్న బ్యాటరీని బ్రిటన్‌లో ఒక సంస్థ రూపొందించింది. ఒక సారి చార్జ్ చేస్తే 500 మైళ్ల వరకూ పనిచేస్తుంది.

ప్రపంచంలో ఇటువంటి విద్యుత్ వాహనాలను నిర్మించే సంస్థలన్నింటి కంటే ఎక్కువ వాహనాలను నిర్మించే యీ సంస్థ 50 సంవత్సరాలుగా ప్రత్యేక కృషి చేస్తున్నది. ఈ కొత్త రకం బ్యాటరీని రూపొందించిన తరువాత ఉత్పత్తిని ఇంకా ఎక్కువ చేసే నిమిత్తం యీ సంస్థ ఒక కొత్త కర్మాగారాన్ని ఇటీవలే నెలకొల్పింది. ప్రపంచంలో విద్యుత్ వాహనాలనుతయారుచేసేకర్మాగారంలోఉత్పత్తినిరెట్టింపు

భూమీ శుక్రుడూ రేపటి రేపటి

ఇటీవల సంవత్సరాలలో శుక్రగ్రహం పరిశోధనల పట్ల, ముఖ్యంగా వీనస్—4 ప్రయోగం ఫలితంగా మన పొరుగునే వున్న యీ గ్రహం గురించి, దాని మీది ఉష్ణోగ్రత, వాతావరణం ఒత్తిడి, రసాయనిక మిశ్రమం గురించి మనకు చాలా విషయాలు తెలిశాయి. మనకు తెలిసినది ఎక్కువైన కొద్దీ మన భూమి మీద వున్న పరిస్థితులకీ, శుక్రగ్రహం మీద వున్న వానికీ తేడాలు చాలా వున్నాయని బోధపడుతూంది.

మన భూమి మీద వాతావరణంలో ఆయిదోవంతు ప్రాణవాయువు. నూరోవంతు మాత్రమే కర్బనద్వ్యాక్సైడ్‌జని. శుక్రగ్రహం మీద అట్లాకాదు. అక్కడి వాతావరణంలో 90 వంతులు కర్బనద్వ్యాక్సైడ్‌జని. నత్రజని 7 శాతం. ఆక్సైడ్‌జని 1 శాతం మాత్రం. వాతావరణంలో కొంత నీటి తేమ వున్నట్లు కూడా సూచన వుంది. అక్కడి వేడి విపరీతంగా 280 డిగ్రీల సెంటిగ్రేడ్. గాడ్ ఒత్తిడి చాలా ఎక్కువ. 29 అట్మాస్ఫియర్లు. అంటే 200 మీటర్ల లోతున సముద్ర గర్భంలో వుండేంత వత్తిడి. ఫలితంగా సూర్యకుటుంబంలో ప్రాణికోటికి మరో ఆధార గోళాన్ని కనుక్కోవాలన్న శాస్త్రవేత్తల ఆశలు విఫలమైపోయాయి. అట్లాకైతే భూమీ, శుక్రుడూ కవలలుగా పుట్టి పెరిగాయన్న సిద్ధాంతం తప్పు అనుకోవలసిందేనా? కాదు. ఈ రెండు గ్రహాల మధ్య తేడాలు కన్న పోలికలు ఎక్కువ వున్నాయని అలెగ్జాండ్రోవిచ్ అలెగ్జాండర్ వినోగ్రదోవ్ ఒక కొత్త వాదం లేవనెత్తారు. శుక్రగ్రహం సూర్యునికి దగ్గరగా వుండడం చేతనే అక్కడి పరిస్థితులు భూమి మీద కన్న భిన్నంగా వున్నాయంటారు ఆయన. శుక్రుడున్న పరిస్థితులే ఇక్కడా వుండుంటారు ఆయన.

సోవియట్ విజ్ఞానశాస్త్ర పరిషత్తు యొక్క భూరసాయన శాస్త్ర విశ్లేషణా శాస్త్ర రసాయనశాస్త్ర సంస్థకు అకాడెమీషియన్ వినోగ్రదోవ్ డైరెక్టరు. అందులో వీనస్—4 అందజేసిన సమాచారం చాలా సంతృప్తిగా పరిశీలించబడింది.

ఈ సమాచారం నుంచి, నుండి తెలిసేది— రెండు గోళాలలోని వాతావరణంలోనూ ఒక్క ఓదజని నాక మిగిలిన ప్రాణవాయువు, నత్రజని, బొగ్గుపులుసు గాలి మొత్తం సరిసమానం సమానమే. దీనిలో మనలో ప్రశ్న ఎదుర్కొంటుంది. భూమి, శుక్రుడు, ఇతర గ్రహాలు ఎల్లా పుట్టాయి? వాని మీద వాతావరణం, సముద్రాలు, పైపొర, కేంద్రకం మొదలయినవి ఎల్లా ఏర్పడ్డాయి? సూర్య కుటుంబం విశ్వాంతరాళంలోని ఉష్ణ పదార్థాల నుంచి ఏర్పడుతున్న ప్రారంభ దినాలలో యీ పొరలు ఏర్పడ్డాయా? భూమి ఏర్పడ్డ తర్వాతి కాలంలో, ఉల్కలలో కనిపించే నూదిరి చల్లని పదార్థంలోంచి యీ వేర్పాటు జరిగిందా— తెలుసుకోవాలి.

అలి ప్రాచీనములైన శిలలనూ, వాతావరణంలోని హీలియమ్, నియాన్, అర్గాన్, క్రిప్టాన్ వంటి సహజ వాయు పదార్థాల ఐసోటోపులనూ పరిశీలించి భూరసాయన శాస్త్రవేత్తలు చల్లని విశ్వాంతరాళ పదార్థం పేరుకొని యీ గ్రహాలు రూపొందాయని నిర్ధారణ చేశారు. ఈ గ్రహాలలో నుండి ఏయే సహజవాయువులు కూడా గట్టిపడి పోయాయి. దీనివలన సూర్యకుటుంబ్ర లవతి అంచులో ఎంతో శీతలమైన చోట్లలో అని సమీపాతం అయాయి.

ప్రారంభంలో యీ గ్రహాలు యీనాటి ఉల్కల పోలికలలోనే వుండేవి. కాని, ఈ వాతావరణం, సముద్రాలూ ఎలా వచ్చాయి? ఆద్య పదార్థం నుంచి సహజవాయువులు బయటకు లాగివేయబడి నాక అని ఏర్పడ్డాయని అకాడెమీషియన్ వినోగ్రదోవ్ అంటున్నారు. లోపలి చాలా ఎక్కువ వేడి ప్రదేశం గుండా నడిపించి వానిని వేరుపరుస్తారు. అలాగే గోళాలలోని భాగాలు బాగా వేడెక్కి పోయినప్పుడు ఈ సహజవాయువుల నిగళాలు ఒదిగి వుంటుంది.

నిరంతరమూ ఉల్కలు పడుతూండడం వలన ఏర్పడిన ఉపరితలం ఆవరితలం గా రగడానికి అనువైన స్థితిని కలిగించి వుండవచ్చు. భూమి ఏర్పడిన తర్వాతి దశలో భూగర్భస్థానిదే ప్రాధాన్యం. ఒత్తిడి బలం, ఆకర్షణ బలం, రేడియో ధార్మిక శక్తులనుంచి లభించిన ఉష్ణమూ ఈ వేడికి మూలం.

వేడి చేసిన ప్రదేశం గుండా గ్రహపదార్థం నడిచి వుండదు. కరుగుదల ప్రదేశం దాని అంతర్భాగంలోనే ఏర్పడింది. అది ఎక్కడో లోతు భాగాల నుంచి పైభాగానికి వ్యాపిస్తుంది. ఆ క్రమంలో గ్రహపదార్థాలు ఒకే పద్ధతితో పొరలు పొరలుగా ఏర్పడతాయి. భూమిపై పొర కరగడం, దానిలోని పొర నుంచి వేర్వేరు సహజవాయువులు బయటకు పోవడం ఎలా జరుగుతుందో ఆ శాస్త్ర సంస్థ పరిశోధనాగారంలో పచ్చుకి చేసి చూశారు.

భూగర్భంలోంచి జ్వలన పదార్థాలు ఏవి వస్తాయి? గ్రహం ఏర్పడేటప్పుడు ఘన పదార్థాలలో చొచ్చుకుపోయిన విశ్వాంతరాళ పదార్థాలూ, రేడియో ధార్మిక శక్తిగల పదార్థాలు విశీర్ణం అవుతున్నప్పుడు వానినుంచి పుట్టిన అర్గాన్ వంటివీ బయటకు వచ్చేస్తాయి.

ఆ విధంగా భూమి మీద వాతావరణమూ, సముద్రాలూ ఏర్పడ్డాయి. అప్పుడు భూమి పైభాగంలో ద్వితీయ స్థాయి ప్రక్రియలూ, ప్రతిక్రియలూ ప్రారంభమవుతాయి. వాతావరణం, సముద్రం, భూమి పైపొరలలో ఏమేమి వుండాలో నిర్ణయిస్తాయి. అందు చేతనే గ్రహాంతర వాతావరణాన్ని పరిశోధించడం వలన శాస్త్రవేత్తలు వాతావరణం ఏ సంక్లిష్ట భూరసాయనిక పరిణామాలలో ఏర్పడిందో నిర్ణయించగలుగుతారు.

శుక్రుడు, భూమి యొక్క వాతావరణాన్ని పరిపోల్చి చూద్దాం. ఈ రెండింటి పరిమాణమూ సమానమే. సెడిమెంటరీ శిలలోని కార్బొనేట్లలో వుంది భూమి మీద కర్బనం. ఆ కర్బనం అంతా వాతావరణంలోకి చేరితే భూమి మీద ఒత్తిడి ఒక ఎట్మాస్ఫియరు నుంచి 40 ఎట్మాస్ఫియర్లకు పెరుగుతుంది.

శుక్రగ్రహం మీది కర్బన ద్వ్యమ్లజని రంలో సగం భాగం కార్బనేట్ల రూపంలో వుండి, మిగిలిన సగం వాతావరణంలో మిశ్రితమయి వుంటే రెండు గ్రహాలలోని మొత్తం కర్బనం ఇంచుమించు సమంగానే వుంటుంది.

(II వ పేజీ చూడుడు)

మొట్టమొదటి

చూడండి
ఎన్ని రకాలో
మీ ఎన్నికకు
పార్లేనుండి-
అనన్య స్వాదుగల
బిస్కట్ల శ్రేణిని మొదట
సృష్టించినవారు

పార్లే బిస్కట్లు

ఓ పార్లే ప్యాకెట్ పట్టుకెళ్ళండి ఈరోజే

ఎన్నుకోండి !
ఇంకా ఉత్తమం—అన్నీతిని అనుభవించండి!
జెఫ్స్, ఓర్లే, స్పిన్-ఎచ్, చీస్‌లింగ్స్,
బిస్కట్లన్ని దేశంలోని ఒకటైన
అత్యాధునిక బిస్కట్ ఫ్యాక్టరీలలో
తయారైనవి—అన్ని 30 ఏళ్ల అనుభవము
వెనుక బలమున్నవి. ఇంకెవరు పార్లేకాక
ఇంత రుచ్యమైన బిస్కట్లు
గ్లూకో మోనేకో,
దేశంలో ఎక్కువగా, అమ్ముడుపోయే
తీయని, ఉప్పని బిస్కట్లు—మీకు
ఈయగలరు!



everest/566/PP TL

యాత్రికులు కేస్సులకు విందుచేసే ఆంధ్రప్రదేశ్

మహాత్మాపోతో కాలంలో పిలుపునిచ్చిన యాత్రలు ఈనాడు జనజీవనంలో సామాన్యనిత్యయాత్రలుగా పరిణమించాయి. 1967 సంవత్సరాన్ని అంతర్జాతీయ యాత్రాసంవత్సరంగా నిర్ణయించడం వల్ల సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక దృక్కోణాల నుంచి యాత్రాపరిశ్రమకు లభించిన ప్రాధాన్యత ప్రస్ఫుటమవుతున్నది. విలాసయాత్రలు అంతర్జాతీయ సద్భావాల అభివృద్ధికి దోహదంచేయడం మాత్రమే కాకుండా, అత్యధికుల ఆర్థిక కార్యకలాపాల ఉత్పాదకశక్తిగా కూడా ఉపయోగపడతాయి. అవి మానవుడికీ మరికీ మధ్య చక్కని సమన్వయాన్ని సాధిస్తాయి. ఆధునిక యాంత్రికయుగంలో వర్ధనకు లేని వక్షంలో మానవవిలువలు యాంత్రికీకరణ బరువు క్రింద నలిగిపోయే ప్రమాదం వున్నది.

యాత్రలు విలాసమేకాదని అనేకమంది అభిప్రాయం. వాస్తవానికి అర్థశతాబ్దంక్రితంవరకూ సత్యటనలు, యాత్రా పరిశ్రమలు కొద్దిమందికి మాత్రమే అందుబాటులో వుండేవి. కాని నేడు అవి నూతన సాంఘికస్వరూపాన్ని సంతరించుకొన్నాయి. విదేశీ మారకద్రవ్యాన్ని విశేషంగా సమకూర్చడంతోపాటు, మన ప్రజల సమున్నత జీవనసముపార్జనకు యాత్రాపరిశ్రమ ప్రగతిపథంలో పురోగమించడం ఎంతైనా అవసరం. విదేశీయాత్రికులను సమ్మోహితులను చేసే సహజసౌందర్య సంపదలతాలైన దృశ్యాలు మన భారతావనిలో ఎన్నో వున్నాయి. మన యాత్రాపరిశ్రమ విదేశీయులు అవసరాలకు అనుగుణంగా అభివృద్ధిచెందడం ఎంత 'అభినందనీయమో దేశీయప్రజలకు ఆకర్షించే విధంగా వికాసం చెందడంకూడా అంత హర్షణీయం.

పుణ్యనదీనదాలతోను, పురాతన క్షేత్రాలతోను, నగరాలతోను పవిత్ర దేవాలయాలు, అపూర్వ శిల్పకళా సంపదతోను అలరారే భారత అందరికీ ఉత్తేజకారకం కావడంలో ఆశ్చర్యంలేదు. మనదేశంలోని ఒక ప్రాంతం వారు మరో ప్రాంతంలో ప్రజల ప్రసిద్ధించిన రామణీయకం తిలకించి, పులకితులు కావడం వివిధ ప్రదేశాల ప్రజలమధ్య సద్భావాన్ని, సంబంధబాంధవ్యాలు దృఢతరం కావడం దృష్ట్యా అతిముఖ్యం.

ఇందులో ప్రముఖపాత్ర వహించే యాత్రాపరిశ్రమ సమాధానకరమైన మహత్కార్య క్రమంలో భాగస్వామ్యం వహిస్తున్నది. సాహసికీ, సమాజసాహసికీ పర్యటనలను తలపెట్టడం యువతరానికి ఒక సహజ లక్షణం. కనుక యువకులు దేశంలో విశృంఖలంగా, విస్తృతంగా పర్యటించడానికి వీలుగలిగినట యితే ప్రాంతీయ దురభిమానాలు నన్నగిలి, జాతీయ సౌహార్ద సమైక్యతాభావం వారిలో పటిష్ఠం కావడానికి ఆపారంగా తోడ్పడుతుంది.

విదేశీయులలోపాటు అలాంటి వారికి ఆంధ్రప్రదేశ్ సర్వాంగశోభితంగా విరాజిల్లే అనేక ప్రదేశాలను సమర్పిస్తుంది. ప్రాచీన ప్రబంధాలకాలంనుంచీ పరమపవిత్రమైన ఏనా పరిగణింపబడుతున్న స్థలాలు అరవాలమైన ఈ పుణ్యభూమి యాత్రికులకు అన్ని విధాల భూతలస్వర్గంవంటిదని చెప్పవచ్చు. పలురకాల సంస్కృతుల పరస్పర సమన్వయానికి ప్రత్యక్ష తార్కాణంగా ఇక్కడ మధురమైన వారిత్రక సంస్కృతులకు సంబంధించిన సాక్ష్యాలు కనిపిస్తాయి. నవధారలవని అవతరణకు సజీవస్ఫూర్తిలై, ఆధునిక దేవాలయాలుగా అభివర్ణించబడే అనేకట్టడాలు ఆనందపరవశులను చేస్తాయి. మలమల, మాడ్చే మండుటెండలలో వివిధ వృక్ష పరిమళాలతో పిల్లగాలులు వీస్తూ, వాతావరణాన్ని ఆహ్లాదకరం చేస్తూ పర్యాటక ప్రజలకు చక్కని ఆశ్రయమిస్తాయి. ఆంధ్రావనిలోని పశ్చిమప్రాంతాలలో ఓలలాడే ప్రజల ఆటపాటలలోను, నవ్వులతోను అలుపెరుగనీ ప్రదర్శనస్థానాలు అవుతాయి. పండుగలు, పరదినాలు రాష్ట్రం నలుచెరగులా అతిశైభవంగా జరుపబడుతాయి.

అశేష భారత ప్రజలకు విశేషంగా ఆకర్షిస్తున్న దివ్యస్థలం తిరుమల. ప్రసిద్ధమూ అయిన ఈ క్షేత్రంలో విరాజిల్లుతున్న శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం అపార పవిత్రత, అద్భుత శిల్పసంపద కలిగి వున్నది. నిత్యకల్యాణం పచ్చతోరణంలా వెలుగొందే ఈ దేవాలయ దర్శనార్థం, విచ్చేసే వేలాది యాత్రికులకు సకల సౌకర్యాలూ సమకూర్చబడుతున్నాయి. అంతే కాకుండా తిరుమల తిరుపతి దేవస్థానానికి వచ్చే ఆదాయంలో అధికభాగం పూర్వ కారుణ్య కార్యక్రమాలకు వినియోగించబడుతున్నది. భక్తాగ్రేసరులైన కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వరుని దర్శనభాగ్యం పొంది, అపారమైన లోకులు భవసాగరాలు దాటుతున్నారు. తిరువాల ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒక లింగం కలిగి, యాత్రిక జనాకర్షకమై వెలుగొందుతున్న శ్రీశైలక్షేత్రం ఆశ్రితులకు శ్రీ మల్లికార్జునస్వామి పరిసరాలలో 2,4,1 కిట్ల రూపాయలు పూర్వసంగ్రహం, ప్రదర్శనాంశ మహాదేవి వాస్తవ్యదృష్టి, ప్రసాదిస్తున్నది. ఇదే విధంగా ప్రసిద్ధ శివక్షేత్రం కాళహస్తి, ప్రసిద్ధ గోదావరి ఒడ్డున విలసిల్లుతున్న భద్రాచలం, ప్రకృతి సౌందర్యంతో శోభిల్లుతున్న సింహాచలం, ప్రశాంత సుందరమైన అన్నవరం ప్రఖ్యాత నరసింహోదయంగల యాదగిరి గుట్ట ఆదిగాగల అనేక ప్రదేశాలు ప్రకృతి, సహజసిద్ధాలను ఏకబల్లుతూ శిల్పకళానైపుణికి ప్రదేశాలలో ప్రత్యేకంగా పేర్కొనదగ్గవి హనుమకొండ, నాగార్జునకొండ, అమరావతి (ధాన్యకటకం), లేపాక్షి మొదలైనవి. ఇక సర్వభౌతిక సంపదలతో నిండి, సాంస్కృతిక ఎలయాలుగా ఆధ్యాత్మిక వికాసానికి ఆలవాలాలుగ, ఆదర్శ ప్రజాకావ్యాలుగా విఖ్యాతి గాంచిన చారిత్రకస్థలాలో, రాజమహేంద్రవరం, నరసంగల్లు, చంద్రగిరి, కొండవీడు వంటివి చూడదగ్గవి.

అధికాభివృద్ధికీ, ఆర్థిక కార్యసాధనకూ ప్రణాళికాబద్ధంగా జరుగుతున్న బృహత్తర ప్రయత్నంలో ప్రఖ్యాతిచెందిన పోటీవనరులు సద్వినియోగం ఒక భాగం, అపార జలసంపద కలిగిన ఆంధ్రదేశంలో పర్యాటకాభివృద్ధికి వరదానంతర అనేక నీటిపారుదల ప్రాజెక్టులు ప్రారంభించబడ్డాయి. తరతరాలుగా ఆర్థిక దుస్థితిని అనుభవించిన ప్రాంతాలకు ప్రప్రథమంగా నీటివనరులు సమకూర్చబడుతున్నాయి. రెండువేల సంవత్సరాల క్రితం ప్రపంచంలోని అనేకచోట్ల నుంచి విజ్ఞాన సముపార్జనకు విద్యార్థులను ఆకర్షించిన నాగార్జున విశ్వవిద్యాలయం విలసిల్లిన అందాలసీమలో నాగార్జునసాగరు ప్రాజెక్టు తత్సమీపస్థలంలో నిర్మింపబడుతున్నది. ఆధునికతరం సందర్శకులను ఆశ్చర్యపరచితులను చేస్తుందనడంలో సందేహంలేదు. ఇదే విధంగా శ్రీశైలం ప్రాజెక్టు, ప్రకాశం బారేజీ, తుంగభద్ర ఆనకట్టు మొదలైనవి ఆంధ్రదేశాన్ని సస్యశ్యామలం చేస్తున్నాయి. 'అన్నదాత' అనే బిరుదాన్ని ఆంధ్రరైతులు నిలుపుకోడానికి దోహదం చేస్తున్న ఈ ఆనకట్టలు అభివాదిత భారతానికి ఆదర్శమిత్రులుగా భాసిస్తున్నాయి.

సహజసౌందర్యంతో, రమ్యమైన ప్రకృతి దృశ్యాలతో అలరారుతూ ప్రగతియాలు ఆనందతరంగాలతో తేలియాడించే మన విశ్రాంతి కేంద్రాలలో హార్సిలీకొండ, అరకులోయ, ఫరహాబాద్ చెప్పుకోదగ్గవి. హార్సిలీ ప్రశాంతంగా గడపడానికి అనోకూలమైన ఈ స్థలాల అభివృద్ధికి కృషి జరుగుతున్నది. తరువాత కుంటల, తలకోన, కైలాసకోన జలపాతాలు మనోహరదృశ్యాలతో విరాజిల్లుతూ మంత్రముగ్ధుల్ని గావిస్తాయి.

చక్కని రమణీయతాలైన మనోహరదృశ్యాలు, చరిత్ర ప్రసిద్ధి చెందిన ప్రదేశాలు, చక్కని చిక్కని శిల్పసంపదలను తిలకించడానికి మనుపూనా లతిధ్యమిచ్చే ప్రజలను కలుసుకుని హృదయాల పులకింపజేసుకోడానికి ఎలాసయాత్రికులు తప్పక దర్శించదగ్గ మనోహర ప్రాంతం ఆంధ్రప్రదేశ్. ఎంతో కాలంగా ఎందరెందరో ప్రజలు మనవా జగత్తులో తన అనమాన రామణీయకత మూలంగా స్థానం ఏర్పరచుకున్న, ఈ సౌందర్యసీమకు సంబంధించిన సమగ్ర సమాచారం హైదరాబాదులోని జనసంబంధ శాఖకు చెందిన రాష్ట్ర యాత్రికసమాచారకేంద్రంనుంచికాని, తిరుపతి, విశాఖపట్టణాలోగల ప్రాంతీయ యాత్రిక సమాచార కేంద్రాలనుంచికాని పొందవచ్చు

తక్షణ చర్యలు

(1 వ పేజీ తరువాయి)

పెన్నార్ నదుల లోయ ప్రాంతంకు వ్యవసాయ నీటి వనరులు కల్పించాలని సూచించారు. ఎక్కువ ప్రాంతానికి లాభదాయకమైన పథకం కమిషన్ సలహాను పాటించక తక్కువ ప్రాంతానికి లాభదాయకమైన తుంగభద్ర ప్రాజెక్టుసమాప్తము 1944లో ప్రభుత్వం ప్రారంభించినది. 1927 సంవత్సరములో సీడెడ్ డిస్ట్రిక్టు ఇరిగేషన్ కమిషన్ సమర్పించిన రిపోర్టులో పెన్నార నదిలోయలోని కర్నూల్, కడప జిల్లాలకు నీటి వనరులు కల్పించుటకు కృష్ణానదిపై సంఘమేశ్వరము వద్ద రిజర్వాయర్‌ను నిర్మించమని చేసిన సూచనను ప్రభుత్వము ఆచరణలో పెట్టడానికి ఆలోచన కూడా చేయలేదు.

రాయలసీమలోని ఎండ కరువు కాటకముల తీవ్రతను గుర్తించిన కాంగ్రెసు ప్రభుత్వము 1937 లో ఒక పేమిన్ (కరువు) కమిషన్ నియమించింది. సదరు కమిషన్ రాయలసీమ వ్యవసాయాభివృద్ధి, కరువు కాటకముల నివారణకున్ను అనేక ఆచరణయోగ్యమైన స్కీములను, సూచనలను సూచించినది. సదరు కమిటి సిఫార్సులను ఆనాటి ఉమ్మడి మద్రాసు రాష్ట్రమును పరిపాలించిన కాంగ్రెసు ప్రభుత్వము అమలుకు పెట్టడానికి ఒక సీడెడ్ డిస్ట్రిక్టు డెవలప్‌మెంట్ కమిటీని ఏర్పాటు చేసినది సదరు బోర్డు కూడ కార్మికస్థోమతలను, స్వతంత్ర ధోరణాలను ఇష్టనందువలన ఆ బోర్డు ఒక నంబి బోర్డుగానే తయారుండి పోయినది స్వరాజ్యత్వము వచ్చిన తరువాత అనాటి ఉమ్మడి మద్రాసు రాష్ట్ర ప్రభుత్వము 1949 లో సదరు బోర్డును రద్దుచేసి దాని స్థానంలో రాయలసీమ డెవలప్ మెంట్ బోర్డు అను దానిని నియమించినది, ఆ డెవలప్‌మెంటు బోర్డుకూడ రాయలసీమలో అభివృద్ధిని సాధించలేక 1954లో రద్దుగా వింపబడినది. గత 150 సంవత్సరాలుగా రాయలసీమ ప్రాంతములో కరువు కాటకముల గుర్తించి కూడా ఆనాటి, ఈనాటి ప్రభుత్వములు సరియైన పథకములతో, ఈ శాశ్వతమైన కరువు కాటకములను పారద్రోలి అభివృద్ధిని సాధించలేక పోయినవి.

పరిశ్రమలు-అభివృద్ధి:

4. రాయలసీమ ప్రాంతము 29.32 లక్షల చదరపు మైళ్ళ విస్తీర్ణములో 69.33 లక్షల జనాభా కలిగిన వెనుకబడిన ప్రాంతము.

1957 మొదలు 1958 వరకు జరిగిన ప్రణాళిక కాలములో రాష్ట్రాభివృద్ధికై ప్రణాళిక ద్వారా 627.2 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినప్పటికిన్ని, రాయలసీమకు వ్యాపారాభివృద్ధి జనాభా (20 శాతం) నిష్పత్తి మేరకు పెట్టవలసిన 125.5 కోట్ల రూపాయలు కూడా ఖర్చు పెట్టలేదు. దురదృష్ట కరువు కాటకములతో గుడి అవుతున్న ప్రాంతములో ప్రణాళికల ద్వారా యెక్కువ డబ్బులు అభివృద్ధికై ఖర్చు పెట్టవలసిన విధానమును కూడా ప్రభుత్వాలు నిర్లక్ష్యము చేసినవి. గత రెండవ మూడవ పంచవర్ష ప్రణాళికల ద్వారా ఆంధ్ర రాష్ట్రం మొత్తములో 150.44 కోట్ల రూపాయలు వ్యవసాయేతర పరిశ్రమల మీడియమ్, మేజర్ ప్రాజెక్టుల క్రింద ఖర్చు చేసినప్పటికి, రాయలసీమలో 2,4,1 కిట్ల రూపాయలు మాత్రము ఖర్చు చేయబడినవి. 1956లో నుండి 1965 వరకు ఈ పది సంవత్సరములలో 2.09 లక్షల ఎకరములు మాత్రం ఆయకట్టుగా వ్యవసాయ నీటిపారుదల క్రింద ఏనుకు రాబడినది. ఆంధ్ర రాష్ట్రములో సాగవుతున్న 89.34 లక్షల ఎకరాలు (1967—68) భూమిలో 15.44 లక్షల ఎకరాలు మాత్రం రాయలసీమలో నీటిపారుదల వసతుల క్రింద వున్నవి. రాయలసీమ జిల్లాలలోని 70 లక్షల మంది ప్రజలకు నీటికి ప్రతి సంవత్సరము సుమారు పదిహేడు లక్షల టన్నుల ధాన్యము అవసరమున్నది. సరిఅయిన కాలములో సరిఅయిన క్రమ వర్షాలు కురిపిస్తేనే ఈవాడు సరిసరి 10 లక్షల టన్నుల ధాన్యము రాయలసీమలో ఉత్పత్తి కాబడును. అదేవిధంగా సరిగేడను వసతులు ఉన్నప్పటికి కూడా ఈ ప్రాంతాభివృద్ధిని నిర్లక్ష్యము చేయబడినందున, ప్రజలు దీనావస్థలు పడుతున్నారు. వ్యవసాయముపై ఆధారపడుతున్న 30 లక్షల వ్యవసాయ కూలీలు నిరుద్యోగులై తగ్గిపోతున్నారు. ఈ జనాన్ని చూస్తే కడుపు తరుక్కు పోతున్నది.

పారిశ్రామిక రంగము:

రాయలసీమ ప్రాంతము పారిశ్రామిక అభివృద్ధి లేక చాలా వెనుకబడియున్న విషయము అందరికి తెలిసినదే. ఆపారమైన ఖనిజ సంపద కలిగి యుండికూడా దానిని ఉపయోగించుకొని పరిస్థితులలో లేకుండా ఉన్నాము. ఈ ప్రాంతములో ఇసుము, రాగి, సున్నము, రాతినార తదితర ఖనిజ ముడి సంపద అపారంగా దొరుకు తున్నప్పటికి, ఈ సంపదను పెంచుటకు ప్రభుత్వము నిర్లక్ష్యము చేస్తున్నది. గత రెండవ, మూడవ పంచవర్ష ప్రణాళికలలో కేంద్ర ప్రభుత్వము 126.63 కోట్ల రూపాయలు ఆంధ్రప్రదేశ్‌లో ఖర్చు పెట్టినప్పటికి ఒక రూపాయి కూడా రాయలసీమలో ఖర్చు పెట్టకుండా పోవడము ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఎత్తి చూపుచున్నది. 1966 నాటికి ఆంధ్రప్రదేశ్‌లోని 3940 రిజిస్టరు పరిశ్రమలలో 2,25,702 కార్మికులు పని చేస్తున్నారు. కాని రాయలసీమలో 17,430 మంది కార్మికులు 530 ఫ్యాక్టరీలలో మాత్రము పని చేస్తున్నారు. ఈ ప్రాంతాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయవలసిన అవసరాన్ని ప్రభుత్వం ఇప్పటికైనా గుర్తించ వలసి ఉంది.

విద్యుచ్ఛక్తి

రాయలసీమ జిల్లాలో 1968—69 నాటికి 43,010 విద్యుచ్ఛక్తి పంపుసెట్లు ద్వారా యుమ్ము, 17,000 ఆయిల్ ఇంజను పంపు సెట్టు ద్వారాయున్నూ బావులక్రింద యున్న భూమి సాగవుతున్నది. కరువు కాటకాలలో, బావుల (నీరుయున్న) క్రిందయున్న వ్యవసాయమే ప్రజలకు ప్రధాన జీవనాధారము. ఆంధ్రప్రదేశ్‌లో 1967—68 లెక్కల ప్రకారము ఉపయోగించుతున్న 13,342.9 లక్షల కి. వా. విద్యుచ్ఛక్తిలో 2201 లక్షల కి. వా. విద్యుచ్ఛక్తినిమాత్రమే రాయలసీమలో వినియోగిస్తున్నారు. ఆ విద్యుత్ యోగ పడుతున్న విద్యుచ్ఛక్తిలో అత్యధిక భాగము పంపు సెట్లకే వినియోగిస్తున్నారు. దీన్ని బట్టి పారిశ్రామికంగా రాయలసీమ ప్రాంతము ఎంత వెనుకబడి యున్నదో తెలుస్తున్నది.

పై పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఇప్పటికైనా రాయలసీమలోని 70 లక్షల జనాభా బాగోగులకోసమే, ఈ క్రింది చర్యలు తక్షణమే తీసుకొని, రాబోయే 5 సం.లలో 400 కోట్ల రూపాయల ఖర్చుతో, అభివృద్ధిని సాధించక పోతే, పరిస్థితులు చాలా తీవ్రమవుతాయని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వములను హెచ్చరించక తప్పదు.

తక్షణ చర్యలు

(1) ప్రాజెక్టులు:— రాయలసీమలో యీ నాటికి తయారుగాయున్న, పిడియమం సేజరు వెన్నెరు ఇరిగేషను పథకాలన్నిటిని తక్షణమే ప్రారంభించి 5 సం. లోపల పూర్తి చేయుటకు విశ్వప్రయత్నము చేయాలి.

(2) విద్యుచ్ఛక్తి:— రాయలసీమ జిల్లాలో బావుల నీటిపై ఆధారపడే వ్యవసాయాన్ని అభివృద్ధి చేయుటకు అన్ని గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయవలయును. ఈ విద్యుచ్ఛక్తి విస్తరణ పారిశ్రామిక అభివృద్ధికి కూడా తోడ్పడాలి.

(3) నదీ భూగర్భములో అడ్డ గోడలు: రాయల సీమలో సగటు వర్షపాతము గత పది సంవత్సరాలుగా 20 అంగుళములు వర్షము కన్నా ఎక్కువ లేదు. వ్యవసాయ పంటలు పండుటకు కనీసము 35 అంగుళముల వర్షమైనా కావలయును. సరి అయిన వర్షములు లేక భూమిలోని నీరు దినదినము భూమి లోతుకు పోతూన్నందువల్ల బావుల క్రింద వ్యవసాయము చేయుటకూడా కష్టపడుతున్నది. కాన భూగర్భజలాన్ని భూమి ఉపరి భాగానికి దగ్గరలో యుండుటకు ఈ క్రింది చర్యలు తీసుకోవలయును:—వర్షపాతము భూమిపై నిలవక దొర్లిపోతూ యుంటుంది. చెరువులు అక్కడక్కడ యున్నందువల్ల నీటి నంతటిని నిలువ చేయలేక పోతున్నాము. కాబట్టి ప్రతినీటికి వాగుకు కనీసము ఒక మైలుకు ఒకటి చొప్పున నదులు వాగులు గర్భములో అడ్డ గోడలు కట్టాలి. అట్లు గోడలు కట్టుటవల్ల నదులు వాగుల భూగర్భములో పారుతున్న జలము నదుల అడ్డు గోడలవల్ల, అడ్డు తగిలి పైకి ఉబ్బుతూ ప్రక్కభూగర్భములో ప్రవేశించి తిరిగి నదులు నదులు వాగులు భూగర్భములో చేరగలదు. అందువలన ఈ ప్రాంతములలో నీరు భూగర్భము నుండి కొంత వరకు పైకి ఎగలదుకుంది. దీనివల్ల బావులలో నీరు సమృద్ధిగా ఉండుటకున్నూ భూగర్భములో నీరు ఉండుటకున్నూ వీలవుతుంది.

(4) భూగర్భ నీటి పరిశోధన:— భూగర్భ జలాన్ని అన్ని ప్రాంతాలలో సవీన యంత్ర పరికరం ద్వారా పరిశోధించివేయే ప్రాంతాలలో ఎంత లోతున ఎంత నీరు లభ్య మవుతుంది అను విషయములను రైతులకు తెలిపినట్లయితే ఆ ప్రాంతములలో వ్యవసాయమునకు బావులు త్రవ్వుటకు సులభముగా యుండును. అవసరమున్నచోట్లల్లో అవసరమైన వారికి ఆధునిక యంత్రములు త్రవ్వి బావులు త్రవ్వించుటకు ప్రభుత్వము తగు తక్షణ చర్యలు తీసికొనవలయును.

(5) ఇరిగేషన్ ఆదాయం:— వ్యవసాయాభివృద్ధికి నీటి వనరులు కల్పించుటకు తగు ఆదాయము అనగా సూటికి 1.5 ఆదాయము కావలెను అను ప్రభుత్వ పాలసీని, రాయలసీమ ప్రాంతాభివృద్ధికి గాను, అన్వర్తింప చేయకూడదు. తగు ఆదాయము ప్రభుత్వమునకు రాగలిగితే ప్రాజెక్టులు, చెరువులు, ఆనకట్టలు కట్టాలి అను పాలసీని ఉపసంహరించుకొనకపోతే రాయలసీమ ప్రాంతము అభివృద్ధి కాదు. కాన తగు ఆదాయమువచ్చినా రాకపోయినా ఈ ప్రాంతములోనున్న అన్ని నదులకు, వాగులకు, అవసరమున్న చోట్లల్లో చెరువులు, ప్రాజెక్టులు, ఆనకట్టలు నిర్మించాలి. అట్లు నిర్మించుట వలన వర్షము ద్వారా వచ్చిన ప్రతి నీటి చుక్కనుకూడ నిలువ చేసి, వ్యవసాయాభివృద్ధికి తోడ్పడుటయే కాక, నిలువ చేసిన నీరు భూగర్భములో ఇంకుట వలన, భూగర్భములో పైన నీరుయుండుటకు అవకాశమున్నది.

(6) తాగు నీటి సమస్య:— తాగు నీటి సమస్య ఒక ప్రధాన సమస్యగా వున్నది. కాబట్టి ప్రభుత్వము తక్షణమే సుమారు 600 గ్రామాలలో జనాభాకు, ఒక రోజైన త్రాగునీటి బావి వలనైన అన్ని గ్రామాలలోను ఆధునిక యంత్రములు సమకూర్చి త్రవ్వించవలయును.

(7) పంపింగు స్కీములు:— సమృద్ధిగా నీరువున్న బావులలో ప్రభుత్వమే పంపింగ్ స్కీములను రాయలసీమ ప్రాంతములో కూడ అమలుపరచి వ్యవసాయముకు నీటి సరఫరా చేయవలెను. ఈ పంపింగ్ స్కీములను ఎక్కువగా ఉపయోగపడే విధంగా ఉన్నా తదితర ప్రాంతములకు ఎక్కువ ప్రాధాన్యత నివ్వాలి.

(8) ఆటవీ సంపద:— గత 25 సం. లుగా వర్షములు తగ్గి పోవుటకు అడవులోని చెట్ల సంపద తరిగి పోవడమే ఒక ఒక ప్రధాన కారణమున శాస్త్రవేత్తలు చెప్పుచున్నారు. కాబట్టి ప్రభుత్వము అడవులలో ఈ నాటి నుండి 20 సంవత్సరముల వరకు ఏమాత్రము గాని కొట్టుకు వీలులేకుండ తగు నిషేధ శాసనము చేయాలి. 20 సం. లలో ఆటవీ సంపద గణనీయముగా పెరిగి ఎక్కువ వర్షములు వచ్చుటకు ఆధారమునా రగుచున్నది.

తెల్లచెట్ల పెంపకము:— నీలున్న ఆటవీ ప్రాంతమును పెంచుటకు తెల్ల జాతులను పెంచుటకు వ్యక్తులకు రీజ్ కాలపు కౌలుకిచ్చి తెల్ల పెంచుటకు దోహదము చేయవలయును.

(9) పాడి కేంద్రములు:— ప్రతి పంచాయితీ సమితి బ్లాకులకు ఒక పెద్ద పాడి కేంద్ర పశుశాలను ప్రభుత్వము పెట్టాలి. దీని వలన గ్రామాలలో కూడ గ్రామ స్థాయిలకు ఉపయోగపడే పాడి పరిశ్రమ అభివృద్ధి రగును. ఇందువలన పరిశ్రమ ఎక్కువ అభివృద్ధికి తోడ్పడగలదు.

(10) తోటలు:— రాయలసీమ ప్రాంతము మామిడి, జీడి తదితర తోటలకు పేరు పొందిన ప్రాంతము. కనుక పండ్ల తోటల పెంపుకు ప్రభుత్వము తగు తక్షణ చర్యలు తీసుకోవాలి.

(11) చేప పరిశ్రమలు:— రాయలసీమలోని అనేక ప్రాంతాలు చేపత, జీడి తదితర గ్రామీణ పరిశ్రమలకు పేరు పొందిన ప్రాంతము. కనుక గ్రామీణ పరిశ్రమలను అభివృద్ధి చేయుటకు తగు చర్యలు తీసుకోవాలి.

(12) పరిశ్రమలు:— రాయలసీమలోని అనేక ప్రాంతాలలో ఇసుము, రాగి, బంగారము, డైమండ్లు, సున్నపురాయి, బరైట్స్ ఎలివార, అపారముగా రున్నవి. ప్రత్తి, తెలుపేసు మొదలగు వ్యవసాయ పంటలు కూడ సమృద్ధిగా రున్నవి. వీటిని ఆధారముగా చేసుకొని పెద్ద పెద్ద పరిశ్రమలు విరివిగ స్థాపించుటకు తగు ప్రణాళికలు రచించి పెద్ద పరిశ్రమలు స్థాపించాలి.

(13) రాయలసీమ అభివృద్ధికై తగు కార్యక్రమము ద్వారా అభివృద్ధిని కలిగిన ఒక రాయలసీమ డెవలప్ మెంట్ బోర్డును రాయలసీమ తత్వాలోచన కొరకు నియమించి సమర్థుల తోటి కూడిన ఒక రాయలసీమ డెవలప్ మెంటు బోర్డును ఏర్పాటుచేయవలెను.

రాయలసీమ సమస్యలు

(1 వ పేజీ తరువాయి)

తాయి. ఇక్కడ ఒక సిమెంటు ఫ్యాక్టరీ నెలకొల్పాలనే ప్రతిపాదన 1960 లో ప్రారంభమైనది. కాని, సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలో ముందంజ వేయలేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయంలో విశేష ప్రయత్నము చేసి, సిమెంట్ కార్పొరేషన్ మరియు బిర్లా ఎర్రగుంట్లతో సిమెంట్ ఫ్యాక్టరీ నెలకొల్పేటట్టు చూడాలి.

ఇవన్నీ జనానికి ఉద్యోగావకాశాలు కలిగిస్తుండడంలో సందేహంలేదు. నీటివల్ల ప్రతి సూడవ ఏటా కామానికి గురియయ్యే ప్రాంతంలో గ్రామీణ ప్రజలకు జీవనాధారం కల్పిస్తాయి.

వ్యవసాయిక పారిశ్రామికాభివృద్ధికి అల్పమైన సమయంయింది విద్యుచ్ఛక్తి. రాయలసీమ ప్రజల పరిస్థితిని చక్కబరచడానికి ప్రభుత్వం ఎంత వ్యయమయినాసరే, విద్యుచ్ఛక్తిని ప్రతి గ్రామానికి తీసుకు వెళ్లాలి. గ్రామాలక విద్యుచ్ఛక్తి వ్యాపించడంవల్ల వ్యవసాయాభివృద్ధి కేకాక, అనుబంధ పరిశ్రమలకు, కుటీర పరిశ్రమల అభివృద్ధికి ఎక్కువ అవకాశం కలుగుతుంది. అంతేకాక, ప్రస్తుతం నిరుద్యోగులుగా వుండి, సంఘ ప్రతికూల చర్యలకు పూనుకునే ప్రమాదంవున్న యువకులకు ఉద్యోగావకాశాలు ఏర్పడుతాయి. పోషణ పెరుగుడు, దయ్యపు కర్మాగారం లనే సామెత మనకు తెలుసు. అందువల్ల ప్రజల హితం కోసమూ, దేశహితం కోసమూ ఈ గ్రామీణ ప్రజలకు ఉద్యోగాలు కల్పించడం అవసరం.

రాయలసీమ మహాసభ ఈ అంశాలను చర్చించి వెలుగులోకి తేవాలి. తెలంగాణా రకం ఉద్యమం రాయలసీమలో చెలరేగకుండ నాక. అలాటింపుద్యమం మన సమస్యలను పరిష్కరించకపోగా, అదనపుసమస్యలను పుట్టిస్తుంది చేస్తుంది. రాయలసీమలోని సందాయతీ మొదలు పార్లమెంటువరకువున్న ప్రజా ప్రతినిధులందరూ, ఈ ప్రాంతం— కరువులు తరుచు రాకుండా చేయడానికి శాశ్వతమైన చర్యతో ఆర్థికంగా అభివృద్ధిపథకములు అదనపు పరిశ్రమలు, నిరంతర కాసుపీడితమైన ఈ ప్రాంతానికి, ప్రజలకు శాశ్వత పరిష్కార మొక్కటే తరణోపాయమని ప్రభుత్వానికి తెలియ జేయాలి.

భూమి శిస్తు - ఒక సమీక్ష

(IIIవ పేజీ తరువాయి)

నిర్ణయం గావిద్దామని ఆ మధ్య ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. అందుకోసం స్పెషల్‌గా ఉద్యోగుల్ని నియమించి ఆయా ప్రాంతాలలో నున్న రైతుల ఆదాయ వ్యయాలు, వారికి వస్తున్న నికరాదాయం— వీటిని లెక్కమని ఉత్తరువుల్ని పంపింది. వారాలాగే చేశారు. వారా కార్యక్రమాన్ని నిర్వహించడానికి ప్రభుత్వం కొన్ని లక్షల రూపాయల్ని ఖర్చు పెట్టింది. కాని ఆ ఉద్యోగస్తులు సేకరించిన లెక్కల్ని యీ నాటికీ బయటపెట్టనంటున్నది. ఎందువల్ల? రైతు నికరాదాయం పూజ్యమని తేలిపోయింది. గనుక. ఈ గురుతర సత్యాన్ని ఎవరైనా కాదనగలరా? వాస్తవ మిదైనప్పుడు పల్లెలలోకి ప్రభుత్వం ద్రవ్యాన్ని ప్రవహింపచేస్తున్నదని, రైతులకు విపరీతమైన ఆదాయం వస్తున్నదని ఆడంబరం వద్దు. ఇప్పటికి పల్లెలలోకి ఎన్ని కోట్ల రూపాయల్ని ఖర్చు పెట్టి వుండవు? ఇప్పటిక

భూమిశిస్తు: ఒక సమీక్ష

మే 4, 1969 నా ఆదివారం ఆంధ్ర పత్రికలో శ్రీ ఎం. ఎస్. దాబ్కే భూమి శిస్తు—ఒకపరిశీలన అనే వ్యాసాన్ని రచించారు.

రాష్ట్రాల ఆదాయం పెరగాలంటే భూమి శిస్తు పెంచాలి అన్నదే ఆ వ్యాసంలో వున్న సారాంశం. దాన్ని బలపరచడానికి వారు తమ వాదాన్ని వినిపించారు. ఆ వాదానికాధారంగా కొన్ని లెక్కల నిచ్చారు.

ఈనాడు దేశంలో రాష్ట్ర, కేంద్రఆదాయాలెలా వుండాలి? రాష్ట్రకేంద్రాల సంబంధాలెలా వుండాలి? అనే సమస్య అందరిదృష్టినీ ఆకర్షిస్తున్నది. దాన్నిగూర్చి హెచ్చుగా తర్జన భర్జనలు జరుగుతున్నవి. అందువల్ల ఈ సమయంలో శ్రీ దాబ్కేగారు వ్రాసిన వ్యాసానికి చాల ప్రాధాన్యత వున్నది.

వారు చేసినవాదం ఇది:

(1) పోషణిజం పేరుతో మనం ఏమి చేస్తూ వచ్చాము? వ్యవసాయదారుడిమీద పన్ను పెరిగే ఆలోచనను దేనినీ దగ్గరకు రాకుండా దూరంగా వుంచుతూ తప్పించుకొంటూవచ్చాము. అన్ని రకాలయిన పన్నులలోను ఈ భూమిశిస్తు అన్నది తాకరాని విషయమన్నట్లు వ్యవహరిస్తూ వచ్చాము.

(2) భూభాగమందు చెల్లిస్తున్న ప్రత్యక్షపు పన్ను బహుశా ఒక భూమిశిస్తే అయి వుంటుంది.

(3) నిరుడుజాతీయాదాయం 29000 కోట్లు, ఇందులో గ్రామీణ భారతంవల్ల ఒగూడిన మొత్తం 14500 కోట్లు. (ఈ మొత్తంలో) 5500కోట్లుఇతరమైనవృత్తుల వలన, కృషులవలన వచ్చింది అనుకొందాము. అప్పుడుగూడ భూమివలన వచ్చిన ఆదాయం 9000కోట్లుగా మిగిలి వుంటుంది.

(4) భూమిశిస్తువల్ల ప్రభుత్వానికి లభించిన ఆదాయం దేశం అంతటిలోను కలుపుకొంటే, ఆ మొత్తం 150 కోట్లుదాట లేదు. అంటే భూమివలన ఆర్జించబడిన ఆదాయంలో (ప్రభుత్వానికి) కట్టబడుతూ వున్న భూమిశిస్తు నూటికి ఒక రూపాయి అరవై ఆరుపైసలు గూడ సరిగ్గా లేదు.

(5) అది (భూమిశిస్తు) ఈ దేశంలో వారి (బ్రిటిష్‌వారి) రాజకీయ అధికార ఆధిక్యతను నిలపడానికి పుట్టింది. ఆ పన్నువసూలు చెయ్యాలి. ఆపన్ను భారం అయిందని ఎవరూ ఎదురు చూడకుండా చూడాలి. ఇదీ వారి విధానం.

(6) ఆ(బ్రిటిష్‌కాలపు) రోజుల్లో ఇరిగేషన్ సౌకర్యాలులేవు. రైలురోడ్లు లేవు. మంచిరోడ్లు లేవు. అన్నింటికీ మించి విద్యుచ్ఛక్తిలేదు.

(7) జరిగిన ఇరవై సంవత్సరాలలోను గ్రామీణ ఆర్థికవ్యవస్థా స్వరూపం పూర్తిగా మారిపోయింది. ఇప్పుడు రైతు మంచి ఇరిగేషన్ సౌకర్యాలు అనుభవిస్తున్నాడు. ఆ సౌకర్యాలు సమకూర్చేందుకు ఎంతో ఖర్చు పెట్టి డాములు నిర్మించబడ్డాయి. విద్యుచ్ఛక్తివచ్చి పరిస్థితిని మరింత బాగుచేసింది. జీవన ప్రమాణాలు పెరిగాయి.

(8) ప్రభుత్వం వల్ల అడిపనిగా గ్రామాల మీదకు డబ్బు ప్రవహిస్తూ, ఆ గ్రామాలనుంచి ఏ రూపంలోనూ లది చెప్పుకోదగినంతగా బయటకు రాకపోవడం గ్రామాలకే దెబ్బ. గ్రామాలలో ద్రవ్యార్జిణం శక్తులు శ్రుతి మించి పోతాయి.

(9) ఆ శిస్తును ఏకాస్త పెంచినా, రాష్ట్రాలకే ఎంతో మేలుజరుగుతుంది. ఈ శిస్తును రాష్ట్రాలు విధిస్తాయి. రాష్ట్రాలు అనుభవిస్తాయి.

(10) భూమిశిస్తును గనుక క్రమపద్ధతిలో మదింపు చేయగలిగినప్పుడు జాతీయ ఖజానాలోకి కావలసినంత డబ్బును చేర్చడానికి వీలుకలిగి వుండేది.

ఇదీ అసలు వాదం.

ఈ వాదాన్ని మనం జాగ్రత్తగా పరిశీలించవలసి వుంటుంది.

కాంగ్రెస్ ప్రభుత్వాలు భూమిశిస్తును పెంచలేదన్నది దాబ్కేగారి వాదంలో ఒకభాగం. కాని ఇది సత్యానికి చాలదూరం.

ఒకఆంధ్రప్రదేశ్‌నే తీసుకొందాము.

ఆంధ్రరాష్ట్రం ఏర్పడి శ్రీ గోపాలరెడ్డి గారు ముఖ్యమంత్రిగా, ఆర్థికశాఖామంత్రిగా వున్నప్పుడు నీటిశిస్తును రూపాయకర్జ రూపాయగా పెంచారు. భూమిమీద సర్చార్జి విధించారు. వ్యాపారపు పంటలమీద పన్నును గూడ వేశారు.

ఆ తరువాత 1962లో భూమిమీద సర్చార్జీని, వ్యాపార పంటల మీదనున్న పన్నును తీసివేసి, 1956లో భూమిమీద, నీటిమీద ఏ(పెంచబడిన) శిస్తుయితేపుండేదో ఆ శిస్తును రెట్టింపు చేశారు. 1962 శాసనాన్ని సుప్రీం కోర్టు రద్దుగానిస్తే 1967 శాసనం ద్వారా 1962లో వున్న శిస్తుకంటే హెచ్చుశిస్తును భూమిమీద, నీటిమీద విధించారు. స్వరాజ్యం వచ్చిన తరువాత ఆలాగా పెంచిన భూమిశిస్తు రూపాయకు మూడురూపాయలు. అందువల్ల కాంగ్రెస్ ప్రభుత్వాలు భూమిశిస్తును పెంచలేదనేవాదం నిర్హేతుకమని నిలవని వాదం.

బ్రిటిషువారి కాలంలో రైతులకు తగిన సౌకర్యాలు లేవు. ఇరిగేషన్ ప్రాజెక్టులేవు. విద్యుచ్ఛక్తిలేదు కాని స్వరాజ్యం వచ్చినందువల్ల ఇవన్నీ వచ్చాయి. కనుక భూమిశిస్తు పెంచాలి. అనేది వారి వాదంలో మరొక భాగం.

స్వరాజ్యం వచ్చిన తరువాత ఇరిగేషన్ ప్రాజెక్టు, విద్యుచ్ఛక్తి రావడం నిజమే. కాని వారాలోకి యదార్థమైనదాన్ని చెప్పడం లేదు. ఎవరికీ తెలియదని వేదుకోసు

ప్రభుత్వం ఇరిగేషన్ ప్రాజెక్టు కట్టడానికిగాని, విద్యుచ్ఛక్తిని విస్తరింపజేయడానికిగాని డబ్బుద్వారా వచ్చేసొమ్మును ఖర్చుపెట్టడం లేదు. ఋణాలు సేకరించి ఆ ఋణాలను ఖర్చుపెట్టి ప్రాజెక్టులు కడుతున్నారు. విద్యుచ్ఛక్తిని విస్తరింపజేస్తున్నారు.

ఒక ప్రాజెక్టును కడితే దానిమీద పెట్టబడే బడే ఖర్చును రాబట్టడానికి వీలుగా నీటిశిస్తు విధించబడుతుంది. అలాగే విద్యుచ్ఛక్తి పథకాల కొనవలసి వచ్చింది. ఆ విధంగా ఒక్క నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రిందనే రైతులు 13 కోట్ల రూపాయలను ప్రభుత్వ ఖజానాకు చెల్లించవలసి వచ్చింది. దాబ్కేగారు దీనిని రైతులమీద పెట్టబడిన అన్యాయమైన బరువు కాదని చెప్పగలరా?

అంతేకాదు. రోడ్లుగాని, రైలురోడ్లుగాని హెచ్చుగా వేయబడుతుండడం నిజమే. కాని అవి ఒక రైతులకోసమే వేయబడుతున్నవా? ఆదుపులు హెచ్చుగా చెప్పబడుతున్నవి. కాని అవి రైతులకు మాత్రమే చెప్పబడుతున్నవా? కాని రోడ్డు పెన్సు, విద్యా పెన్సు రైతులవద్ద అప్పు మరొకరి వద్ద వసూలుచేయబడడం లేదు. ఇంతకంటె అన్యాయం మరొకటి వుందా? ఈ మధ్య ఈ పెన్సులుగూడ రెట్టింపు చేయబడ్డాయి. వీటినన్నిటినీ దాబ్కేగారు గుర్తించడం లేదా?

జాతీయాదాయంలో సగం భూమి నుండి వస్తున్నది. కాని భూమిశిస్తు మాత్రం నూటికి ఒక వంతు మాత్రమే వసూ అవుతున్నది. అందువల్ల దానిని హెచ్చించడానికి వీలున్నది. అంటున్నారు దాబ్కేగారు. ఈ వాదంగూడ సరిగాదు.

జాతీయాదాయంలో భూమిగాక యితర మార్గాలద్వారా వచ్చే ఆదాయం ఎందరికి వస్తున్నది? భూమినుండి వచ్చే ఆదాయం ఎంతమందికి వస్తున్నది? అనే లెక్కల్ని దాబ్కేగారి రివ్వలేదు. భూమిగాక యితర సాధనాలద్వారా ఆదాయాన్ని పొందేవారు కొన్ని లక్షలమంది కంటె హెచ్చుగా లేరు. కాని భూమినుండి ఆదాయాన్ని పొందేవారు కోట్లమంది వున్నారు. కాబట్టి ఇతర సాధనాల ద్వారా ఆదాయాన్ని పొందేవారికి మినహాయింపులు లేకుండా పోతున్నది. భూమిమీద ఆదాయం తీసే వారికి చాలకుండా పోతున్నది. ఈ విషయాన్ని అందరూ గుర్తించాలి.

భూమిశిస్తును బ్రిటిష్‌వారు తిరుగుబాటు రానంత తక్కువగా వుంచారు. వారి పరిపాలనను స్థిరపరచుకొనడానికే వారలా గావించారు అని దాబ్కే అంటున్నారు. అది సరిగాదు.

బ్రిటిష్ ప్రభుత్వ సాంవత్సరిక నివేదికలను, ముఖ్యంగా రివిన్యూ నివేదికలను చూచినట్లైతే బ్రిటిష్‌వారు అంతకుముందు హిందూ రాజులు, ముస్లిం నవాబులు ఏ శిస్తును వసూలు చేసేవారో ఆ శిస్తునే భాయపరిచారని, అందులో ఏ మార్పూ తగ్గించలేదని తెలుస్తుంది. సైగా వారు రీసర్వే రీసెటిల్‌మెంటు చేసినప్పుడల్లా లప్పుడున్న ధాన్యాల ధరల ననుసరించి భూమి శిస్తును హెచ్చించినట్లు గూడ తెలుస్తుంది.

పల్లెలకు ప్రభుత్వం ధాన్ని తరలిస్తూ వున్నది అంటున్నారు దాబ్కేగారు. దాని కాధార మేమిటో నాకు తెలియదు. ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి పథకాల క్రింద పెట్టబడే ఖర్చు విషయమై ఇదివరకే వ్రాశాను. ఇకపోతే వ్యవసాయశాఖ పద్దులు, జిల్లా పరిషత్తులు, పంచాయతీ సమితులు వీటిద్వారా ఖర్చయ్యే పద్దులు వారి దృష్టిలో వున్నాయి గావాలి. ఆ విషయం గూడ పరిశీలిద్దాము.

వ్యవసాయ శాఖలో ప్లాను, నాన్‌ప్లాను పథకాలని రెండు రకాలైన పథకాలున్నాయి. రెండు పథకాలలో గూడ ఉద్యోగుల కయ్యే జీత బత్తాలే నూటికి డెబ్బైఐదు వంతులు. రాష్ట్ర బడ్జెట్టును తీసి వివరంగా చూచిన వారికెవరికైనా ఆ విషయం తెలుస్తుంది. ఏ కొత్త పరిశోధన కేంద్రం పెట్టినా, మరే పథకం పెట్టినా అందులో ఉద్యోగస్థుల కయ్యే ఖర్చు చాల హెచ్చు.

ఇక పంచాయతీ రాజ్యంలో జరుగుతున్న ఖర్చు ఉత్పత్తి కారకంగాని ఖర్చు అందులో ఉద్యోగులు, జీపులు, పటాటోపాలు వీటి కయ్యే ఖర్చు హెచ్చు. వీటి నన్నిటినీ చేర్చి దాని నంతటినీ రైతులకోసమే ఖర్చుపెడుతున్నారని, పల్లెలకు డబ్బును తరలిస్తున్నారని అనుకొంటే అది వాస్తవానికి చాల దూర మవుతుంది.

రైతులకు హెచ్చు ఆదాయం వస్తున్నట్లు దాబ్కేగారు చెబుతున్నారు. ఆయాదాయం నిజరీతంగా పెరిగి పోతున్నది గనుక త్రవ్వకాలు పెచ్చుపెరిగి దానివల్ల రైతులు నష్టాన్ని పొందవలసి వస్తుందంటున్నారు. కాని రైతుల ఆదాయం పెరిగిందనడానికి వారు ఆధార మేమీ చూపలేదు.

రిజర్వుబ్యాంకువారు, ఆంధ్ర విశ్వవిద్యాలయం వారు జరిపిన గ్రామీణ ప్రాంతాల సర్వే ననుసరించి రైతుల ఆదాయం తగ్గిందంటున్నారు. పైగా వారు పెట్టవలసిన ఖర్చులు పెరిగా యున్నారు. ఇవన్నీ స్వతంత్ర సంస్థలు జరిపిన సర్వేల వల్ల తేలిన విషయాలు. గ్రామసీమల్లో ఋణభారం రానురాను పెరిగి పోతున్నదని గూడ వారన్నారు. దానిని మనం కాదనగలమా?

అంతేగాదు, 1962 లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అదనపు శిస్తు శాసనాన్ని తీసుకొని వస్తే, దానిని సుప్రీం కోర్టు చెల్లదని రద్దు గానించింది ఇంతకు ముందే చెప్పాను. రైతుల ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకోకుండా, అంటే రీసెటిల్‌మెంటు చేయకుండా శిస్తు పెంచడానికి వీలులేదన్నది సుప్రీంకోర్టు. అందువల్ల రాష్ట్రంలో వివరమైన సెటిల్‌మెంటు జరపకపోయినా ప్రాంతీయ సెటిల్‌మెంటైనా జరిపి శిస్తు,

(11వ పేజీ చూడుడు)

రాయలసీమ సమస్యలు

ఆంధ్రప్రదేశ్‌లోని కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరుజిల్లాలకు "రాయలసీమ" అని వ్యవహారం. ప్రాంతీయ గణాంక పేరుగుకు కూడా ఈ పేరు ఇప్పటికీ ఈ పేరు ఇవ్వబడింది.

ఈ ప్రాంతం చాలవరకు కొండలమయం. నేల సన్నరేగడి. తగినంత నీటి వసరే వుంటే ఈ నేల ఏ ధాన్యం రూపంలోనన్నా అపారమైన "బంగారు" పండిస్తుంది. నీటి వసరులుకరవేకపోవడంవల్ల గడచిన ఒక శతాబ్దిగా ఈప్రాంతం కరువుకాటకాలకు నిరంతరం గురి అవుతున్నది. ఈ ప్రాంతం నిరంతరం క్షామ పీడితం అని అందరికీ తెలిసిన విషయమే గనుక క్షామాలు ఎప్పుడు కలిగినాయి, ఎంతకాలం పట్టాయి అని చెప్పనక్కర లేదు. తీర్థంక్షామ ప్రాంతాలను చెప్పవలసి వచ్చినప్పుడల్లా రాయలసీమ అగ్రస్థానం వహిస్తుంది.

నా చిన్నతనంలో ఒక సంగతి నాకు బాగా జ్ఞాపకం వుంది. సర్వకాలంలో బావులు నిండి నీరు యూములగుండా పారిపోవేది. ఆ నీటిని సేద్యపు పనులకు వాడుకోడం కనిపించ లేదు చేదు నిరంతర క్షామానికి గురియైన నా ప్రాంతం. ఈ విషయం నేను చిన్నవాడు చూచాను. అప్పుడు సరాసరి వర్షపాతం ఇప్పటిలాగే వున్నా, బావులలో నీరు చాల పైకివుండేది. కాని, గడచిన 20 సంవత్సరాలుగా రాయలసీమలో వర్షాకాలంలోను ఒక్క బావన్నా నీరు నిండి పారిపారడం నేను చూడలేదు. బావిని లోతుగా త్రవ్వినకొద్దీ నీటి మట్టం కూడా లోపలికి పోతున్నది.

రాయలసీమ ప్రాంతంలో తుంగభద్ర

శ్రీ వై. ఆదినారాయణ రెడ్డి
పార్లమెంటు సభ్యుడు

కాలువ వ్యవస్థతప్ప చెప్పుకోదగిన మరే పెద్ద ప్రాజెక్టూలేదు. కొన్ని మధ్యరకం, చిన్నరకం నీటి వనరులున్నాయి. ఇవి పూర్తిగా స్థానికమైనవి. పరిమితమైనవి. ఇవికూడా బాగా వానలు పడినప్పుడే ఉపయోగపడుతాయి. రాయలసీమను క్షామం నుంచి చాల వరకు విముక్తం చేయగల వాస్తవమైన పెద్ద పథకం కృష్ణా—పెన్నార్ ప్రాజెక్టు. అది 1952—53 లో మంజూరులయి ప్రారంభించబోయే సరుయంలో నందికొండ (నేటి నాగార్జున సాగర్) ప్రాజెక్టు ఆందోళన బయలుదేరి, కృష్ణా—పెన్నార్ ప్రాజెక్టుమూలబడింది. రాయలసీమ ప్రజలు, సహజంగా ఉదారులుగనుక, నాగార్జున సాగర్ యావద్దేశానికి వినియోగపడుతుందనే ప్రాముఖ్యం గుర్తించి నందికొండ ఉద్యమంలో సహకరించారు.

రాయలసీమ పరిస్థితులు ఇతరులు గ్రహించడానికి 1952—54 లో వచ్చిన క్షామం గురించి కొన్ని వాస్తవ విషయాలు తెలుపడం అవసరమని కుంటాను. అప్పుడు ప్రజలు పడిన బాధలు దారుణమయినవి. క్షామానికి విపరీతంగా గురియయిన ప్రాంతమైన రాయచోటి నియోజకవర్గం, శాసన సభ్యుణ్ణి కావడంవల్ల, నా నియోజక వర్గం ప్రజలు తమ సర్వస్వమూ హరించి పోయి, సకల ప్రయత్నాలు విఫలమయిన తర్వాత సుదూర ప్రాంతాలకు పొట్ట చేతిలో పట్టుకొని కూలినాలి చేసుకోనడానికి వెళ్ళడం చూచాను. జనం ఆకలికి తట్టుకోలేక, తమ చరాస్తినంతా, భార్య మంగళసూత్రంతోపాటు అమ్మివేయడం నాకు తెలుసు. ఆ ప్రాంతంప్రజలంతా ప్రభుత్వపు కరువు పనులమీద, గంజి కేంద్రాల మీద ఆధారపడవలసి వచ్చింది. రెండు లక్షల జనాభాగల ఒక్కరాయచోటి తాలూకాలోనే 400 గంజి కేంద్రాలు నెలకొల్పబడ్డాయి. వాటిలో ఉచితంగా గంజి పోసేవారు.

బావులను పూడుతీయించి లోతుచేయడానికి, నీళ్లు మరొక ప్రాంతం నుంచి తీసుకొని రావడానికి రాయలసీమలో పెక్కు ప్రాంతాలలో అప్పుడు సైనికులు నియమించబడ్డారు.

మన సాయుధబలాల సర్వసైన్యాధ్యక్షుడు కరువు ప్రాంతాలలో పర్యటన జరిపారు. గవర్నర్ పర్యటన జరిపారు. అప్పటి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ కూడా ఆ ప్రాంతంలో పర్యటించారు. గంజికేంద్రాల వద్ద బారులు తీరి నిలబడ్డ జనాన్ని చూచి కన్నీళ్లు పెట్టుకొన్నారు.

మేము పండిట్‌జీని ఏమి అడగగలం? జనుల సర్వస్వమూ హరించి పోయింది. అప్పుడు వేరొక మహామేధావి ఆయనకు ఈ విధంగా సమర్పించాను:—

"ప్రేమపాత్రులయిన నాయకమణి, మా కష్టాలు ఇప్పటికి భారతదేశ మంతటా తెలిసిపోయాయి. ఏ ప్రత్యేక వ్యక్తిగాని, ఏ ప్రత్యేక సంస్థగాని, మా సమస్యల పరిష్కరించలేవు. అందువల్ల జనమంతా ప్రభుత్వ సహాయం మీదే ఆధారపడింది.

"మా ప్రజలు మానవులుగా మనడానికి పని, తిండి, నీరు, తక్కిన కనీసపు అవసరాలు కావాలి. రాయలసీమ ప్రజల పక్షాన నేను మీ సమక్షంలో తెలిపే ఏకైక వాంఛిత మేమిటంటే, "ఈ కామ బాధనుంచి శాశ్వతంగా మేము విమోచనం పొందడానికి ఏ పద్ధతులు అవలంబించినా సరే, సహాయపడవలసిందని. నేడు భారతదేశంలో మా దుఃఖాన్ని సరిగా అవగాహన చేసుకొని, మా కోరికను హృదయంతో అధికారంతో మంజూరు చేయగల గొప్పవారు మరెవరూలేరనే నమ్మకంతో నే నీ ప్రార్థన చేస్తున్నాను."

ఆ మెమోరాండం ప్రతిని నేను నిధిలాగా నేటికీ దాచుకొన్నాను.

ఆ రోజులలో ప్రజల పరిస్థితి అటువంటిది. ఇలాంటి పరిస్థితులు తీర్చడు అయని ఎవ్వరూ ఊహించడానికైనా ఇష్టపడరు. కాని, అలాటి పరిస్థితి మళ్లీ కలుగకుండా చేయడానికి ప్రభుత్వ సహాయం సమర్పార్థంగా కావాలి.

అప్పటి ప్రభుత్వపు గొప్పదనమేమిటంటే అంతటి దారుణంలోను ఆకలితో ఎవ్వరూ చావలేదు. ప్రభుత్వం ఈ ఆపార సమస్యను ఎంతో సమర్థతతో పరిష్కరించింది. అయితే నీటి సమస్య మాత్రం చాలా క్లిష్టంగా పరిణమించింది. 1954 కామం తర్వాత 15 సంవత్సరాలుగా రాయలసీమలో నీటి ఎద్దడి వుంటూనే వుంది. 1968 లో ఆంధ్రప్రదేశ్ అంతా తీవ్ర కామానికి గురియయింది. అందువల్ల ప్రభుత్వం నిరంతర కామపీడితమైన రాయలసీమవంటి ప్రాంతం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఈ నీటి సమస్యను తీర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం భారం వహించ జాలదు గనుక కేంద్రప్రభుత్వమే హెచ్చు భారం వహించాలి.

రాయలసీమ వంటి ప్రాంతాలలో నీటి సమస్య పరిష్కారానికి భూగర్భజలం వినియోగపడేట్టు చూడాలి. భారీ రిగ్గులవల్ల ఇది సాధ్యమవుతుంది. ఇలాటి రిగ్గులు కొన్ని ఈ ప్రాంతానికి సరఫరా చేయబడ్డాయి. ఈ రిగ్గులు 500 అడుగుల లోతువరకు తవ్వగలవు. కాని, రాయలసీమ జిల్లాలలో 200 అడుగుల లోతు తవ్వితే జలం పడుతుందని ఇటీవల జరిపిన పరీక్షవల్ల తెలిసింది. నీటిసమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికి రాయలసీమలో రిగ్గులను బాగా, విస్తారంగా వాడాలి. అప్పుడు, రాయలసీమ ఒక ఆరామంగా మారుతుంది. అందుకోసం ప్రభుత్వం వ్యయానికి వెరవక రిగ్గులను ఇతోధికంగా దిగుమతి చేసుకోవాలి. నిరంతర కామపీడిత ప్రాంతమయిన రాయలసీమను ఆదుకోడానికి ముందుకు రావాలి.

మంచినీటి సరఫరాకోసం తవ్వే బావులను ప్రభుత్వం ఉచితంగా తవ్వవచ్చు. కాని, వ్యవసాయానికి నీరు సరఫరాచేసే బావులను తవ్వించడంలో దాని నీరు వాడే రైతుల నుంచి డబ్బును కిస్తీలవారీగా— అనగా ఐదు మొదలు 10 సంవత్సరాలలోగా— వసూలు చేసుకోవచ్చు. ఎందుకంటే, ఈ ప్రాంతపు రైతులు ఒకేమారు ఈ డబ్బును చెల్లించలేరు.

ఈ ప్రాంతపు అభివృద్ధికి మరొక అతి ముఖ్యమయిన అంశమేమిటంటే, ఈ ప్రాంతాలలో విశేషంగా లభించే ఖనిజాల పరిశ్రమను అభివృద్ధిపరచవలసిన ఆవశ్యకం.

రాతినార, జెర్రైటెన్ (ముగ్గురాయి), ఇనుప ఖనిజం మొదలయిన ఖనిజాలు ఈ జిల్లాలలో విశేషంగా లభిస్తున్నాయి. బంగారు, రాగి కూడా లభిస్తున్నాయని ప్రతీతి. వాటిని కనుగొనడానికి అన్వేషణ జరుగుతున్నది.

కడపలో దొరికే రాతినార ఉత్తమోత్తమమని ప్రపంచ నిపుణులే పేరు పొందింది. అందువల్ల ఆ ప్రాంతంలో రాతినార పరిశ్రమను నెలకొల్పగల ప్రభుత్వానికి కష్టమేమీ కాదు. జెర్రైటెన్ (ముగ్గురాయి) ఇక్కడ విస్తారంగా దొరుకుతున్నది. దీనితో రసాయన ద్రవ్యాలు, రంగుల పరిశ్రమ పెద్ద ఎత్తున నెలకొల్పవచ్చు. నున్నపురాయి, దానికి అనుబంధమయిన వస్తువులు లభిస్తాయి. ఇవి సిమెంటు వుత్పత్తికి తోడ్పడు

(11 వ పేజీ చూడుడు)

గొప్ప నీతికథా రచయిత

శ్రీ ఇవాన్ క్రిలోవ్

ఇవాన్ క్రిలోవ్ గొప్ప రష్యన్ నీతికథా రచయిత. ఆయన 1769 ఫిబ్రవరి 13న మాస్కోలో పుట్టారు. ఆయన తండ్రి సైనికుడుగా జీవితంలో అధికభాగం గడిపారు. చివరి రోజుల్లో లఫీసరు అయ్యారు. రిటైరయాక త్వెర్‌లో మరణించారు. ఆయన కొడుకులకు మిగిల్చిందల్లా ఓ పెట్టెడు పుస్తకాలు మాత్రమే.

తండ్రి మరణించేనాటికి పెద్ద కొడుకు ఇవాన్ తొమ్మిదేళ్లవాడు. ఆయన చాలా ప్రతిభావంతుడూ, నిశితమైన బుద్ధి, అంతులేని జ్ఞానదాహం కలవాడూను. ఆయన ఎంతో చదివాడు. అలెగ్జాండర్ పుష్కిన్ క్రిలోవ్—50 ఏళ్లు వచ్చేసరికి ప్రాచీన గ్రీకు భాష చదవడమేగాక, ముఖ్యమైన యూరపియన్ భాషలన్నీ ఎరుగును —అన్నారు. ఆయన ఫ్రెంచి వ్రాయించేవారు. గణితశాస్త్రం అంటే అభిమానం వుంది.

పదో ఏటనే త్వెర్‌లోని రాష్ట్ర మాజీ స్టేటు కోర్టులో జీవికకు కుదురుకొన్నాడు. ప్రతిదినం వుద్యోగుల లంచగొండితనాన్ని, సాధారణ ప్రజలలోని దారిద్ర్యం, అజ్ఞానం, అరాజకత్వాన్ని చూశాడు. చిన్న వయసులోనే పెద్దరికం కలగడం, విశేష జీవితానుభవమూ ఆయన ప్రారంభంలో వ్రాసిన నాటకాలకు బోలెడంత సామగ్రిని సమకూర్చి పెట్టాయి. ప్రపంచం యెడ ఆయన దృక్పథాన్ని చాలవరకు సరిదిద్దినవి అవే.

పద్నాలుగో ఏట క్రిలోవ్ కాఫీకాచేవాడు —అనే నాటకం వ్రాశారు. దీనిలో ఆయన దాస ప్రథలగీని దారుణ నిరంకుశత్వాన్ని ఖండించారు. 20 ఏళ్ల వయస్సునాటికి అప్పుడే ఆయన అనేక నాటకాలు వ్రాశారు. అవన్నీ ప్రదర్శించబడినాయి. ఆ వయస్సులో ఒక వ్యంగ్య మాస పత్రిక భూతాల తపాల సంచి అనే దానిని ప్రారంభించారు. పీటర్స్‌బర్గ్ సమాజంలోని ఆచారాలను ధైర్యంగా, హాస్యధోరణిలో దానిలో దేశాకోశం చేసి విమర్శించారు. రష్యను జీవితానికి అది వ్యంగ్యాత్మక తుప్పు నిరంకుశ ప్రభుత్వానికి మూలస్తంభాల పీఠ దాని ద్వారా దెబ్బతీయడం సాగించాడు.

రెండవ కాథరిన్ చక్రవర్తిని ఆయన చాల తెలివి, ప్రతిభావున్నవాడనీ, ప్రమాదకరుడనీ పరిగణించి ఎప్పుడూ కనిపెట్టి వుండేది. 'ఈ రాజకుటుంబపు దయ వలనకంగ గల ఫలితాలను క్రిలోవ్ అర్థం చేసుకొని పట్టణం వదలి ఏళ్ల పట్టులకు తరలిపోయారు. తర్వాత పదేళ్లకి "పేమన్‌షాపు— ఖరాతురు చెప్పిన పాటం – అనే నాటకాలను ప్రదర్శించ చేయడానికి పట్టణం వచ్చారు. ఈ రెండూ ఆయన నాటకాలలో చాల ప్రసిద్ధం. విదేశీయమైన ప్రతి దానిని ఆనుకరించే పేషన్లను వీనిలో ఆయన చాల ఆక్షేపించుకొన్నారు. 1806లో ఒక మాస్కో పత్రిక ఆయన వ్రాసిన నీతి కథను మొట్టమొదటి మారు ప్రకటించింది. దీనితో ఆయన సాహితి జీవితంలో నూతన ఘట్టం ప్రారంభమయింది. రష్యను సాంప్రదాయిక నీతి కథా జనకుడుగా ఆయన విఖ్యాతి పొందారు. 1811లో ఆయనను రష్యను విజ్ఞాన శాస్త్ర పరిషత్తుకు ఎన్నుకొన్నారు. నీతితోకూడిన అతి సాధారణ కథా రూపంలో ప్రజాదరణ పాత్రమైన శైలిలో ప్రజల భావాలనూ, విశ్వాసాలనూ చిరకాలగతమైన జాతీయానుభవాన్నీ వానిలో పొదిగారు:

బలవంతుల మధ్యలో
పూనాపిదె తప్పంతా
ఇంతకన్నావేరే
దురదృష్టం వుందా
చెప్పులు కుట్టేవానికి
పిండివంట చేతవుతుందా

క్రిలోవ్ నీతి కథలను రాజకుటుంబాల వారూ, ప్రభుకుటుంబాల వారూ, సామాన్య ప్రజలూ చదివేవారు. చర్చించేవారు. ప్రభుత్వం యీ నీతికథా రచయితను ముసిలాడు పంచివాడు అనీ, పిల్లలకోసం నిరపాయకరమైన నధ్యాత్మిక కథలు వ్రాస్తున్నాడనీ తప్పుదారి పట్టించడానికి ప్రయత్నించింది. కాని ఆయన కథలలోని సింహాలూ, ఎలుగుబంట్లూ, నోడేళ్లూ మొదలయినవి గ్రామసీమలోని గంపతుల్ని, అస్తివరవర్గాల్ని చూపుతున్నాయని అందరికీ తెలుసు.

శ్రీ సర్గెయ్ మిహల్కోవ్

క్రిలోవ్ నీతి కథలను రాజకుటుంబాల వారూ, ప్రభుకుటుంబాల వారూ, సామాన్య ప్రజలూ చదివేవారు. చర్చించేవారు. ప్రభుత్వం యీ నీతికథా రచయితను ముసిలాడు పంచివాడు అనీ, పిల్లలకోసం నిరపాయకరమైన నధ్యాత్మిక కథలు వ్రాస్తున్నాడనీ తప్పుదారి పట్టించడానికి ప్రయత్నించింది. కాని ఆయన కథలలోని సింహాలూ, ఎలుగుబంట్లూ, నోడేళ్లూ మొదలయినవి గ్రామసీమలోని గంపతుల్ని, అస్తివరవర్గాల్ని చూపుతున్నాయని అందరికీ తెలుసు.

జాతికి పెన్నిధి

1844 నవంబరు 21న క్రిలోవ్ మరణించారు. భాషను పెంచి పోషించేది ప్రజలు. మరి రచయితలు తమ ప్రతిభను అనుగుణంగా ఆ నిధిని వాడుకొంటారు. ప్రతిభావంతుడైన క్రిలోవ్ జాతి అంతటి సొత్తుగా రష్యన్ సాహిత్య చరిత్రలో స్థానం సంపాదించుకొన్నాడు. ఉన్నత సమాజంలోని పాతబడిపోయిన సాహిత్య రూపాలను, భావాలను ఆయన ధైర్యంగా నిరాకరించాడు. ఎంతో నిరాడంబరంగా, అతి స్వచ్ఛమైన భాషలో, ప్రజలలోని అమాయిక జ్ఞాన సంపదను ఎంతో నేర్పుతో చిత్రించి, ఆయన తన రచనలను జాతీయ సంపదగా రూపొందించారు.

రష్యను సాహిత్యంలోకి క్రిలోవ్ జీవంతమైన నాడుక భాషను ప్రవేశపెట్టారు. అది బాగా కాలానుకుంది. ఆయన నీతికథా పద్యాలలోని పంక్తులు ఎన్నో సామెతలై నేటికీ వాడుకలో వున్నాయి. తెనిన్ క్రిలోవ్ కథల నుంచి తరచుగా వుదహరణలిచ్చేవారు. దానిని పట్టి వాని ప్రభావం అర్థం చేసుకోవచ్చు. క్రిలోవ్ మేధ రష్యను జాతిమేధకు ప్రతిబింబం.

శ్రీ పి. రాజగోపాలనాయుడు

విషయంలో గూడ. అంటే. కాబట్టి ఇరిగేషన్ ప్రాజెక్టు, విద్యుచ్ఛక్తి పథకాలు వచ్చినందుకు రైతులు ప్రభుత్వానికి ప్రతిఫలాన్ని హెచ్చుగానే గాక, శాశ్వతంగా ముట్టజెప్పవలసి వస్తున్నది. అందువల్ల వాటిని కారణంగా చూపి భూమిశిస్తును పెంచమనడంలో న్యాయంలేదు.

ఆంతేగాదు. ప్రాజెక్టు కట్టిన ప్రాంతాలలో రైతులవద్దనుండి ఆ ప్రాజెక్టుకయ్యే ఖర్చులో దాదాపు $\frac{1}{4}$ నుండి అర వరకు అభివృద్ధిపన్ను అనేరూపంలో ప్రభుత్వం రైతులనుండి మరొక శిస్తును వసూలు చేస్తున్నది.

ప్రాజెక్టులు కట్టకముందు భూములు ధరలు తక్కువగా వుంటాయి. ప్రాజెక్టు కట్టిన తరువాత ఆ భూముల వెలలు హెచ్చుతాయి. కాబట్టి ఆ హెచ్చిన విలువలో అర్థమైనా ప్రభుత్వానికి చెందాలిఅన్నదే జెటర్‌మెంట్ లెవీలోని పరమార్థం. దీనిని కేంద్ర మాజీ ఆర్థికమంత్రిగారైన జాన్ మత్తెగారు ఈ పన్నును సూచించారు. దీనిలోని న్యాయా న్యాయాలను గూర్చి నేనిచ్చట చర్చించదలచలేదు. శ్రీ గోపాలరెడ్డిగారు దీనిని మొట్టమొదటిసారిగా ఆంధ్రలో విధించారు. ఇప్పుడిది అన్ని రాష్ట్రాలలోను విధించబడుతున్



భారత—అమెరికా వాణిజ్య మండలి ప్రదర్శనశాల లోపలి విభాగం (ఒక దృశ్యం)

బొంబాయిలో

జాతీయ వ్యవసాయ ప్రదర్శనం

భారత వ్యవసాయ రంగంలో ఇప్పుడు రెండు రకాల మార్పులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అందులో, మొదటిది. రైతులలో మానసికంగా వచ్చిన మార్పు. కొత్తరకం విత్తనాలతోపాటు, కొత్త విధానాలలో పంటలు పండించడంతోపాటు, పురుగులకు ఎరువులు, సస్యరక్షణకు, క్రిమిసంహారక అవుషధాల వాడకం మాత్రమేకాదు. ఎద్దు—బండీ స్థానే ట్రాక్టర్లను, వినియోగించడం వగైరాలు ఈ మార్పునకు నిదర్శనంగా వున్నాయి. ఇక రెండవ మార్పు పాలలమీద కానవచ్చేది. నీటి వనరుల కోసం యంత్రాల వినియోగం, పాలుకు మూడు పంటలు పండించడం, పెట్ట పంట—మాగాణి పంట అంటూ ఒకేరకమైన పంటకాక, మిశ్రమ పద్ధతులలో పలురకాల పంటలు పండించడం, శ్రామిక శక్తిపీడకంటే యంత్రశక్తిపీడ హెచ్చుగా ఆధారపడడం దీనిని సూచిస్తున్నది.

ఈ రెండురకాల మార్పులవల్ల ఈనాడు వ్యవసాయం అనేది కుటుంబానికి కానవసిన పంటలు పండించుకొనే వృత్తిగానే స్థాయిని దాటి, లాభాలు పొందడానికి అవకాశాలు వున్న ఒక పరిశ్రమ లేదా వ్యాపారం అనే స్థాయిని అందుకున్నది. ఈ మార్పునే వ్యవసాయం విప్లవంఅనికొందరు అంటున్నారు. కాదు-పైరు పంటల విప్లవం((గ్రీన్ రివల్యూషన్ అని మరికొందరు అంటున్నారు. అది ఏ విప్లవంగా చెప్పుకున్నప్పటికీ, ఈనాడూ మన దేశంలో వ్యవసాయం, వ్యవసాయదారు అనే దానిలక్షణాలు పూర్తిగా మారిపోయాయి. దీని ఫలితంగా వ్యవసాయ రంగం అవసరాలు పెరిగాయి. అవకాశాలు కూడా హెచ్చాయి.

వ్యవసాయ రంగానికి పెరిగిన అవసరాలలో ఎరువులు, సస్యరక్షణా అవుషధాలు, మేలురకం విత్తనాలు, ట్రాక్టర్లు, పంపులు, విద్యుచ్ఛక్తి సప్లయి ఏర్పాటు వగైరాలు ప్రధానమైనవి. వీనికి తగినట్టుగా పరిశ్రమల అభివృద్ధి అవసరం అవుతున్నది.

వ్యవసాయరంగానికి పెరిగిన అవకాశాలలో చక్కెర, వనస్పతి ఫ్యాక్టరీలు, ఉయ్యం, పిండి మిల్లులు, బఱ్ఱె, జనపనార మిల్లులు, మూడు గానుగులు వగైరాలు ప్రధానమైనవి. వానినే వ్యవసాయ పరిశ్రమలు అంటారు. అంటే పంటల ఆధారంగా అభివృద్ధి చెందే పరిశ్రమలన్న మాట. ఈ పరిశ్రమలు ఎంతగా అభివృద్ధి చెందితే వ్యవసాయరంగంనుంచి అంతగా పంటల సప్లయిని పెంచుకోవడానికి వుంటుంది.

ఈ విధంగా వ్యవసాయరంగానికి, పారిశ్రామిక రంగానికి సన్నిహిత సంబంధం ఏర్పడితే ఏర్పడిందో, అప్పుడు వానికి సంబంధించిన వాణిజ్య రంగానికి కూడా విస్తరిస్తుంది. వ్యవసాయ విప్లవానికి సమగ్రత వస్తుంది. అసలు వ్యవసాయదారుణి, పద్ధతి ఇంతా మారిపోతుంది.

బడుగుజీవులు ఈ మార్పులను సాధించడంలో పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన అమెరికా ఎన్నో రకాల సహాయాలు చేస్తున్నది. రకరకాల పథకాలను అమలు జరుపుతున్నది. ఈ పథకాలు ప్రభుత్వ పరంగాను, ప్రయివేటు కంపెనీల పరంగాను అమలు జరుగుతున్నాయి. వీని ఫలితాలు ఎలా వున్నదీ ప్రజలకు చూపడానికి గాను పారిశ్రామిక జాతీయవ్యవసాయ ప్రదర్శనలను ఏర్పాటు చేస్తున్నారు. భారత కృషిక సమాజం పాలు వీటిలో పాల్గొంటున్నారు.

ఇలాంటి అందుకు జాతీయ వ్యవసాయ ప్రదర్శనాన్ని బొంబాయిలో మార్చి—మన నెలలో ఏర్పాటు చేశారు. అమెరికా సమాచార శాఖ బొంబాయి కేంద్రంవారు, అన్ని రాష్ట్రాల నుంచి అన్ని భాషల జర్నలిస్టులను ఈ ప్రదర్శన కు ఆహ్వానించి, చూపించారు.

ఈ ప్రదర్శనం ఏర్పాటులో భారత్—అమెరికా వాణిజ్య మండలివారు ప్రముఖ పాత్ర వహించారు. పారిశ్రామికరంగంలో భారత్—అమెరికా భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం, అందుకు అవసరమైన అన్ని రకాల సహాయాలు అందజేయడం ఈ మండలి ప్రధాన లక్ష్యంగా వుంది. దానికేంద్రాలు ఢిల్లీ, కలకత్తా, మద్రాసు, బొంబాయిలలో వున్నాయి. భారత దేశంలో అమెరికా భాగస్వామ్యం వున్న కంపెనీలకు (ఇవి 1969 నాటికి 300 వరకు వున్నాయి) ఇవి ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. పారిశ్రామిక, వ్యవసాయ ప్రదర్శనల ద్వారా భారత ఆర్థికాభివృద్ధిలో తమ కంపెనీలు సాధిస్తున్న విజయాలను చూపుతున్నాయి.

బొంబాయి ప్రదర్శనలో భారత్—అమెరికా వాణిజ్యమండలి వారి ప్రదర్శనశాలలు 70 వేల అడుగులలో ఏర్పాటు చేశారు. ఇప్పుడు బొంబాయిలోని కాంటినెంటల్ ఫర్నిచర్స్‌వారు రవాణా సాధనాలు, క్రయవిక్రయ పద్ధతులు, అభివృద్ధివట్ల అమెరికా చూపుతున్న శ్రద్ధకు, రూపొందించిన ఈ విభాగం 55వెల చదరపు అడుగులు వుంది. వ్యవసాయరంగంలో అడుగులు వుంది. వ్యవసాయరంగంలో భారీ యంత్రాలు, తేలిక రకం పనిముట్లు, పంపులు, ఎరువులు, క్రిమిసంహారక అవుషధాల రవాణా సౌకర్యాలు, విద్యుచ్ఛక్తి వగైరా అనగా పారిశ్రామిక—వాణిజ్య రంగాలు నిర్వహించగల పాత్రను ప్రత్యక్షంగా చూపే ఈ విభాగంలో 22 కంపెనీలవారి ప్రదర్శనశాలలు వున్నాయి.

వీటన్నింటిని చూచినప్పుడు, వ్యవసాయ రంగంలో పారిశ్రామిక—వాణిజ్యరంగాలు తీసుకొని రాగల మార్పులు వ్యవసాయోత్పత్తులను పెరుగుచ పరచగల మార్గాలనుబోధకంకాగలవు. వ్యవసాయం కూడా ఒక పరిశ్రమగా రూపొందగల పద్ధతులు తెలియగలవు.

ఈ ప్రదర్శనానికి ప్రారంభోత్సవం చేస్తూ భారత్—అమెరికా వాణిజ్య మండలి అధ్యక్షులు శ్రీ ఎస్. ఎల్. కిర్లోస్కర్ చెప్పినట్టు ఆదికోత్పత్తి సాధనలో పరిశ్రమలకు— వ్యవసాయానికి మధ్య సన్నిహితమైన లాభాభావ సంబంధం వుంది. మేలురకం విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక అవుషధాలు, ఆధునిక వ్యవసాయాభివృద్ధిని సాధించే మార్గాలనుదానిలో చూపారు. వాల్గవది, అంతరిక్ష పరిశోధనలు —వ్యవసాయం. ఉపగ్రహాల ద్వారా వాతావరణ పరిస్థితులు తెలుసుకొనడం, తుఫాను హెచ్చరికలు చేయడం, క్రిమికీటకాల దాడిని సూచించడం, పంటల తెగుళ్లు కనుగొనడంలో లభించే అధునిక వసతులను దీనిలో ప్రదర్శించారు. చివరిది బలవర్ధకమైన ఆహారం ఆవశ్యకతను అది సంపాదించే పద్ధతులను చిత్రీకరించారు.

ఈ అమెరికా మండపంలో ఈ అయిదు విభాగాలను దాదాపు రెండుగంటలసేపు శ్రద్ధగా చూచిన తర్వాత, వ్యవసాయాభివృద్ధికి 'సైన్స్' ఎంతగానో అవసరం అనిపిస్తుంది. వ్యవసాయరంగంలో అన్ని విధాల ముందడుగు వేసిన అమెరికా ఎంతగానో మన వ్యవసాయాభివృద్ధికి సహాయం చేస్తున్నది. దాని ఫలితాలను భారత ప్రజలు కొంతవరకు అనుభవిస్తున్నారు. కాని విద్యావంతులైన రైతాంగ దేశంలో అభివృద్ధి చెందే వరకుపూర్తి ఫలితాలను అనుభవించడం సాధ్యం కాదేమో అన్న అనుమానం కలుగుతుంది.

విద్యావంతులైన రైతులలోపాటు, వారు నివసించే ప్రాంతాలలోను, వారు పనిచేసుకొనే పరికరాలలో కూడా తగిన మార్పులు, వ్యవసాయ విప్లవానికి అనువైన రీతిని రావాలి. అందులో ముఖ్యమైనవి రహదార్లు, పల్లెలకు, పొలాలకు తగిన రహదారి ఏర్పాట్లు లేనప్పుడు పారిశ్రామిక విప్లవ ప్రగతి మందగిస్తుంది. ట్రాక్టరు కదలాలన్నా, లారీలు నడవాలన్నా, రకరకాల సర్వీసు స్టేషనులు నెలకొల్పాలన్నా రహదార్లు చాలా ముఖ్యం. ఈనాడు పల్లెలలోను పొలాలలోను విద్యుత్తీగలు, టెలిఫోన్ స్తంభాలు, బస్సులు, లారీలు నాగరిక చిహ్నాలుగా కానవస్తున్నవి. కాని పట్టణములలో అవి ఉపయోగపడుతున్న పద్ధతికీ, పల్లెలలో ఇవి పని చేస్తున్న తీరుకు చాలా వ్యత్యాసం వుంటున్నది. పల్లీయుల పెట్టుబడిని, ఖర్చును పెంచుతున్నది. వారి రాబడి పెంపుదలకు చేయగలిగిన సహాయం చేయనంలేదు. ఇందుకు ప్రధాన కారణం—రహదారి వసతులు, సదుపాయాల లోపం, ఈ లోపాన్ని తొలగించనంతవరకు వ్యవసాయ విప్లవ ప్రభావం పల్లెలలోను, రైతుల జీవితంలోను పూర్తిగా కనిపించదు.

బొంబాయి ప్రదర్శనను చూడడానికి వచ్చిన కొందరు మహారాష్ట్ర రైతులు ఇదే అభిప్రాయాన్ని ఒక్క ప్రశ్నలో వ్యక్తం చేశారు. ఈ సౌకర్యాలు మాకు అందడం ఎలా? రహదారి సౌకర్యాలు వుంటేకదా బస్సీలలోనైతే ఇవి మేము పొందేది?' అన్నారు. వ్యవసాయ ప్రదర్శనలో చూచిన వానిని కొనగల ఆర్థికస్థోమత వారికివుంది. వానిని వినియోగించాలనే ఉత్సాహం కూడా వుంది. అందువల్లనే ఇలాంటి వ్యవసాయ ప్రదర్శనలను చూచినప్పుడు అనిపిస్తుంది — రైతులలో ఉత్సాహాన్ని కలిగించడం, రకరకాలుగా ప్రోత్సాహాలు చేయడంతోపాటు, పట్టణాలలో పారిశ్రామిక వాడలకు చేస్తున్న సౌకర్యాలు, చూపుతున్న శ్రద్ధ అంటిది కనీసం పెద్ద పల్లెటూళ్ల విషయంలో అయినా ప్రభుత్వం చూపితే ఎంత బాగుంటుంది అని.'



భారత్—అమెరికా వాణిజ్య మండలి, అమెరికా సమాచారశాఖ (వలయాకారంలో వున్నది) ప్రదర్శనశాలలు.

'జన్మభూమి'లో క్రొత్త కామెడీ జంట

రామచంద్రరావు అయ్యర్వేద ఆచార్యులు. హిందువుల తయారీలో కంటే ఆ పనులలో తనుగిగ సతమతమయ్యే అందమయిన అమ్మాయిలంటే తగదమోజు. అలాగాడికి ఒక చక్కనిచుక్క సలిత, ఒక మేనల్లుడు శ్యామలరావు కూడా వున్నాడు. ఆ ఇద్దరూ ప్రేమించుకున్నారు. కాని ఈ ఆయుర్వేదాచార్యులు, వాడికి తన కూతురు నివ్వడం ఇష్టంలేదు. అందుకే ఆ ఇద్దరూ రహస్యంగా కలుసుకుంటూ వుంటారు. రకరకాల వన్నాగాలు పన్నారు. ఆ వృద్ధాచార్యునికి టోకీనేద్దామని— ఆ సందర్భంలో రసవత్తర సన్నివేశాలు, హాస్యగీతమయిన సన్నివేశాల జోడు

ఈ క్రొత్త కామెడీ జంట శ్యామలరావు - సలిత ఈ చిత్రంలో మంచి కాలక్షేపాన్ని ఇస్తారు. కడుపునొప్పి వస్తారు దర్శకుడు విశ్వనాథం, నిర్మాత: టి. సి. సుబ్బన్న.

ప్రవీణా పిక్చర్సు

మాతమ సంస్థ ప్రవీణ పిక్చర్సు ఒక చిత్రం నిర్మించనున్నారు. ఈ నెలలో షెట్స్ కెళ్లాలని నిశ్చయించారు కృష్ణ, వాణిశ్రీ, విజయనిర్మల, నాగభూషణం

శ్రీ వి. వి. నరసింహారావు

ఏకాకిగా జీవించలేదు. తనకు తానై అభివృద్ధి చెందలేదు. అది ఎంత శక్తివంతమైన, సంపన్నమైన దేశం అయినా పొరుగు సహాయాన్ని ఎంతో కొంత పొందక తప్పదు. అంటే దానిని ఎంత త్వరగా పొంది, ఎంత త్వరగా సత్ఫలితాలను అనుభవించగలదన్నదే అందరినీ ఎదుర్కొనే ప్రశ్న. భారతదేశానికి ఇలాంటి ప్రశ్నలేదని, పూర్తి సహాయం వస్తున్నదని ఈ ప్రదర్శన స్పష్టం చేస్తున్నది.

భారతదేశంలో వ్యవసాయక, పారిశ్రామిక రంగాలు ఎంతగా ఉంటాయి. ఆరోగ్యం బాగా ఉంటుంది. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. ఉద్యోగంలో యితరులు నిమిత్తం మీరు శ్రమకు గురి కాగలరు. వారం ఆఖరులో భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. సాంఘిక కార్యక్రమాలు మీ ప్రాముఖ్యత పెరుగుతుంది. ఇతరుల కన్నా పైపల్లో పాల్గొంటారు.

ధనుస్సు:

(మూల, పూర్వాషాఢ 4 పాదాలు, ఉత్తరాషాఢ 1 పా)

మీరు అనుకున్నదానికంటే ఎక్కువ వ్యవహారాల్లో ఫలితం సామాన్యంగా ఉంటుంది. ఆర్థిక వ్యవహారాల్లో మెరుగుపాటులు కలిగి కార్యాలు చేస్తారు. నూతన వ్యవహారాలు బాగా ఉంటాయి. విదేశ కాలక్షేపాల్లో పాల్గొంటారు నూతన విషయాలను అర్థంచేసుకొంటారు. వారం ఆఖరులో వ్యాపారంలో పెట్టుబడితో పెరుగుతుంది. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. సాంఘిక కార్యక్రమాలకు మార్పులు వస్తాయి.

మకరం:

(ఉత్తరాషాఢ 2, 3, 4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు)

వృత్తివ్యాపారాల్లో మీ కార్యక్రమాలు సుఖంగా సాగుతాయి. రాజకీయ వ్యవహారాలు బాగా ఉంటాయి. సంతోషకరమైన వార్తలను వింటారు. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. స్థిరాస్తి వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆరోగ్యం బాగా ఉంటుంది. వారం ఆఖరులో వ్యాపారాలు బాగా ఉంటాయి. సాంఘిక కార్యక్రమాలు ఫలిస్తాయి. కుటుంబ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి.

కుంభం:

(శతభిష, పూర్వాభాద్ర 4 పాదాలు, ఉత్తరాభాద్ర 1, 2, 3 పాదాలు)

వ్యాపారంలో శ్రమమీద అనుకూలత లభిస్తుంది. సాంఘికతతో మాటపట్టింపులు తగవు. ఆడంబరంకోసం వ్యయం చేస్తారు. ప్రయాణాలు ఫలిస్తాయి. కుటుంబ సంతోషం లభిస్తుంది. సాంఘిక కార్యక్రమాలు అనుకూలంగా ఉంటాయి. వారం ఆఖరులో మీరు కొన్ని వ్యవహారాల్లో శ్రమపడినా ప్రయోజనం ఉండదు. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. కుటుంబ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి.

మీనం:

(పూర్వాభాద్ర 4 పాదాలు, ఉత్తరాభాద్ర, రేవతి 4 పాదాలు) నూతన వ్యవహారాలు [illegible] విద్యావైజ్ఞానిక రంగాల్లో ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఆరోగ్యం బాగా ఉంటుంది. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. ఉద్యోగంలో అనుకూలత లభిస్తుంది. వారం ఆఖరులో వ్యాపారాలు బాగా ఉంటాయి. సాంఘిక కార్యక్రమాలు మీ ప్రాముఖ్యత పెరుగుతుంది. ఇతరుల కన్నా పైపల్లో పాల్గొంటారు.

కన్య:

(ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు)

ఫలితం మాట యెలాగున్నా, ప్రయత్నించిన ప్రతిపని సులువుగా నెరవేరుతుంది. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. కుటుంబ సంతోషం లభించగలదు. బంధుమిత్రులను కలుస్తుంటారు. వారంమధ్యలో అకస్మికంగా చికాకులకు గురి కాగలరు. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ఆరోగ్యం బాగా ఉండదు. వారం ఆఖరులో చిరిగి అనుకూలమైన మార్పులు వస్తాయి. సంతోషకరమైన వార్తలను వింటారు.

తులం:

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

వ్యాపారంలో శ్రమమీద అనుకూలత లభిస్తుంది. సాంఘికతతో మాటపట్టింపులు తగవు. ఆడంబరంకోసం వ్యయం చేస్తారు. ప్రయాణాలు ఫలిస్తాయి. కుటుంబ సంతోషం లభిస్తుంది. సాంఘిక కార్యక్రమాలు అనుకూలంగా ఉంటాయి. వారం ఆఖరులో మీరు కొన్ని వ్యవహారాల్లో శ్రమపడినా ప్రయోజనం ఉండదు. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. కుటుంబ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి.

వృశ్చికం:

విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ నక్షత్రాలలో నూతన వ్యవహారాలు [illegible] విద్యావైజ్ఞానిక రంగాల్లో ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఆరోగ్యం బాగా ఉంటుంది. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. ఉద్యోగంలో అనుకూలత లభిస్తుంది. వారం ఆఖరులో వ్యాపారాలు బాగా ఉంటాయి. సాంఘిక కార్యక్రమాలు మీ ప్రాముఖ్యత పెరుగుతుంది. ఇతరుల కన్నా పైపల్లో పాల్గొంటారు.

చలనచిత్ర వార్తలు

నాటకాలరాయుడు

ఈ చిత్రంలో మరో క్రొత్త వింతగా కనుపించని, ప్రేక్షకులను ఇబ్బందిపరిచేది 40 కి 70 కి తేడా ఎంత? —మూడవ పదుల ముప్పయ్యో అంటారు" ఘంటసాల, సుశీల, పి. బి. శ్రీనివాస్ పాడిన గీతం కొత్త "బాబీ, ఈ బాబీని చిత్రీకరించిన రంగస్థలంలో నాగభూషణం, పద్మనాభం కాచుకులు 40 నుంచి 70 వరకు ప్రత్యేక రూపాలతో తేడాను కనబరుస్తూ, కడుపుబ్బ నవ్వించి, పేట సామాజిక విలువలను బోధ పరుస్తారు ఇది చిత్రంలో ఒక హైలైట్

ఎడిటింగ్‌లో నైపుణ్యతను చూపే తనికెళ్ల భరణి సంభాషణలు కన్న శ్రీ ఎ. సంజీవి దర్శకత్వం నిర్వహిస్తున్న ఈ క్రొత్త తరహా చిత్రానికి సంభాషణలు గొల్లపూడి మారుతి రావు, పాటలు ఆత్రేయ, పద్యాలు పద్మశ్రీ సంగీతం బి. కె వెంకటేష్ (గురజాల), చాయా కమలాఘోష్, కళ తోట, నృత్యాలు తంగప్పన్.

నాగభూషణం, పద్మనాభం, పద్మశ్రీ నాగయ్య, (పళాకరరెడ్డి, సత్యనారాయణ, ల్యాగరాజు, సీతారాం, రేపల్లె కృష్ణమూర్తి, చంద్రరావు, మోహన్‌దాస్, కాంచన, నీలి అనిత, హేమలత మొదలగువారు నటిస్తున్న యీ చిత్రానికి నిర్మాత దిడ్డి శ్రీనివాసరావు.

జరిగిన కథ

శాంత కొత్త బట్టలతో, తలనిండా పువ్వులతో మురిసిపోతూ, అలంకరించబడిన మంచం ప్రక్కన నుంచొని ఎటో చూస్తోంది

రఘుచెప్పాడు— 'శాంతా' అని పిలిచాడు. ఆమెకు కన్నీరొలికింది.

రఘు— ఏమిటి శాంతా, యీ కన్నీళ్లు?

శాంత— అబ్బే యేమీ లేదండి. మీ అన్నగారు, తల్లీ, తండ్రీ లేని ఆవాడలకు ఆశ్రయం యిచ్చారు, ఈ యింటి కోడలుగా చేశారు.

రఘు— అవును శాంతా! మా అన్నయ్య నా కోసం తోడైనా చేస్తాడు. రోపే మన పెళ్లి. కొంతకాలం పయిగా తిరిగిరావటానికి యేర్పాట్లు చేశారు.

శాంత— మనం వెళ్ళిపోతే ఎలాగ?

రఘు— ఏం?

శాంత— అవ! ఆడవారికు కానవసిన సదుపాయాలు ఎవరు చూస్తారండి?

రఘు— మవా! యివ్వాళ్టికి నువ్వే చూపిస్తున్నావు! అనీ, చూడటానికి ఇక్కడ కానవసినంత మంది వున్నారే తమరు దయ చేయండి.

అంటూ ఆమెను దగ్గరగా తీసుకుని మంచం దగ్గరకు వెడతాడు.

ఈ మొదటిరాత్రి సన్నివేశంలో రఘు శాంతలుగా కృష్ణ, కాంచన నటించారు. కథ, దర్శకత్వం— కె. బాలచందర్, అసిస్టెంట్ డైరెక్టర్:— బి. ఎన్. ఎర్. నిర్మాత— కె. ప్రభాకర్

శ్రీ విజయరాణి కంబైన్సు

చుట్టూ పొలాలతో ఏరి తోలి— జానపద— సినిమా పాటలు ఏరుల వింత కథ పాటల రికార్డింగ్‌లో ప్రదర్శింపబడింది. విజయా గార్డెన్సు రికార్డింగ్ థియేటరులో యీ పాటలు పి. సుశీల, బాలసుబ్రహ్మణ్యం పాడారు. దాశరథి వీటిని వ్రాశారు. చెరి దొంగిన చిట్టెమ్మా— చిలకు పడకే చిలకమ్మా

పగటిపూట పడవే — ఏరులు కని రెచ్చాపే

పిల్లు తిన్నాపే....

చెల్లెమిటకు తిన్నోడా— చిలకి కొరికలున్నోడా

మగవాడని పడవా— మరుం కని రెచ్చాపా

మనసు కనుగోవ్వావా...

యీ యుగళగీతిని మారు వేషాలతో పుష్పకాంతారావు, రాజశ్రీలపై చిత్రీకరించారు. సన్నివేశాలు దర్శకుడు జి. విశ్వనాథం చెప్పారు. ఈ కథకు మాటలు జ. కృష్ణమూర్తి వ్రాశారు. పి. వి. రాజు సంగీత సారథి. వాగ్గేయకారులు దర్శకులు. మాధవస్వామి, వి. యం. కృష్ణరాజు, డి. పి. సుబ్రహ్మణ్యం యీ చిత్రనిర్మాతలు.

కాంతారావు, రాజశ్రీ, రాజబాబు, త్యాగరాజు, చంద్రబాబు, పాండ్, భానుశ్రీ లక్ష్మి జవార్జ్‌రావు, విజయలలిత మొదలైన వారిదర్శకులు ఎన్నికైన తారాగణం.

ఆదర్శ పెళ్లిళ్లు

(శ్రీ శ్రీనివాస వారి చిత్రానికి పేరు మార్చారు. "ఆదర్శ పెళ్లిళ్లు" అని పేరు స్థిరపరిచారు. పూర్తి ద్వారా విడుదలయ్యే యీ "క్రిస్మస్ కంటే చిత్రంలో ఎర్. విజయలక్ష్మి, కె. ఎర్. విజయ, బాలయ్య, శివాజి గణేష్, వాడ్, ముత్తురామన్ ముఖ్య నటీనటులు. శ్రీధర్ దర్శకుడు. కొడుకు దిద్దిన కాపురం చూచి తండ్రి తల్లకిందులైపోతాడు. ఆతల్లడిపోతే, ఎవరికీ తెలియని పోయిన పెద్ద రహస్యాన్ని పైకి కక్కించేయడం ఒక దశలో వో అమ్మాయిని నేరి ఆటలు పాటలు ప్రారంభిస్తాడు. ఏమిటో తండ్రీ కొడుకుల మధ్యవున్న తిట్టేవేమో? అంటే యీ ఆదర్శ పెళ్లిళ్లలో చూచే అల్లరి పెళ్లి లహరియాయ్యా.

"మామకుతగ్గ కోడలు!"

సర్వసాధారణంగా తెలుగువాట అత్తింటి కీచులాటలతో, కన్నీళ్లతో, కన్నీళ్లతో నిండిన కోడళ్ల కథలే మనకు చాలా తెలుసు! కాని ఆ అవాకి ఆచారాన్ని తారుమారుచేసి అత్త మనుల అధికారాలను, ఆధిక్యతలను రూపు మాపి తన ప్రతికారం తీర్చుకొనేందుకు కంకణం కట్టుకొని, సార్థక నామదేయుడైన కీల్లర్ రంగారావులోని గర్వాన్ని అణచిన ఒక కోడల్ని ఈ చిత్రంలో చూస్తాం. భార్యాభర్తల సంశయ సంఘర్షణంతో ప్రేమిక హృదయాల మధ్య రగిలే రహస్యాలు, అకారణ వియోగాల లాంటి విచిత్రమైన సెంటిమెంట్సుతో, వినూత్న పంథాలో, రసవత్తరమైన సన్నివేశాన్నీ ఒకే కుటుంబంలో యిమిడ్చి యువదర్శకుడైన పి. యస్. రాజ్ ఈ చిత్రాన్ని తీర్చి దిద్దుతున్నారని రషెస్ చూసినవారు చెపుతున్నారు.

ప్రస్తుత కోడల్ల ఆరళ్లను ప్రతిఘటించి విజయం సాధించిన కోడలుగా విజయనిర్మల నటన ప్రశంసనీయంగా వుందని రషెస్ చూసినవారుమాట. తుదిక్షణంవరకూ పోటమి నంగీకరించని గంభీరమూర్తిగా యస్. వి. రంగారావు పాత్రను జీవంపోసి పోషించారట. యువతరానికి, స్త్రీలోకానికి సందేశాత్మకంగా నిర్మించిన ఈ చిత్రం త్వరలో తెలుగు ప్రేక్షకుల మన్ననలు లాగించబోతోందని వినికిడి.

ఈ చిత్రంలో ఎస్. వి. రంగారావు శోభన్‌బాబు, చలం, ముక్కామల, బాలకృష్ణ విజయనిర్మల, రాజసులోచన, రమాప్రభ, జ్యోతిలక్ష్మి, విజయలలిత వగైరాలు నటించారు. రచన: బి. ఎల్. ఎన్. ఆచార్య., సంగీతం: ఎస్. రాజేశ్వరరావు, పాటలు దాశరథి కొసరాజు, శ్రీ శ్రీ పి. నా. రె. కళ: తోట, నృత్యాలు: కె. యస్. రెడ్డి.

ప్రేమకానుక

జె. టి. రాజ్— జిడ్డు బాబూరావ్— అడుగులో అడుగు వేసుకుంటూ ఒంటరిగా వున్న సుబ్బులు గదిలోకి ప్రవేశించాడు. సుబ్బులు కమ్మగా నవ్వించడాన్ని చూసి.

సుబ్బీ.... కళ్ళు మూసుకో. నీ కోసం ఏం తెచ్చానో?గు అనెను పూరించాడు. అవాయకురాలు వెంటనే కళ్లు మూసుకుంది.

హిందూపురంలో ఎన్. టి. ఆర్. అభిమాన సంఘం

నటరత్న శ్రీ ఎన్. టి. రామారావు జన్మదినోత్సవ సభ గత నెల 28న జరిగినది. వలుపురు ప్రసంగించారు.

సభ సాయంకాలం శ్రీ కె. శ్రీనివాసులు అధ్యక్షతన శ్రీ కె. సత్యనారాయణ ప్రార్థనతో ప్రారంభ మైనది. శ్రీ జయచంద్ర స్వాగత వచనములు పల్కారి. వక్తలుఈ 47 వజన్మ దినోత్సవ సమారంభవనున విచిత్ర కుటుంబం చిత్రం విడుదల కావడం ముదావహమని నేడు అభిమాన సంఘాల పేరిట వ్యక్తిగత ద్వేషాలకారణాన జరుగుచున్న అన్యాయాలను పరస్పర నిందాలోపణలను, విడచి చిత్రసీమ పురోభివృద్ధికి అవకాశము కల్పించ వలదని కోరినారు. సంఘసభ్యులు డి. ఎన్. నాగరాజు, టి. జి. వెంకటేశ్వరగుప్త ఎన్. జయచంద్రగుప్త కె. వి. ఎన్. గుప్త ఎల్. ఎ. శేఖర్ కె. ఆర్. భాస్కరయ్య మొదలగు వారు శ్రీ ఎన్. టి. ఆర్. జీవిత విశేషాలను చిత్రసీమలో చేసిన పనులు,నటనా చాతుర్యమును ప్రశంసించారు. పై సంఘ అధ్యక్షుడు శ్రీ జయచంద్ర వందనసమర్పణతో జాతీయ గీతముతో సభ ముగిసినది

రాయల కళాసమితి

గతనెల 18న హిందూపురంలో మహాత్మా గాంధి పురపాలక మహిళ్వర పాటశాల సభా భవనమున విజయనగరం వాస్తవ్యులు., ప్రఖ్యాత ఏకపాత్రాభినయం, అలవాటు— పద్దతులు, ధ్వన్యనుకరణ ప్రదర్శకులు ప్రొఫెసర్ శ్రీ ఆర్. కె. రావ్ 3 గంటలసేపు ప్రదర్శన లొనగి ప్రేక్షకులను అనందింప జేశారు.

స్థానిక రాయలకళాసమితి తరపున ఈప్రదర్శన ఉచితముగ యేర్పాటు చేయబడినది. ప్రదర్శనల అంతరం మాజీ మ్యునిసిపల్ చేర్మన్, సమితి అధ్యక్షులు., శ్రీ కట్టా నారాయణయ్య శ్రీ రావును అభినందించి, సమితి పరముగ రూ 250లొక్కం గల పర్సు బహూకరించి, సన్మానించారు.

అంతకుముందు సమితి సభ్యులు., శ్రీ చంద్రశేఖర్ (సేల్సు టాక్స్ ఆఫీసర్) శ్రీ కె. సుబ్రహ్మణ్యం (స్థానిక కళాశాల ప్రిన్సిపాల్) ప్రసంగించారు. శ్రీ రావ్ బదెల్లో మర్చెంట్ ఆఫ్ వెనిస్ కన్యాశుల్కం ముగ్ధగు నాలుకమలలోని కొన్నిముక్కలు అను ధ్వన్యనుకరణను ప్రదర్శించారు.

తమకు జరిపిన సన్మానమునకు రాయల కళాసమితి వారికి సమితిరతిని శ్రీరావ్ కృతజ్ఞత ప్రకటించారు. శ్రీకృష్ణశాస్త్రి వందన సమర్పణ గావించారు.

పలమనేరులో అక్కినేని సాంస్కృతిక సంఘం

రామ లక్ష్మణ టాకీసులో జరిగిన సమావేశములో పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావు సాంస్కృతిక సంఘం ప్రారంభించబడినది. ఈ క్రింద వారు వివిధ స్థానాలకు ఏకగ్రీవముగా ఎన్నుకో బడ్డారు. అధ్యక్షుడు: ఎస్. ఎ. భాషా, ఉపాధ్యక్షులు: శ్రీ ఏం. శ్రీనివాసులు నాయుడు, కార్యదర్శి శ్రీ ఎస్. సుధాకర్, సంయుక్త కార్యదర్శి ఎం. ఆర్. స్వామిరాజు, కోశాధికారి ఎం. ఎమ్మార్సీ, ఆర్గనైజర్ శ్రీ ఏ. జగన్నాథం. కార్యనిర్వాహక మండలి సభ్యులు: శ్రీయుతులు, ఎస్. పస్తాన్ అలి, ఎస్. పరమాన్ బాషా, పి. మస్తాన్, బాజాన్, మహబూబ్, ప్యారూజాన్, కె. అల్లాబక్షు, పి. సుబ్రమణ్యం, హమీద్, నంగాధర, ఆర్. ఎ. పరమేష్, ఎ. రామస్వామి, ఎమ్. వెంకటప్ప ఉజ్జాం, ఎ. రామస్వామి.

అనంతపురంలో హాస్యాసోకి సమాజాలు

అనంతపురం జిల్లాలోని వివిధ హాస్యాసోకి నాటక, కళా సమాజాలవారు ఇటీవల సమావేశమై ఒక జిల్లా సమాఖ్య ఏర్పాటు చేసుకున్నారు.

అధ్యక్షులు : పి.వి. రామశాస్త్రి, ఉపాధ్యక్షులు: వి. నరసింహారెడ్డి, నీలకంఠరావు ,ఎం. పి. రంగనాథయ్యలు, అర్గనైజింగు కార్యదర్శి: కె. సత్యనారాయణ, కార్యదర్శులు: కె. శ్రీనివాసులు, ఎ. నరసింహమూర్తి, సంయుక్త కార్యదర్శులు : కె. మల్లేశ్వరయ్య వి. అక్కలనారాయణ, కోశాధికారి: వెంకటరమణ.

పి. ఎస్. ఆర్. పిక్చర్సు

శ్రీ పింజల సుబ్బారావు పి. ఎస్. ఆర్. పిక్చర్సు పతాకం క్రింద నిర్మిస్తున్న తాజా జానపద చిత్రానికి విజయా గార్డెన్సులో నుల్లో జూన్ 4వ తేదీన రెండు పాటలు రికార్డయినవి. వాటిని పి. నాగయ్